


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

రాష్ట్రంలో అసలు చట్టమనేది ఉందా?: అచ్చెన్నాయుడు 4

ప్రజల కష్టాలు, కన్నీళ్లలోంచి వచ్చిన సూపర్-6: లోకేష్ 7

జగన్ పాలనలో ఇది 'విషాద'పట్నం: లోకేష్ 8

**Voice of the leader**

"జగన్ ఓ సైకో..అవసరం కోసం కాళ్ళు పట్టుకుంటాడు..తర్వాత కాళ్ళు లాగేస్తాడు. వ్యవస్థలను నాశనం చేసి ల్యాండు, సాండు, వైన్, మైన్ ఏది దొరికినా వదిలిపెట్టలేదు. జగన్ అన్నం తినటం మానేసి ఉదయం అల్పాహారంగా ఇసుక, మధ్యాహ్న భోజనంగా మైన్స్, రాత్రికి డిన్నర్‌గా జే బ్రాండ్ మద్యం డబ్బులు తింటున్నాడు. అధికారముందని ఊర్ల మీద ఆంబోతుల్లా పడుతున్నారు. జగన్ అక్రమాలకు కళ్లెం వేసి ఎక్కడ కూర్చబెట్టాలో పెట్టి ప్రజలను కాపాడుకునే బాధ్యత నాది". - నారా చంద్రబాబునాయుడు

# అడ్డొస్తే.. తొక్కుకుంటూ పోతాం



## 35 కౌంట్‌డౌన్ కామెంట్రీ



అనంతపురం జిల్లా రాప్తాడులో నేడు వైసీపీ నాయకుడు జగన్ 'సిద్ధం' సభ నిర్వహించనున్నారు. సభ సక్సెస్ అనిపించుకోవడానికి పార్టీ నాయకులు ఇప్పటికే చొక్కాలు చింపుకుంటున్నారు.

తా డప్పును తానె కొడుతు
తా జోలిని తానె మోస్తు..
పొద్దెరగక వస్తున్నడు..
ఒట్లడిగే.. బిచ్చగాడు!!

మళ్లీ.. మొదలైనదంట
'సిద్ధం'.. సన్నాసి సభా'!
'రాప్తాడు'కు దాపొచ్చెను
తప్పదింక లఖౌ'దిఖా'!!

సభకేగే 'బ్యాచ'లకు
టీఏ, డీఏ-అందినాయి!
వాలంటీరు గుంపులకు
'ఫలహారం' సిద్ధమాయె.!!

పదవీ వ్యామోహానికి
పలుకుబడిని జోడించి...
ఆంధ్రపైన విధ్వంసం
అందుకేన -జగ'నుసి'ద్ధం!

-మహాదేవ

- నిన్నటి వరకు మూడు.. ఇప్పుడు నాలుగు రాజధానులట
- వైసీపీ పాలనలో దేశంలోనే ధనిక సీఎంగా జగన్.. మరింత పేదలుగా జనం
- తలసరి ఆదాయం నాడు పరుగులు...నేడు పతనం
- అవినీతి కేసుల్లో జైలుకెళ్లినా జగన్ మారలేదు..అధికారంలోకి వచ్చి మరింత దోపిడీ
- చిల్లర రాజకీయాలు వద్దు...నువ్వు నా ముందు ఒక బచ్చా

2

- మూడు ప్రాంతాల ప్రజలు...ఫ్యాన్ మూడు రెక్కలు విరగ్గొట్టాలి
- పర్చూరు రా... కదలిరా సభలో చంద్రనిప్పులు

3







సింహాసనంపై శునకాన్ని తరిమికొడతాం 6

# లోకేష్ మాట.. బ్రాహ్మణి బాట

- చేనేతరంగాన్ని దత్తత తీసుకుంటానన్న నారా లోకేష్
- వీవర్ కమ్యూనిటీకి చేయూతనందించే బృహత్తర ప్రణాళిక రూపకల్పన
- మంగళగిరిలో టాటా తనేరా సహకారంతో పైలట్ ప్రాజెక్టు వీవర్‌శాల ఆరంభించిన బ్రాహ్మణి
- చేనేత వస్త్రాలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్న నారా కుటుంబం
- మంగళగిరి చేనేత చీరలు ధరించి నియోజకవర్గంలో పర్యటించిన భువనేశ్వరి, బ్రాహ్మణి
- చేనేతలకు మహర్దశకు బృహత్తర కార్యక్రమం చేపట్టిన నారా లోకేష్‌కి అండగా భార్య

15



మంగళగిరి చేనేత వస్త్రాలకు అంతర్జాతీయ గుర్తింపు తెస్తాం

వీవర్‌శాలను ప్రారంభించిన బ్రాహ్మణి 16



## అడ్డొస్తే..

# తొక్కుకుంటూ పోతాం

- నిన్నటి వరకు మూడు.. ఇప్పుడు నాలుగు రాజధానులట
- వైసీపీ పాలనలో దేశంలోనే ధనిక సీఎంగా జగన్.. మరింత పేదలుగా జనం
- అభివృద్ధి లేమితో దారుణంగా పడిపోయిన జీవన ప్రమాణాలు
- తలసరి ఆదాయం నాడు పరుగులు...నేడు పతనం
- అవినీతి కేసుల్లో జైలుకెళ్లినా జగన్ మారలేదు..అధికారంలోకి వచ్చి మరింత దోపిడీ
- ల్యాండ్, శాండ్, వైన్, మైన్, కబ్జాలతో అవినీతి సామ్రాట్‌గా జగన్
- చిల్లర రాజకీయాలు వద్దు...నువ్వు నా ముందు ఒక బచ్చా
- మా సభలకు అడ్డంకులా...నాడు నేను అనుకుంటే రోడ్డుపై తిరిగేవాడివి కాదు
- జగన్‌ను ఇంటికి పంపేందుకు జనం సిద్ధం..అభ్యర్థులు దొరక్క జగన్ సందిగ్ధం
- మూడు ప్రాంతాల ప్రజలు...ఫ్యాన్ మూడు రెక్కలు విరగ్గొట్టాలి
- పర్చూరు రా...కదలిరా సభలో చంద్రనిప్పులు











పర్చూరు: వైసీపీ అధికారంలోకి వచ్చాక జగన్ మరింత ధనవంతుడైతే...ప్రజలు మరింత పేదవాళ్లయ్యారని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. ఐదేళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి లేక ప్రజల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయన్నారు. టీడీపీ పాలనలో ప్రజల తలసరి ఆదాయం పరుగులు పెడితే నేడు పతనావస్థకు చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లులో శనివారం జరిగిన రా...కదలిరా సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...వచ్చే ఎన్నికల్లో విజయం మనదే అని ఉద్ఘాటించారు. పర్చూరు పౌరుషం చూడు జగన్. నువ్వు..నీ పార్టీ భూస్థాపితమవ్వడం ఖాయం. ఎక్కడికక్కడ తెరలు కట్టుకుని తిరగడం కాదు... ధైర్యముంటే పర్చూరు సభను చూడు. నీకు టీవీ చూడాలంటే భయంగా ఉంటే యూట్యూబ్ లింక్ పంపిస్తాం చూసుకో. పర్చూరు సభను చూస్తే నీకు నిద్ర పట్టదు. నీ దౌర్జన్యాలు, అధికార దుర్వినియోగం ఏవీ నిన్ను కాపాడలేవు. ప్రజల్లో నీపై తిరుగుబాటు కనబడుతోంది. పోలీసులు జాగ్రత్తగా ఉండండి... దిగిపోయే ప్రభుత్వాన్ని మోస్తే మీరు మునిగిపోతారు. చట్టాన్ని గౌరవించి ప్రజల మన్ననలను పొందేలా పని చేయండి. పర్చూరులో మీటింగ్ అనగానే జగన్ రెడ్డి ప్యాంటు తడిచిపోయింది. అందుకే దేవాదాయ భూమి అంటూ అడ్డంకులు సృష్టించాడు. సభకు భూమి ఇచ్చాడని రైతుకు నోటీసు ఇప్పించాడు. వైసీపీ పతనానికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. 52 రోజుల్లో తెలుగుదేశం-జనసేన సునామీ రాబోతుంది. అడ్డుకునేందుకు ఎవరైనా వస్తే తొక్కుకుంటూ పోతామని చంద్రబాబు స్పష్టం చేశారు.

### చిల్లర రాజకీయాలు వద్దు... నా ముందు నువ్వొక బచ్చా

జగన్ ను ఓడించటానికి, వైసీపీని భూస్థాపితం చేయడానికి ప్రజలు సిద్ధం. అభ్యర్థులు దొరక్క జగన్ సందిగ్ధంలో పడ్డాడు. చీరాల ప్రజలు ఛీకొట్టిన ఓ నీచుడిని పర్చూరుకు పంపించాడు. అతనితో లాభం లేదని ఇప్పుడు మరొకరిని పంపిస్తున్నాడు. ఎవరు వచ్చినా మీకు మిగిలేది ఓటమే. నీ పులివెందులతో సహా పోయే పరిస్థితి వచ్చింది. చిల్లర రాజకీయాలు మాని గౌరవంగా రాజకీయాలు చెయ్. నీలా నాడు నేను ప్రవర్తించి ఉంటే నువ్వు నీ ఇంట్లో నుంచి బయటి వచ్చేవాడివి కాదు. నా రాజకీయాల ముందు నువ్వొక బచ్చా. మీ నాన్నే నా దెబ్బకు భయపడ్డాడు. నీ లాంటి బచ్చాకు నేను భయపడను. తెలుగుజాతి, పేదవాడి కోసం, తెలుగింటి ఆడపడుచుల కోసం నేను పని చేస్తున్నా. దానిని అడ్డుకోవటం నిన్ను పుట్టించిన వాడి వల్ల కూడా కాదు. రాజకీయాలను కలుషితం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. అలాంటి వ్యక్తిని ఓడించాల్సిన అవసరం ప్రజలపై ఉంది. ప్రజలు, యువత, ఆడబిడ్డల భవిష్యత్తుల కోసం పనిచేస్తున్నానని చంద్రబాబు అన్నారు.

### అవినీతి కేసులో జైలుకెళ్లొచ్చినా జగన్‌లో మార్పు లేదు

నాడు తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని రూ.43వేల కోట్లు దోచేశాడు. అక్రమాస్తుల కేసులో 16 నెలలు జైల్లో ఉన్నాడు. అయినా జగన్ లో మార్పు రాలేదు. ఊరూరా తిరిగి ముద్దులు పెట్టి, తల నిమిరే సరికి ప్రజలు కరిగిపోయి ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చాక జగన్ నిజస్వరూపం బయటపడింది. జగన్ ఓ సైకో.. అవసరం కోసం కాళ్ళు పట్టుకుంటాడు..తర్వాత కాళ్ళు లాగేస్తాడు. రాష్ట్రాన్ని దెబ్బతీశాడు. వ్యవస్థలను నాశనం చేసి ల్యాండు, శాండు, వైన్, మైన్ ఏది దొరికినా వదిలిపెట్టలేదు..జగన్ ఒక భూ బకాసురుడు. జగన అన్నం తినటం మానేసి ఉదయం అల్పాహారంగా ఇసుక, మధ్యాహ్న భోజనంగా మైన్స్, రాత్రికి డిన్నర్ గా జే బ్రాండ్ మద్యం డబ్బులు తింటున్నాడు. గ్రానైట్ వ్యాపారులు కప్పం కట్టలేదని అక్రమ కేసులు బనాయించారు. మైనింగ్ అధికారులు సోదాల పేరుతో కారం పొడిని తీసుకొచ్చి రౌడీల మాదిరిగా బీభత్సం సృష్టించారు. అధికారముందని ఊర్ల మీద ఆంబోతుల్లా పడుతున్నారు. నీ అక్రమాలకు కళ్లెం వేసి ఎక్కడ కూర్చోబెట్టాలో అక్కడ పెట్టి ప్రజలను కాపాడుకునే బాధ్యత నాది. మన ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ను పార్టీ మారాలని ఒత్తిడి తెచ్చినా మారలేదు. దీంతో రూ.350 కోట్లు ఫైన్ వేశారు. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేశారని చంద్రబాబు చెప్పారు.

### జగన్ బటన్ నొక్కుడుతో బాదుడే బాదుడు...

ఈ ప్రభుత్వంలో ప్రజలు, ఆడబిడ్డలు, నేను, పవన్ కళ్యాణ్ కూడా బాధితులమే. వీళ్ళ దోపిడీలకు అడ్డొస్తే మనపైనే దాడులు చేస్తున్నారు. మిమ్మల్ని, రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు మేము ముందుంటాం. ఇది కేవలం మా పోరాటమే కాదు ప్రజలందరి పోరాటం. బటన్ నొక్కానని జగన్ గొప్పగా చెప్పుకుంటున్నాడు. జగన్ బటన్ నొక్కుడుతోనే 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెరిగాయి. టీడీపీ హయాంలో ప్రజలపై భారం లేకుండా నాణ్యమైన కరెంట్ ఇచ్చాం. జగన్ రెడ్డి బటన్ నొక్కడం వల్ల ఆర్టీసీ ఛార్జీలు పెరిగాయి. చెత్త పన్ను, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసరాల సరుకుల ధరలు అన్నీ పెరిగాయి. ఐదేళ్ళలో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం పడింది. జాబ్ క్యాలెండర్ విడుదలకు ఎందుకు నీ బటన్ పని చేయలేదు. ఐదు జనవరిలు పోయాయి..ఇంతవరకూ ఒక్కసారి కూడా జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. మద్యపాన నిషేధంపై బటన్ ఎందుకు నొక్కలేదు. మద్యనిషేధం

- (మిగతా వివరాలు 3లో)

# అడ్డొస్తే.. తొక్కుకుంటూ పోతాం





2వ పేజీ తరువాయి..

వేశాకే ఓట్లు అడుగుతా అన్నాడు. కల్తీ మద్యంతో ఆడబిడ్డల మంగళసూత్రాలు తెంచిన వ్యక్తికి ఓటు వేస్తారా? బూమ్...బూమ్... స్పెషల్ స్టేటస్..ప్రెసిడెంట్ మెడల్, అంటూ సొంత బ్రాండ్లు పెట్టుకొని ప్రజల రక్తాన్ని జగన్ తాగుతున్నాడు. ఈ మందు తాగితే నరకానికి పోవడానికి రిజర్వేషన్ కూడా అవసరం లేదు. సీపీఎస్ రద్దు ఎంత పని అన్నా.. వారంలో చేస్తాను అన్నాడు...నువ్వు పోయే వారం కూడా వచ్చింది..అయినా బటన్ నొక్కలేదు. గుంతలు పడిన రోడ్లను బాగు చేయటానికి బటన్ నొక్కలేదు. దోపిడీపై శ్రద్ధ పెట్టిన జగన్ ఆర్థిక ఉగ్రవాదిలా మారాడు. జగన్ రెడ్డి ఏ స్కీమ్ పెట్టినా దాని వెనుక పెద్ద స్కామే ఉంటుంది. మైనింగ్, ఇసుక, లిక్కర్, భూములు అన్నింటినీ దోచుకున్నాడు. ఈ రాష్ట్రంలో ప్రజలు బాగు పడలేదు. కానీ జగన్ రెడ్డి మాత్రం తన ఆస్తులను పెంచుకుని దేశంలోనే ధనిక సీఎం అయ్యాడు. ఖనిజ సంపద, సహజవనరులన్నీ దోచుకుంటున్నాడు. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ తెలుగుదేశం పార్టీ. అభివృద్ధి ఉంటేనే సంక్షేమ కార్యక్రమాలు చేయగలమని చంద్రబాబు అన్నారు.

**మూడు రాజధానులు పోయి...**

**ఇప్పుడు నాలుగో రాజధానా.?**

అమరావతిని పూర్తి చేసివుంటే రాష్ట్రం ఉన్నత స్థితిలో ఉండేది. అమరావతి నిర్మాణం పూర్తికాగా 10 వేల ఎకరాలు మిగిలేది. వాటిని విక్రయించుకంటే ప్రభుత్వానికి రూ.2 నుంచి రూ.3 లక్షల కోట్ల ఆదాయం వచ్చేది. వాటి ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేసుకునేవాళ్లం. ఉన్నచోటే పనులు చేసుకునేవాళ్లు. నేడు మట్టి, పాచి పనులు చేయటానికి కూడా వేరే ప్రాంతాలకు వెళ్తున్నారంటే సిగ్గు అనిపించదా జగన్? అమరావతే రాజధాని అని అసెంబ్లీ సాక్షిగా చెప్పి తర్వాత మూడు రాజధానులు అని డ్రామాలు ఆడాడు. ఇప్పుడేమో నాలుగో రాజధానిగా హైదరాబాద్ ఉండాలంటున్నారు. బిక్ష మొత్తుకుంటే ఆస్తిలో ఎవరైనా వాటా ఇస్తారా? విభజన జరిగింది..రాష్ట్రం నష్టపోయింది. నేను రెండు రాష్ట్రాలకు న్యాయం చేయాలని పోరాటం చేశాను. సరైన న్యాయం చేయాలని నాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెప్పినా వినకుండా రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేశారు. ప్రత్యేక హోదా ఇవ్వలేదని బీజేపీతో విడిపోయాం. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామన్న జగన్ హామీ ఏమైపోయిందో.. రాష్ట్రాన్ని జగన్ రెడ్డి సర్వనాశనం చేశాడు. కేంద్రం సాయం చేస్తామన్నా తీసుకోలేని మూర్ఖుడు జగన్ రెడ్డి అని చంద్రబాబు మండిపడ్డారు.

**పడిపోయిన వృద్ధిరేటు**

విభజన అనంతరం తెలుగుదేశం ప్రభుత్వ హయంలో అనేక అడ్డంకులు సవాళ్ళు అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువేళ్ళము అని చంద్రబాబు అన్నారు. అభివృద్ధిలో దేశంలోనే నెంబర్-1 రాష్ట్రంగా ఏపీని మార్చాను. టీడీపీ హయాంలో 14 శాతం ఉండే వృద్ధిరేటు...ఈ ప్రభుత్వం వచ్చాక 10.93 శాతానికి పడిపోయింది. టాక్స్ రూపంలో ప్రభుత్వానికి ఏడాదికి 30 వేల కోట్లు ఆదాయానికి గండి పడింది. సంవత్సరానికి రూ.30 వేలకోట్ల ఆదాయం ప్రభుత్వానికి తగ్గిపోయింది. విభజన జరిగినప్పుడు తలసరి ఆదాయం ఏపీ, తెలంగాణ మధ్య 35 శాతం తేడా ఉండేది. మనకంటే తెలంగాణ 35 శాతం అధికంగా తలసరి ఆదాయం ఉంటే...2014 తర్వాత ఏపీలో సుపరిపాలన ద్వారా వ్యత్యాసాన్ని 27.5 శాతానికి తగ్గించాను. ఇప్పుడు జగన్ నిర్వాకం వల్ల ఏపి తలసరి ఆదాయం తెలంగాణతో పోల్చితే 44 శాతం తక్కువగా ఉంది. వైసీపీ ప్రభుత్వం వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలు నేడు ఒక్కోకరు 88 వేల మేర ఆదాయం కొల్పోయారు మళ్లీ రాష్ట్రాభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం-జనసేన ప్రభుత్వం రావాలి..సునామీ వచ్చి రామరాజ్య స్థాపన జరగాలని చంద్రబాబు అన్నారు..



**ఆడబిడ్డలకు చేయూతనిస్తా**

ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కును, మహిళలకు స్థానిక సంస్థల్లో 9 శాతం రిజర్వేషన్‌ను ఎన్టీఆర్ కల్పించారు. నేను డ్వాక్రా సంఘాలు పెట్టి ఆడబిడ్డలు ఆర్థికంగా పైకి రావడానికి కృషి చేశాను. ఉద్యోగాల్లో, కాలేజీ ప్రవేశాల్లో 33 శాతం రిజర్వేషన్ అవకాశం మహిళలకు కల్పించాం. వరకట్నం పోయి ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితికి తీసుకువచ్చాం. ఆర్థికంగా పైకి తీసుకువచ్చి పేదరికం లేని సమాజం కోసం కృషి చేస్తున్నా. అందుకే ఆడబిడ్డ నిధి హామీనిచ్చా. అప్పులు చేసి రూ.10 జగన్ రెడ్డి ఇస్తే..అప్పు చేయకుండా సంపద సృష్టించి రూ.15 ఇస్తాను. సంపదను పెంచుకుంటే పోయి ఆడబిడ్డలను ఆర్థికంగా పైకి తీసుకువస్తా. పిల్లలే సమాజానికి ఆస్తి. అందుకే తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది బడికి వెళ్లే పిల్లలుంటే అందరికీ ఏటా రూ.15 వేలు చొప్పున ఇస్తాం. దీపం పథకం ద్వారా ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టీసీలో మహిళలకు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తాం. యువతే నా ఆస్తి..నా ఆశ యువతపైనే ఉంది. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన మా బాధ్యత. ఏటా జాబ్ క్యాలెండర్లు ఇస్తాం. మెగా డీఎస్సీలు నిర్వహిస్తాం. ఉద్యోగం రాకపోతే వచ్చే వరకు నెలకు రూ.3 వేల భృతి ఇస్తాం. గతంలో హైదరాబాద్ ను సింగపూర్ చేస్తానంటే ఎగతాళి చేశారు. ఇప్పుడు సింగపూర్ కంటే హైదరాబాద్ బ్రహ్మాండంగా రాణిస్తోంది. అది నా విజన్. నేను విజనరీ...జగన్ ప్రిజనరీ. వచ్చే 52 రోజులు యువత ఇంట్లో ఉండొద్దు... సైకిల్ ఎక్కి తెలుగుదేశం-జనసేన జెండాలు పట్టుకోవాలి. యువతకు జగన్ గంజాయి అలవాటు చేశాడు. గంజాయి భవిష్యత్తు కావాలా...బంగారు భవిష్యత్తు కావాలో ఆలోచించుకోవాలి. టీడీపీ-జనసేనతోనే బంగారు భవిష్యత్తు సాధ్యం. తుపాను వచ్చి రాష్ట్రంలో 12 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. రైతులు నష్టపోయినా ప్రభుత్వం పట్టించుకోలేదు. కనీసం పంట కాలువలను తవ్వలేని...పూడిక తీయలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది. భవిష్యత్తులో ఏ రైతుకూ అన్యాయం జరగకుండా రైతును రాజు చేసే బాధ్యత తెలుగుదేశం-జనసేన తీసుకుంటాయి. అందుకే అన్న దాత పథకం కింద ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. సబ్సిడీలు కూడా అందిస్తాం. పేదలకు రెండు సెంట్ల భూమినిచ్చి వారికి ఇళ్లు కట్టించే బాధ్యత తమదని చంద్రబాబు హామీ ఇచ్చారు.

**రాష్ట్రంలో పులివెందుల పంచాయితీలు**

ఇటీవల వాలంటీర్ల మీటింగ్‌లో జగన్.. చొక్కా మడత పెడతపెట్టాలంటున్నాడు. నువ్వు చొక్కా మడత పెడితే మా తమ్ముళ్లు కుర్చీలు మడతపెడతారు..నీ కుర్చీ ఊడిపోతుంది. ఇస్త్రీ పెట్టెతో మీకు వాతలు పెట్టేరోజులు దగ్గర్లోనే ఉన్నాయి. రాష్ట్రంలో పులివెందుల పంచాయితీలు చేస్తున్నాడు. నేను దుర్మార్గుల గుండెల్లో నిద్రపోతాను. ముఠా నాయకులు, తీవ్రవాదులు, మత విద్వేష శక్తులపైన పోరాటం చేసి రౌడీయిజం లేకుండా చేసింది టీడీపీనే. ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండండి. వాలంటీర్ వ్యవస్థకు నేను వ్యతిరేకం కాదు. ప్రజలకు సేవ చేస్తే అభినందిస్తాం..కానీ వైసీపీకి, జగన్ రెడ్డికి సేవచేస్తే ఇవే మీ విధులకు ఇవే చివరి రోజులని చంద్రబాబు స్పష్టం చేశారు.

**అవినీతిలో మునిగిన వైసీపీ ఎమ్మెల్యేలు**

చీరాలలో ఛీ కొట్టిన వ్యక్తిని తీసుకువచ్చి పర్చూరుకి ఇన్చార్జ్ గా నియమించారు. అమరావతిలో ఓ పెద్ద సైకో ఇక్కడేమో చిన్న సైకో. ఫాం-7 ను ఉపయోగించి 14 వేల ఓట్లు తొలగించాడు. దొంగ ఓట్లపై స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పోరాడాడు. దీనికి బాధ్యులైన ముగ్గురు పోలీసు అధికారులు సస్పెండ్ అయ్యారు. రాష్ట్రంలో కురుక్షేత్ర యుద్ధం ప్రారంభమైంది. దుర్యోధనుడు ఎక్కడ దాక్కున్నా వదిలేది లేదు. చెరుకు తోటలను కాల్చడం తప్ప ఏదీ చేతకాని దద్దమ్మ బాపట్ల ఎంపీ. కబ్జాలు, బెదిరింపులు, అక్రమాలు తప్ప పార్లమెంటులో పొడిచిందేమీ లేదు. అమరావతి రోడ్లు తవ్వి గ్రావెల్ ఎత్తుకుపోతున్నాడు..అన్నీ అయిపోయి ఇప్పుడు సినిమా తీస్తున్నారు. త్వరలో ప్రజలే మీకు రియల్ సినిమా చూపిస్తారు. అసెంబ్లీలో కొండెపి టీడీపీ ఎమ్మెల్యే బాల వీరాంజనేయస్వామిపై దాడికి వచ్చాడు... సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్ బాబు. వీరాంజనేయస్వామి హీరో అయితే...సుధాకర్ బాబు జీరో అయ్యాడు. ఇప్పుడు అతని సీటే గల్లంతయ్యింది. కోన రఘుపతి...అధికారంలోకి వచ్చాక కమర్షియల్ రఘుపతిగా మారాడు. సెంటుపట్టా స్థలాల్లో రూ.20 కోట్లు కొట్టేశాడు. కప్పం కట్టందే ఏ పనీ కానివ్వడు. రూ.100 కోట్లు ఇసుక ద్వారా సంపాదించాడు. వేమూరులోని చెత్త సంతనూతలపాడులో సెంటు అవ్వడు. చెత్తను డంపింగ్ యార్డుకు పంపిస్తాను. చీరాలలో కరణం బలరాంను ఎమ్మెల్యేగా గెలిపిస్తే బావుకుందామని వైసీపీలోకి వెళ్ళాడు. ఇప్పుడు మరలా తిరిగి వస్తాను గెలిపించండి అంటున్నాడు. రేపల్లెలో తన అక్కను వేధిస్తున్నాడని ఎదురు తిరిగిన బీసీ బాలుడు అమర్నాథ్‌ను సజీవదహనం చేస్తే ముఖ్యమంత్రి పట్టించుకోలేదు. మోపిదేవి వెంకటరమణకు శాశ్వతంగా పేకాట ఆడే రోజుకు జగన్ రెడ్డి తీసుకువచ్చాడు. వీళ్ళందర్నీ చిత్తు చిత్తుగా ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఇంకొల్లులో ముస్లిం సోదరులు ఎక్కువగా ఉన్న చోట ఆటోనగర్ ఏర్పాటు చేస్తాం. పర్చూరులో 25వేల మందికి రెండు సెంట్ల చొప్పున స్థలం ఇచ్చి ఇచ్చి ఇళ్లు కట్టిస్తాం. చీరాలలో టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేస్తాం. మగ్గం ఉన్న చేనేతలకు 200 యూనిట్లు, మరమగ్గం ఉన్న చేనేతలకు 500 యూనిట్ల కరెంటును ఉచితంగా ఇస్తాం. చీరాల, బాపట్ల బీచ్‌లను అభివృద్ధి చేస్తాం. నార్కట్‌పల్లి-అద్దంకి-మేదరమెట్ల రహదారి విస్తరణ చేస్తాం. ఎర్రంచిన్నపాలిరెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ను పూర్తి చేస్తాం. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోతే గేట్లు పెట్టలేని దద్దమ్మ జగన్ రెడ్డి. వాటికీ మరమ్మత్తులు చేస్తాం. గ్రానైట్ పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకువస్తాం. గుంటూరు ఛానెల్ విస్తరణ కోసం రూ.200 కోట్లు మంజూరు చేస్తే దానిని నిలిపివేశారు. గోదావరి నీళ్ళను నాగార్జున సాగర్ రైట్ మెయిన్ కెనాల్ కు తీసుకువచ్చి పంటలకు నీళ్ళు ఇస్తాం. అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభిస్తాం. పండుగ కానుక, విదేశీ విద్య, చంద్రన్న బీమా..ఇలా జగన్ రద్దు చేసిన పథకాలను మళ్లీ అమలు చేస్తాం. నల్లమడుగు వాగును ఆధునీకరిస్తాం. పేదరిక నిర్మూలనే నా లక్ష్యం..పేదలు లేని సమాజమే నా జీవితాశయం. రాష్ట్రాన్ని నాశనం చేసిన ఫ్యాన్ పార్టీని చిత్తు చేయాలి. ఫ్యానుకు మూడు రెక్కలున్నాయి. బాదుడే బాదుడే అనే రెక్కను ఉత్తరాంధ్ర ప్రజలు విరిచేయాలి. దోపిడీ రెక్కను కోస్తా ప్రజలు పీకేయాలి. హింసా రాజకీయాల రెక్కను సీమ ప్రజలు విరిచేయాలి. ఈ ప్రభుత్వం 52 రోజుల తర్వాత కనుమరుగవుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### విద్య! మిథ్య!!

చదువు పెద్దదే కావొచ్చు. వినరంతైనా సంస్కారం ఉంటేనే -ఆ చదువు సార్థకం. విద్యావ్యవస్థ బలోపేతానికి జగన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాల్లో -ఆ సంస్కారమే నల్లపూస. అంతర్జాతీయ ప్రమాణాలు, ఐబీ కోర్సులు, డిజిటల్ పాఠాలు -మాటల్లోనే తప్ప చేతల్లో చదువుల నాణ్యత నేలబారు. కోటాను కోట్లు వెచ్చిస్తున్నామన్న ప్రభుత ప్రకటనల మాటున -క్షేత్రస్థాయిలో బడి సమస్యల మిణుకుమిణుకు. ఐదేళ్ల కాలాన్ని తేరిపార పరికిస్తే -నూతన జాతీయ విద్యా విధానం పేరిట పాఠశాల విద్యను జగన్ సర్కారు తూట్లు పొడిచింది. 2018-19లో నాణ్యమైన విద్యలో ఏపీ స్థానం -3. నేడు -19. ఈ అంకె వాలు, జగన్‌రెడ్డి ఇచ్చిన -'పిల్లలకు నాణ్యమైన విద్య అనేది ఒక హక్కు' పిలుపు ఎంత ఉదాత్తమైనదో. సెకండరీ విద్య డ్రాపవుట్స్‌లో ఏపీ రేటు 16.7 శాతమని స్వయంగా కేంద్రమే వెల్లడించింది. రాష్ట్రంలో ఖాళీ టీచర్ పోస్టులు 50 వేలని పార్లమెంట్ సాక్షిగా వెల్లడైంది.

జగన్ సర్కారు అనాలోచిత విద్యా సంస్కరణల ఫలితం.. 2019-20నాటికి 63,463గా వున్న స్కూళ్లు, 2023-24 నాటికి 58,754గా మిగిలాయి. అంటే -ఐదేళ్ల కాలంలో 4,709 పాఠశాలలకు జగన్ సర్కారు తాళాల వేసేసింది. కేంద్ర నూతన విద్యా విధానం (ఎన్ఈపీ), అప్పు కోసం ప్రపంచ బ్యాంకుతో చేసుకున్న సాల్ట్ పథకాన్ని భారీ సంస్కరణలకు సాకుచూపించి.. గత ఏడాది 4,234 ప్రాథమిక పాఠశాలల పిల్లలను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేసేసింది. పెద్ద తరగతులు తరలిపోవడంతో, 1, 2 తరగతుల పిల్లల సంఖ్య తగ్గింది. క్రమంగా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల బాటపట్టారు. పిల్లలు లేరన్న కారణాన్ని చూపించి 111 ప్రాథమిక పాఠశాలలను జగన్ సర్కారు మూసేసింది. జీఓ 117తో టీచర్లను తగ్గించి పిల్లలను బడికి దూరం చేసింది. దీంతో చేరేవారు లేక 500 స్కూళ్లు మూతపడ్డాయి. ప్రభుత్వం జారీ చేసిన 117 ఉత్తర్వులతో ప్రాథమిక పాఠశాలల భవనాలు అలంకార ప్రాయం కానున్నాయి. మరోవైపు 3,4,5 తరగతుల విలీనంతో ఉన్నత పాఠశాలల్లో తరగతి గదుల కొరత ఏర్పడింది. ఈ నిర్ణయంతో పూర్తిగా ప్రాథమిక పాఠశాలలు ఉనికి కోల్పోయాయి.

విద్యాశాఖని ఉద్ధరిస్తున్నట్టు గొప్పలు చెప్పడమే తప్ప పిల్లల అవసరాలను జగన్ ప్రభుత్వం పట్టించుకున్నది లేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద పిల్లలు గొప్ప చదువులకు వెళ్లే అవకాశం లేకుండా.. ఉన్నత ప్రమాణాల ముసుగులో ఊరి బడులకు తాళాలు వేసేశారు. 'సమూల మార్పు' సాకుతో -6.41 లక్షల పేదపిల్లలు ప్రభుత్వ బడులనుంచి ప్రయివేటుకు వసలపోయే పరిస్థితి తెచ్చా రు. గత ఏడాదే రాష్ట్రవ్యాప్తంగా 1,73,416 డ్రాపవుట్స్‌కు కారణమయ్యారు. రాష్ట్రంలో 10 లక్షలకు పైగా నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తుంటే -ఆగమేఘాల మీద ఉపాధ్యాయ ఎంపిక ప్రక్రియను ప్రకటించి, కేవలం 6,100 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం ఎన్నికల స్టంట్ కాదా? ప్రతిపక్ష స్థానం నుంచి జగన్ ఇచ్చిన హామీ ఏమైంది? డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా ఏటా 20 వేల పోస్టులను భర్తీ చేస్తానని మాటపై మడప తిప్పినట్టేకదా! చదువరుల సంఖ్య పెరుగుతుంది కాబట్టే -రాష్ట్రంలో నిరుద్యోగం పెరుగుతుందన్న వైసీపీ మంత్రుల ఉపోద్ఘాతాన్ని ఏకోణంలో చూడాలి?

అధికారంలోకి రాకమునుపు ఉద్యోగ, నిరుద్యోగులపై జగన్‌రెడ్డి ఎంతో ప్రేమ ఒలకపోశారు. రాష్ట్రంలో 23వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయని వాటిని భర్తీ చేయకుండా చంద్రబాబు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. తాము అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీని ప్రకటించి, అటు పాఠశాల విద్యను, ఇటు ఉపాధ్యాయ అభ్యర్థుల జీవితాలను ఉద్ధరిస్తామని హామీలు గుప్పించారు. కానీ అధికార పీఠం ఎక్కాక ఆ హామీకి తూట్లు పొడిచారు. పాఠశాల విద్యలో పెను మార్పులు తెచ్చామంటూ గొప్పలు చెప్పారు. కానీ విలీనం పేరుతో వేలాది పాఠశాలలను మూసేసి, పోస్టులను కుదించారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, పాఠశాలలకు రంగులు వేశారు తప్ప చేసిందేమీ లేదు. బోధనకు అవసరమైన పోస్టుల భర్తీ హామీని అటకెక్కించారు. రాష్ట్రంలో లక్షకు పైగా పోస్టుల భర్తీ చేయాల్సి ఉందని, ఉద్యోగాలను భర్తీ చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా అనేక పాఠశాలలను వివిధ కారణాలతో ప్రభుత్వం మూసేసింది. ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్న నిరుద్యోగులుకు ఓవైపు నోటిఫికేషన్లు రాక మరోవైపు వయో పరిమితి దాటుతుండటంతో అభ్యర్థుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. అందరికీ, అన్నిటికీ సచివాలయ ఉద్యోగ కల్పనే గొప్ప ఘనతగా రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోంది. గ్రామ సచివాలయాల్లో లక్షా 34 వేల ఉద్యోగాలు ఇచ్చామని, గతేడాది జరిగిన వైజాగ్ సమ్మిట్లో 13 లక్షల కోట్ల పెట్టుబడులతో, 6 లక్షల ఉద్యోగాలను కల్పించే 340 ఒప్పందాలు జరిగాయని ముఖ్యమంత్రే గొప్పగా చెప్పారు. కానీ ఏడాది గడిచినా అందులో నాలుగో వంతూ అమల్లోకి రాలేదు. జగన్‌రెడ్డి పాలనలో విద్య -ఓ మిథ్య!

## మాటకు మాట



**లోకేష్.. మరోసారి మడతెట్టేస్తాం...**

**- గుడివాడ అమర్‌నాథ్**



**కామన్ మ్యాన్:**

అబ్బా ఛ. ముందు.. మీ బాసు నాలుక మడత విప్పు. సందర్భం లేకపోయినా.. 'ముషిముషి'గా నవ్వుకోవడం వెనక అంతరార్థం మడత విప్పు. అంతెందుకు -మంత్రిగా నీకున్న అధికారాల మడత విప్పు. తరువాత చూద్దాం.

ఏంటి.. మడతెట్టడమంటే చిడతలు వాయించడం అనుకున్నావా ష'మరనాథా! అయినా 'రెడ్ బుక్' గురించి తెగ ఆరాటపడుతున్నావ్. టైమ్ రానీ.. ఎవరెన్ని భూములు మడతెట్టేశారు, ఎవరెక్కడ పేదోడి బతుకు మడతెట్టేశారు.. అన్నీ బయటికొస్తాయి. అప్పుడు -ఎవరెలా మడతడిపోతారో చూద్దాం. అంత ఆత్రమెందుకూ? అప్పటి వరకూ ఉతుక్కున్న బట్టలో, తినేసిన నోట్ల కట్టలో మడతెట్టడం, విప్పడం ప్రాక్టీస్ చెయ్. బాబు పవర్‌లోకి వచ్చాక.. ఆ రెండూ మాత్రం తమరికుండవ్. నీకు నువ్వే మడతడిపోయి.. చిడతలు వాయించుకోవడమే. అయినా వైసీపీ మందలో తమరొక వెరీ'గుడ్డు' కామెడీ పీస్. ఆ విషయం మర్చిపోయి తట్టా, బుట్టా అని సీరియస్ డైలాగులెందుకో!

# వైద్యమో...జగనన్నా!

**ఏ రాజకీయ పార్టీ అయినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం వచ్చినపుడు -రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ఒకటి రెండు రంగాలను అత్యంత ప్రాధాన్యతాంశాలుగా తీసుకుంటుంది. గత తెలుగుదేశం ప్రభుత్వంలోనూ -జల సంరక్షణ, గ్రామీణ ఉపాధి రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూనే.. అంతకు సమానంగా విద్య, వైద్య రంగాలనూ పరిపుష్టం చేసింది. వర్తమానంలో జగన్ సర్కారు -సంక్షేమ జపం చేస్తూనే.. ప్రజా సంక్షేమాన్ని, ప్రజారోగ్యాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందని చెప్పడానికి రాష్ట్రంలో కనిపిస్తున్న దృశ్యాలు చాలకపోవు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరితలపై అప్పులు తెచ్చి.. తిన్నంత తిని.. -మిగిలింది ఎంగిలి మెతుకుల్లా 'సంక్షేమ వితరణ' చేయడం తప్ప.. కనీస హక్కయిన ఆరోగ్యంపై దృష్టిపెట్టిన పాపాన పోలేదు.**

**వైద్యరంగంలో 53 వేల ఉద్యోగాల భర్తీపై జగన్ కోతలు**

**బోధనాస్పత్రుల్లో వైద్యులు, సిబ్బంది కొరత**

**మేడిపండు చందంగా వైద్యసేవలు**



గుమ్మడికాయ దొంగెవరంటే భుజాలు తడుముకున్నట్టుంది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీరు. ప్రజారోగ్యమే పరమావధి, ఏపీ వైద్య విధానం దేశానికే ఆదర్శమని మాటల కోటలు దాటిస్తున్న ముఖ్యమంత్రిని రాష్ట్రంలోని బోధనాస్పత్రుల తీరుపై ప్రశ్నిస్తే మాత్రం సమాధానం లేదు. డొల్ల మాటలతో ఇంకెన్నాళ్లు కాలం వెళ్లదీస్తారు? ఐదేళ్లుగా వైద్య రంగంలో తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అవినీతి పత్రిక సాక్షిలో పచ్చి అబద్ధపు రాతలతో వాస్తవాలను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో కొత్తగా ఏర్పాటు చేసిన బోధనాస్పత్రుల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలు అంతంతమాత్రమే. జిల్లా ఆస్పత్రులనే బోధనాస్పత్రులుగా మార్చిన నేపథ్యంలో గతంతో పోలిస్తే ఓపీ సగానికి పడిపోయింది. తాము అధికారంలోకి వచ్చాక వైద్యరంగంలో 53 వేలకు పైగా వైద్య సిబ్బందిని నియమించామని గవర్నర్ ప్రసంగంలో, బడ్జెట్‌లో జగన్‌రెడ్డి అంకెల గారడీ చేశారు. కానీ వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. సరిపడా వైద్యులు, సిబ్బంది లేక మందులు, పరికరాల కొరత కారణంగా రోగుల ప్రాణాలు పోతున్నాయి. కొన్నిచోట్ల స్వయంగా డాక్టర్లే రోగులను ఇతర ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారు. వాస్తవ పరిస్థితులు ఇలా కళ్లకు కడుతుంటే సీఎం జగన్‌రెడ్డి మాత్రం అంతా బాగున్నట్టు పచ్చి అబద్ధాలతో కలరింగ్ ఇవ్వడం ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడటం కాదా?

ఈ ఐదేళ్లలో వైద్యరంగాన్ని ఉద్ధరించామని, ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధించామని ఆరోగ్యశ్రీ అద్భుతమని, గ్రామీణ వైద్యానికి తిరుగులేదని జగన్‌రెడ్డి కట్టు కథలు వినిపిస్తున్నారు. వాస్తవంలో జగన్‌రెడ్డి వైద్యరంగాన్ని భ్రష్టు పట్టించాడు. గ్రామీణ వైద్యానికి 15వ ఆర్థిక సంఘం విడుదల చేసిన రూ. 514 కోట్ల నిధులు దారి మళ్లించడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం కాదా? జగన్ రెడ్డి ప్రచారపిచ్చితో కేంద్ర ప్రాయోజిత పథకాలపై కేంద్రం లోగో, ప్రధాని ఫోటో వేయకపోవడంతో వైద్య ఆరోగ్యశాఖకు రూ.1500 కోట్లు గండి కొట్టడం ప్రజారోగ్యంపై మీ చిత్తశుద్ధికి నిదర్శనం కాదా? ముఖ్యమంత్రి చెబుతున్నట్టు ఆరోగ్యశాఖలో వేల నియామకాలు ఎక్కడ జరిగాయి? 2021-22కు సంబంధించి ముఖ్యమంత్రి తన స్వహస్తాలతో భారీ పత్రికా ప్రకటనతో విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఈ మూడేళ్లలో వైద్యరంగంలో ఇచ్చిన ఉద్యోగాల సంఖ్య కేవలం 13,987. ఇదేనా ఆరోగ్య విప్లవమంటే? ఇక ప్రభుత్వం గొప్పగా చెబుతున్న ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీగా మారింది. నెట్ వర్క్ ఆస్పత్రులకు రూ.1000 కోట్ల బకాయిలు పెట్టడంతో రోగులను ఆస్పత్రులు అడ్మిట్ చేసుకోవడంలేదు. ఫ్యామిలీ డాక్టర్ పత్తా లేదు.. హెల్త్ హబ్‌లు ఉత్తుత్తి హబ్‌లుగా మారాయి. పీహెచ్‌సీలను నిర్వీర్యం చేసి గ్రామీణ ప్రజలకు ఉచిత మెరుగైన వైద్యాన్ని దూరం చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష పబ్లిసిటీ స్టంట్‌గా మారింది. నాడు-నేడు కింద రూ.16 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది కానీ వాస్తవంలో ప్రభుత్వాసుపత్రుల నిర్వహణ అధ్వానంగా ఉంది. కనీస మౌలిక సదుపాయాలు లేక రోగులు ఇబ్బంది పడుతుంటే చోద్యం చూస్తున్నారు. కొన్నిచోట్ల రోగం బాధ కంటే ఆస్పత్రుల్లో అరకొర వసతులు, చుట్టుపక్కల పరిసరాలే రోగులను ఎక్కువ పీడిస్తున్నాయి. కరెంటు కోతలతో సెల్‌ఫోన్, టార్చ్ లైట్ల వెలుతురులో సర్జరీలు చేయాల్సి వస్తోంది. మందులు, సిరంజీల కొరత కారణంగా రోగులు బయటకొనుక్కుంటున్నారు. కాన్పుల వార్డుల్లోనైతే ఒక్క బెడ్‌పై ఇద్దరేసి బాలింతలు చంటిపిల్లలతో సర్దుకోవాల్సిన దుస్థితి. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఆస్పత్రులు పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఇప్పటికైనా జగన్మోహన్‌రెడ్డి అబద్ధాలు, బూటకపు మాటలు కట్టిపెట్టి ప్రజారోగ్యంపై దృష్టి పెట్టాలి.

**-భారతి**

> **ప్రభుత్వం గొప్పగా చెబుతున్న ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీగా మారింది. నెట్‌వర్క్ ఆస్పత్రులకు రూ.1000 కోట్ల బకాయిలు పెట్టడంతో రోగులను ఆస్పత్రులు అడ్మిట్ చేసుకోవడంలేదు. ఫ్యామిలీ డాక్టర్ పత్తా లేదు. హెల్త్ హబ్‌లు ఉత్తుత్తి హబ్‌లుగా మారాయి.**

**ఆరోగ్యశ్రీకి చెల్లించాల్సిన 1000 కోట్ల పెండింగ్ కారణంగా నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో పేదలకు చికిత్స అందడం లేదు. కేస్ షీట్ల పరిశీలనకు సరిపడా వైద్యులూ లేరు. నవంబరు నుంచి 57,479 ఆప్తాల్మాలజీ, 3,029 కార్డియాలజీ, కార్డియోథొరాసిస్ కేస్ షీట్లు పరిశీలన స్థాయిలో పెండింగ్‌లో ఉన్నాయి. ఇందుకు సుమారు 60 మంది నిపుణులైన వైద్యులు అవసరం కాగా, కేవలం 31 మంది మాత్రమే ఉన్నట్టు తెలుస్తోంది.**



## రాష్ట్రంలో అసలు చట్టమనేది ఉందా?

- ప్రజలను ఇబ్బందిపెట్టేలా నడిరోడ్డుపై వైసీపీ సభలు
- అడ్డగోలుగా అధికారుల అనుమతులు
- ధ్వజమెత్తిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



అమరావతి: రాష్ట్రంలో చట్టం అనేది లేకుండా పాలన సాగిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. చట్టం అనేది అందరికీ ఒకటేనని.. అధికార వైసీపీకి ఒక విధంగా, ప్రతిపక్షాలకు మరో విధంగా చట్టాలు ఉంటాయా అని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. ప్రతి పక్షాలు, ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాలు శాంతియుతంగా సభలు నిర్వ హిస్తామంటే అనుమతి ఇవ్వని ప్రభుత్వం వైసీపీ నేతల సభలకు మాత్రం అగమే ఘాల మీద ఒప్పుకోవడం అప్రజాస్వామికం. ప్రతిపక్షాల సభలకు అనుమతులు నిరాకరిస్తూ అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు, నిరంకుశ చర్యలతో వేధింపులకు గురిచేస్తూ వైసీపీ నేతలకు మాత్రం నడిరోడ్డు మీద సభలకు అనుమతులు ఇస్తున్నారు. అసరా, సిద్ధం అంటూ ప్రజలను ఇబ్బంది పెట్టేలా, ట్రాఫిక్ జామ్ చేసేలా అనుమతులు ఎలా ఇస్తారు? రాష్ట్రంలో 'రూల్ ఆఫ్ లా' లేదు.

అనంతపురం జిల్లా రాప్తాడులో వైసీపీ చేపట్టిన సభకు నేషనల్ హైవే పక్కన ఏ విధంగా అనుమతిస్తారు? నిత్యం రద్దీగా ఉండే బెంగళూరు-హైదరాబాద్ వెళ్లే రహదారి పక్కన సభకు అనుమతిచ్చి లక్షల మందిని ఇబ్బంది పెట్టడం సైకోతత్వానికి నిదర్శనం. సభకు వారం రోజుల ముందు నుంచే జాతీయ రహదారి మీద కూడా ఆంక్షలు విధించడం దేనికి సంకేతం? రైతులు తమ ఉత్పత్తులను బెంగళూరు, హైదరాబాద్ మార్కెట్లకు తరలించలేని పరిస్థితి నేడు నెలకొంది. ఈ నెల 18న మీటింగ్ ఉంటే 11 నుంచే ఆంక్షలు విధిస్తారా? తెలుగుదేశంపార్టీ సభలకు నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకున్నా, అనుమతులు ఇవ్వని అధికారులు వైసీపీ సభలకు ఏ విధంగా ఇస్తున్నారు? వైసీపీ నేతల ఆగడాలు ఇంకెన్ని రోజులో సాగవు.. కౌంట్‌డౌన్ మొదలైందని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## నేటి శంఖారావం షెడ్యూల్



**విశాఖపట్నం తూర్పు అసెంబ్లీ నియోజకవర్గం**
**(గాదిరాజు ప్యాలెస్, బీచ్ రోడ్డు, విశాఖపట్నం)**
**ఉదయం)**

10.00 - విశాఖపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రసంగం.
10.05 - విశాఖపట్నం అర్బన్ జనసేన అధ్యక్షుడు వంశీకృష్ణ యాదవ్ ప్రసంగం.
10-15 - బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టీడీపీ యాప్‌లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
10.30 - విశాఖపట్నం పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి ముతుకుమిల్లి భరత్ ప్రసంగం.
10.32 - విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బొలిశెట్టి సత్యనారాయణ ప్రసంగం.
10.34 - విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ వెలగపూడి రామకృష్ణ బాబు ప్రసంగం.
10.36 - విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ శంఖారావం సభలో యువనేత లోకేష్ ప్రసంగం.
10.56 - పార్టీ కేడర్‌తో లోకేష్ ముఖాముఖి.
11.26 - పార్టీ కేడర్‌కు లోకేష్ చేతుల మీదుగా సూపర్ - 6 కిట్ల అందజేత.
11.28 - పార్టీ కేడర్‌తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేష్.
11.29 - పార్టీకేడర్‌తో యువనేత లోకేష్ గ్రూప్ సెల్ఫీ.
11.45 - యువనేత నారా లోకేష్ విశాఖ దక్షిణ నియోజకవర్గానికి చేరిక.
12.30 - విశాఖ దక్షిణ నియోజకవర్గంలో భోజన విరామం.

**విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం**
**(ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, జగదాంబ జంక్షన్)**

2.00 - విశాఖపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రసంగం.
2.05 - విశాఖపట్నం అర్బన్ జనసేన అధ్యక్షుడు వంశీకృష్ణ యాదవ్ ప్రసంగం.
2-15 - బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టీడీపీ యాప్‌లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
2.30 - విశాఖ పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి ముతుకుమిల్లి భరత్ ప్రసంగం.
2.32 - విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త పి.శివప్రసాద్ రెడ్డి ప్రసంగం.
2.34 - విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ గండి బాబ్జి ప్రసంగం.
2.36 - విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ సభలో యువనేత లోకేష్ ప్రసంగం.
2.56 - పార్టీ కేడర్‌తో యువనేత లోకేష్ ముఖాముఖి.
3.26 - పార్టీ కేడర్‌కు లోకేష్ చేతులమీదుగా సూపర్ - 6 కిట్ల అందజేత.
3.28 - పార్టీ కేడర్‌తో ప్రతిజ్ఞ చేయించనున్న లోకేష్.
3.29 - పార్టీ కేడర్‌తో యువనేత లోకేష్ సెల్ఫీ.
4.00 - యువనేత విశాఖపట్నం పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి చేరిక.

**విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం**
**(వెంకటాపురం ఓపెన్ గ్రౌండ్, గోపాలపట్నం హెచ్ పి పెట్రోలు బంకుదగ్గర) సాయంత్రం**

4.30 - విశాఖపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రసంగం.
4.35 - విశాఖపట్నం అర్బన్ జనసేన అధ్యక్షుడు వంశీకృష్ణ యాదవ్ ప్రసంగం.
4-45 - బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, మన టీడీపీ యాప్‌లో ప్రతిభ కనబర్చిన వారికి లోకేష్ అభినందన.
5.00 - విశాఖపట్నం పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి ముతుకుమిల్లి భరత్ ప్రసంగం.
5.02 - విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త ఏ.దుర్గా ప్రశాంతి ప్రసంగం.
5.04 - విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జ్ పీజీవీఆర్ నాయుడు(గణబాబు) ప్రసంగం.
5.06 - విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ శంఖారావంలో యువనేత నారా లోకేష్ ప్రసంగం.
5.26 - పార్టీ కార్యకర్తలతో యువనేత లోకేష్ ముఖాముఖి.
5.56 - పార్టీ కేడర్ కు బాబు సూపర్ సిక్స్ కిట్ల అందజేత.
5.58 - టీడీపీ కార్యకర్తలచే యువనేత లోకేష్ ప్రతిజ్ఞ.
5.59 - పార్టీ కేడర్‌తో యువనేత లోకేష్ గ్రూప్ సెల్ఫీ.
6.00 - రోడ్డుమార్గం ద్వారా విశాఖపట్టణం ఉత్తర నియోజకవర్గానికి ప్రయాణం.
6.20 - విశాఖపట్టణం ఉత్తర నియోజకవర్గానికి చేరుకుని, అక్కడ బస చేస్తారు.

## రెండో స్థానంలో నిజం గెలవాలి హ్యాష్ ట్యాగ్

టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి(#NijamGelavali#) హ్యాష్ ట్యాగ్ దేశవ్యాప్తంగా ఎక్స్‌లో రెండో స్థానంలో ట్రెండ్ అవుతోంది.

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో మనస్థాపానికి గురై చనిపోయిన కుటుంబాలని పరామర్శిస్తూ, ఆర్థిక సహాయం అందిస్తూ, పార్టీ అన్నీ విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ.. భువనమ్మ చేస్తున్న నిజం గెలవాలి యాత్రకు మద్దతుగా ఎక్స్ వేదికగా నెటిజన్లు వేల సంఖ్యలో ట్వీట్స్ వేస్తున్నారు. ట్విట్టర్ వేదికగా వేల ట్వీట్లతో భువనమ్మపై కృతజ్ఞతల వెల్లువ కురిపిస్తున్నారు.




## వైసీపీ తొత్తుల్లా పోలీసులు

- జగన్ మెప్పుకోసమే చంద్రబాబు, లోకేష్‌పై మంత్రుల విమర్శలు
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శ



విజయవాడ: ముఖ్యమంత్రి జగన్ మెప్పుకోసం చంద్రబాబును, లోకేష్‌ను మంత్రులు అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్‌లు విమర్శించటం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తెలుగు పాతర్ల రమేష్ తీవ్రంగా ఖండించారు విజయవాడలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు, లోకేష్‌లను మంత్రులు అనవసరంగా విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. వైసీపీ సభలకు చట్టవిరుద్ధంగా అనుమతులు ఇస్తున్నారని, తెలుగుదేశం పార్టీ సభలకు నిబంధనలకు అనుగుణంగా ఉన్నప్పటికీ అనుమతులు నిరాకరించడం దుర్మార్గమన్నారు. పర్చూరులో టీడీపీ అధినేత చంద్రబాబు రా.. కదలిరా సభను అడ్డుకునేందుకు పోలీసులను అడ్డం పెట్టుకుని జగన్ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం చేసిందన్నారు. పోలీసు వ్యవస్థ వైసీపీ దళారీ వ్యవస్థగా మారిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నించారు, రాష్ట్రంలో జగన్ రాజ్యాంగం అమలవుతోందన్నారు. రాష్ట్రంలో దగాకోరు వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా ఓటమి ఖాయమన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా చూడాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో తెలుగుదేశం ఘన విజయం సాధిస్తుందని రమేష్ ధీమా వ్యక్తం చేశారు.

## కుక్క కాటు... చెప్పు దెబ్బ

**నీలివార్త** ‘ఫైబర్’ ఫ్రాడ్ సూత్రదారి చంద్రబాబే

\- సాక్షి వార్త

**నిప్పులాంటి నిజం**



- రూ.5,598 కోట్లు ఖర్చుకాగల ఫైబర్‌నెట్ ప్రాజెక్ట్‌ను చంద్రబాబు వినూత్న ఆలోచనతో.. అనాటి ప్రభుత్వ కఠోర శ్రమతో రూ. 280 కోట్ల రూపాయలకే పూర్తి చేయడం... దానికి కేంద్ర ప్రభుత్వం ప్రశంసలు కూడా లభించడం ఫ్రాడ్ ఎలా అవుతుంది జగన్ రెడ్డి..?
- దేశంలోనే ఎక్కడా లేని విధంగా పది లక్షల గృహాలు, 9 వేల వ్యాపార సంస్థలు, మూడు వేల స్కూళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, నేటి గ్రామ, వార్డు సచివాలయల వరకు ఫైబర్‌నెట్ కనెక్షలు ఇవ్వడం ఒక రికార్డు కాదా..?
- ఏపీ ఫైబర్ నెట్ విధానాన్ని అనుసరించమని ఇతర రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సూచనలు చేసింది నీకు గుర్తు లేదా జగన్ రెడ్డి..?
- కేవలం రూ.280 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి రూ. వెయ్యి కోట్లపైన ఆదాయాన్ని ఆర్జించిన, ఇంకా సంపాదిస్తున్న ప్రాజెక్టను తీసుకురావడమా చంద్రబాబు చేసిన ఫ్రాడ్..?
- నాసిరకం మెటీరియల్ వేసి వందల కోట్లు అవినీతి చేసిన అరోపణల్లో అసలు పస ఉందా..? సిస్కో కంపెనీ నుండి తెచ్చిన మెటీరియల్‌కు ఇప్పటి వరకు ఏ రిమార్కు లేకపోవడం వాస్తవం కాదా?
- బ్లాక్ లిస్ట్‌లో పెట్టిన టెరాసాఫ్ట్ సంస్థకు బ్లాక్ లిస్ట్‌లో నుంచి తీసేసి పనులు అప్పగించారని మరో అబద్ధపు ఆరోపణ చేస్తున్నారు. ఈ-పాస్ మెషీన్ల సరఫరాలో అలస్యం చేశారని టెరాసాఫ్ట్ సంస్థను బ్లాక్ లిస్ట్‌లో పెట్టిన సివిల్ సప్లయి కార్పొరేషన్ అధికారినే తాత్కాలిక సేవల లోపం ఉంటే శాశ్వతంగా బ్లాక్ లిస్ట్‌లో పెట్టడం సరైంది కాదని తీసేశాడు. టెండర్ దాఖలు చేసే సమయానికి ఆ సంస్థ బ్లాక్ లిస్ట్‌లో లేదు. అది తప్పు ఎలా అవుతుంది. నీ చెప్పు చేతల్లో ఉండే సీఐడీ అధికారుల చేత దొంగ కేసులు పెట్టించినంత మాత్రాన కోర్టులో నిలుస్తుందా..?
- తన దోపిడీని ఎదుటివారికి అంటగట్టి చెప్పిన అబద్దాన్నే వందసార్లు చెప్పడం జగన్‌రెడ్డి నైజం

# సింహాసనంపై శునకాన్ని తరిమికొడతాం



- ప్రజలు జగన్‌ను ఫుట్‌బాల్ ఆడతారు
- టెన్త్ పేపర్లు లీక్ చేసి పోలీసు దెబ్బలు తిన్న జగన్
- నవమోసాలైన నవరత్నాలు
- ఎస్. కోటను విశాఖ జిల్లాలో కలుపుతాం
- దళితులు, బీసీలకు జగన్ ద్రోహం
- ఎస్. కోట శంఖారావం సభలో లోకేష్

ఎస్. కోట: సింహాసనంలో కూర్చున్న శునకాన్ని తరిమికొట్టి తీరతామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఇప్పటివరకు జగన్ ఉత్తరాంధ్ర ప్రజలతో ఆడుకున్నాడు...రాబోయే రెండు నెలల్లో ప్రజలు జగన్‌ను ఫుట్‌బాల్ ఆడబోతున్నారని యువనేత అన్నారు. విజయనగరం జిల్లా శృంగవరపుకోట నియోజకవర్గం లక్కవరపు కోటలో శనివారం జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడుతూ క్రమశిక్షణకు... పట్టుదలకు మారు పేరు ఎస్.కోట ప్రజలు.. ఉత్తరాంధ్ర గర్జించింది..ఈ గర్జనతో తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న పిల్లి వణికిపోతోందన్నారు. పోరాటాల పురిటిగడ్డ ఉత్తరాంధ్ర అన్నారు. రాజులు ఏలిన జిల్లా ఈ విజయనగరం జిల్లా. విజయనగరం అంటేనే విద్యల నగరం. పైడితల్లి అమ్మవారు ఉన్న పుణ్యభూమి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు నడయాడిన నేలపై మీ ముందు మాట్లాడటం తన అదృష్టం అని లోకేష్ అన్నారు.

జగన్ మొన్నొక సభలో మాట్లాడుతూ...వైసీపీ నేతలు చొక్కాలు మడతపెట్టాలని చెప్పారు. దానిపై స్పందించి కుర్చీ మడత పెట్టడానికి మా పసుపు సైన్యం సిద్ధంగా ఉందని చెప్పా. నేను చెప్పిన దాంట్లో తప్పుందా...అవమానించానా? కానీ వైసీపీ నేతల మనోభావాలు దెబ్బతిన్నాయట. అరగంట మంత్రి అంబటికి బాధేసిందట. కుర్చీకాదు.. సింహాసనం అని పదే పదే అంటున్నాడు. అది సింహాసనమే కానీ దానిపై కూర్చుంది శునకమే. ఆ శునకాన్ని తరిమికొట్టాలంటున్నా... ఒప్పుకుంటావా అంబటీ అని లోకేష్ అన్నారు.

### నవమోసాలు..

ఎన్నికల ముందు జగన్ నవరత్నాలు అన్నాడు..ఇప్పుడు అవి నవమోసాలయ్యాయి. ఎన్నికల ముందు ఎంతమంది బిడ్డలున్నా అమ్మఒడి ఇస్తానని అన్నాడు...ఇప్పుడు ఒక్కరికే ఇస్తున్నాడు. ఎన్నికల ముందు సంపూర్ణ మద్య నిషేధం చేశాకే ఓట్లు అడుగుతా అన్నాడు...ఇప్పుడు వీధివీధినా మద్యం పారిస్తున్నాడు. 45 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు పెన్షన్ ఇస్తానని మాట తప్పాడు. మీరు పడ్డ కష్టాలు చూశాక చంద్రబాబు సూపర్-6 ప్రకటించారు. దీంతో జగన్‌లో ఫ్రస్టేషన్ మొదలైంది. ఎక్కడికి వెళ్లినా జనం తిరుగుబాటుతో తన పని అయిపోయిందని గ్రహించాడని లోకేష్ అన్నారు.

### అభ్యర్థులే లేరు

జగన్‌కు ఓటమిని దేవుడు ముందే రాసిపెట్టాడు. వైసీపీ తరపున నిలబడేందుకు అభ్యర్థులుగా ఎవరూ ముందుకు రావడంలేదు. పక్క జిల్లాల నుండి తీసుకొచ్చి ఎంపీలుగా నిలబెడుతున్నారు. విశాఖ ఎంపీ స్థానానికి విజయనగరం నుండి బొత్స కుటుంబాన్ని, ఒంగోలు ఎంపీగా చిత్తూరుకు చెందిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని, నరసరావుపేట ఎంపీగా నెల్లూరుకు చెందిన బెట్టింగ్ స్టార్ అనిల్ కుమార్ ను తీసుకొచ్చారు. గుంటూరు ఎంపీగా పోటీ చేసేందుకు ఒక క్రికెటర్ ముందుకు వస్తే ఎంత డబ్బులిస్తావని, ఎప్పుడు ఇస్తావని వేధిస్తే పారిపోయాడు. కర్నూలు ఎంపీ సీటు సొంత మంత్రి గుమ్మనూరు జయరాంకు ఇస్తే వద్దు బాబో అంటున్నాడు. తిరుపతి ఎంపీగా కోనేటి ఆదిమూలానికి ఇస్తే నాకొద్దు బాబోయ్ అన్నాడు. 175 నియోజకవర్గాల్లో వైసీపీకి కనీసం 75 మంది కూడా దొరక్క ఇబ్బంది పడుతున్నాడని లోకేష్ ఎద్దేవా చేశారు.

### దళిత, బీసీ ద్రోహి జగన్

ఎన్నికల ముందు బీసీలను బ్యాక్‌వర్డ్ క్లాస్ కాదు..బ్యాక్‌బోన్ అన్నాడు. దళితుల దగ్గరకు వెళ్లి నేను మీ బిడ్డను అని జగన్ చెప్పుకున్నాడు. కానీ అధికారంలోకి వచ్చాక అహం పెరిగి బీసీలను వేధిస్తున్నాడు. దళితులను చంపి డోర్ డెలివరీ చేస్తున్నాడు. జగన్ పాలనలో జరిగింది సామాజిక న్యాయం కాదు...అన్యాయం. ఈ మాట సొంత ఎమ్మెల్యేలే చెప్తున్నారు. 62 మంది ఎమ్మెల్యేలు, 16 మంది ఎంపీలను ట్రాన్స్ ఫర్ చేశాడు..అందులో ఎక్కువ మంది బలహీన వర్గాలే. జగన్ సామాజికవర్గానికి చెందిన ఎవరినీ ట్రాన్స్ ఫర్ చేయలేదు. గురజాలకు చెందిన జంగా కృష్ణమూర్తి...యాదవ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి...బీసీ సెల్ అధ్యక్షులుగా ఉన్నారు. ఆయనే బీసీలకు వైసీపీలో న్యాయం జరగడం లేదని చెప్పారు. కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ పద్మశాలి...ఆయన కూడా వైసీపీలో బీసీలను చిన్నచూపు చూస్తున్నారని చెప్పారు. పెనమలూరు ఎమ్మెల్యే పార్థసారధి కూడా బీసీ...ఆయను జగన్ ను కలిసేందుకు అవకాశం ఇవ్వలేదని చెప్పాడు. దళితులంటే గౌరవం లేదని చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా అన్నారు. దళిత ఎమ్మెల్యేలంటే స్టిక్కర్‌కు మాత్రమే పరిమితం చేస్తారని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. బీసీలకు సంక్షేమ పథకాలు రద్దుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్లు రద్దు చేసి, 16,500 పదవులను వారికి దూరం చేశాడు. బీసీలపై అక్రమ కేసులు పెడుతున్నాడు. 27 వేల మందిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపాడు ఈ సైకో జగన్. రేపల్లెలో అమర్నాథ్ గౌడ్ అనే 10వ తరగతి బీసీ విద్యార్థి..వాళ్ల అక్కను వైసీపీ నేత కొడుకు వేధిస్తున్నారని అడిగితే అతన్ని కొట్టి, నోట్లో పేపర్లు కుక్కి కాళ్లు చేతులు కట్టేసి తగలబెట్టి చంపేశారు. ఆ తగలబెట్టిన వైసీపీ నేత కొడుకు జైలు నుండి బయటకు వస్తే ఊరేగిస్తూ తీసుకొచ్చారు..బాధిత కుటుంబాల పిల్లలను మా తల్లి భువనేశ్వరి చదివిస్తున్నారు. ఇదీ వైసీపీ పాలనలలో బీసీలకు జరిగే న్యాయం. దళితులను కూడా వదల్లేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీలపై అభిమానం మాటల్లో కాదు.. చేతల్లో చూపాలని జగన్‌కు చెబుతున్నా. కరోనా సమయంలో మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్ ను వేధించి పిచ్చివాడిని చేసి చంపేశారు. సీతానగరంలో ఇసుక అక్రమ రవాణాపై మాట్లాడితే వరప్రసాద్ అనే యువకుడికి పోలీస్ స్టేషన్ లోనే గుండు కొట్టించారు. ఎమ్మెల్సీ అనంత బాబు దళితుడిని చంపి డోర్ డెలివరీ చేశారు. ఈ ఎమ్మెల్సీ సీఎం పక్కన కూర్చుంటాడని లోకేష్ తప్పుబట్టారు. ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు ఎంతోమంది ముఖ్యమంత్రులుగా పనిచేశారు. ఏనాడూ బీసీలు, ఎస్సీలను, ఎస్టీలను చిన్నచూపు చూడలేదన్నారు.

### తాడేపల్లి పిల్లి

మీ లోకేష్ ను చూసినా జగన్ వణుకుతాడు. పాదయాత్ర ప్రారంభిస్తే నన్ను అడ్డుకునేందుకు జీవో -1 తెచ్చాడు..మాట్లాడే మైక్ కట్ చేశాడు. నా కుర్చీ లాక్కున్నాడు. అడుగడుగునా నన్ను ఇబ్బంది పెట్టారు. అనాడే చెప్పా...నేను తగ్గేది లేదు అని. ఇప్పుడు ఎర్రబుక్ పైనా కేసు పెట్టారు. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయండని అడుగుతున్నారు. అందుకే జగన్ ను తాడేపల్లి పిల్లి అని అంటున్నాను.

### పోలీస్ స్టేషన్‌లో చితకబాదారు

నాది అంబేద్కర్ రాజ్యాంగం..జగన్ ది రాజారెడ్డి రాజ్యాంగం. నేను స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఎంబీఏ చదివితే..నువ్వు పదవ తరగతిలో ప్రశ్నా పత్రాలు లీక్ చేస్తే పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో చితకబాదారు. నేను 25 వేల కి.మీ సీసీ రోడ్లు వేస్తే...నువ్వు కనీసం రోడ్లపై గుంతలు పూడ్చటం లేదు జగన్. నేను టీసీఎల్, హెచ్.సీఎల్, బోహెూ, ఫాక్స్‌కాన్ పరిశ్రమలు తెస్తే నువ్వు బూమ్ బూమ్, ఆంధ్రాగోల్డ్, ప్రెసిడెంట్ మెడల్ మద్యం కంపెనీలు తెచ్చావ్ అని లోకేష్ ఎద్దేవా చేశారు.

### వంద సంక్షేమ పథకాలు రద్దు

జగన్ కటింగ్, ఫిటింగ్ మాస్టారు. ఆయనకు రెండు బటన్లు ఉంటాయి. బులుగు బటన్ నొక్కి రూ.10 వేస్తాడు..బల్లకింద ఉన్న ఎర్రబటన్ నొక్కి రూ.100 లాగేస్తాడు. కరెంట్ ఛార్జీలు 9 సార్లు పెంచాడు, ఆర్టీసీ ఛార్జీలు 3 సార్లు పెంచాడు. గ్యాస్, పెట్రోల్, డీజిల్, ఇంటిపన్ను పెంచాడు..ఆఖరికి మద్యం ధరలు కూడా పెంచి బాదుడే బాదుడే. పీల్చేగాలికి కూడా జగన్ పన్ను వేస్తాడు. వాలంటీర్లు ఇళ్లకు వచ్చి టీడీపీ వస్తే సంక్షేమ పథకాలు తొలగిస్తారని చెబుతున్నారు. ఎన్టీఆర్ సీఎం అయినప్పుడు ఈ వాలంటీర్లు పుట్టలేదు. ఏపీకి సంక్షేమాన్ని పరిచయం చేసింది ఎన్టీఆర్. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు రెండు రూపాయలకే కిలోబియ్యం, రూ.50లకే హార్స్ పవర్ కరెంటు అందించారు. చంద్రబాబు వచ్చాక డ్వాక్రా సంఘాలు, ఉచితంగా గ్యాస్ కనెక్షన్, అన్నదాత సుఖీభవ, బీమా లాంటి 100 సంక్షేమ పథకాలు తీసుకొచ్చారు. కటింగ్ మాస్టారు అన్నాను కదా...అన్న క్యాంటీన్లు, పెళ్లి కానుక, పండుగ కానుక ఇలా వంద సంక్షేమ పథకాలు రద్దు చేశాడని లోకేష్ విమర్శించారు.

### పందికొక్కుల్లా దోచుకుంటున్నారు

ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం జగన్. ఉత్తరాంధ్రను మూడు కుటుంబాలకు అప్పగించారు..బొత్స సత్యనారాయణ, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి ఉత్తరాంధ్రపై పడి పందికొక్కుల్లా దోచుకుంటున్నారు. జగన్ విజయనగరం జిల్లాకు 50 హామీలు పాదయాత్రలో ఇచ్చాడు. భోగాపురం విమానాశ్రయం, రామతీర్థం ప్రాజెక్టు, గోస్తని-చంపావతి నదుల అనుసంధానం, రామభద్రపురం-పెద్దగడ్డ ప్రాజెక్టు పూర్తి చేస్తానని చెప్పి చేయలేదు. పాలేరు నదిపై డ్యాం కడతాన్నాడు..కనీసం ఇటుక కూడా వేయలేదు. స్వర్ణముఖి, చిట్టిగడ్డపై బ్రిడ్జి కడతానని కట్టలేదని లోకేష్ దుయ్యబట్టారు.

### అభివృద్ధి చేసింది టీడీపీనే

విజయనగరం జిల్లాను అభివృద్ధి చేసింది టీడీపీనే. జిల్లాలో రోడ్లు, తాగు, సాగునీటి ప్రాజెక్టులు, నిరుపేదలకు సొంత ఇళ్లు కట్టింది టీడీపీనే. పట్టణ పేదలకు అన్ని హంగులతో టిడ్కో ఇళ్లు కట్టించాం. ఎస్.కోటలో రూ.2వేల కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. నేను మంత్రిగా ఉన్నప్పుడు కొందరు ఎమ్మెల్యేలు నిధులు కావాలని దబాయించేవారు...కానీ లలిత కుమారి వచ్చి బాబూ.. పలానా రోడ్డు పెండింగులో ఉంది అని చెప్పి నిధులు మంజూరు చేయించుకునేవారు. రైతు బజార్లు, అన్న క్యాంటీన్లు కూడా ఏర్పాటు చేశాం. 500 ఎకరాల్లో గిరిజన యూనివర్సిటీకి శంకుస్థాపన చేసి ప్రహరీలు కూడా కట్టాం..కానీ ఈ ప్రభుత్వంలో పనులు ఆగిపోయాయి...ఏమైంది కూడా మీకు తెలుసు. పెందుర్తి-అరకు రోడ్డును 6 లైన్ల రోడ్డుగా చేస్తానని చెప్పాడు..కానీ పట్టించుకోలేదు. జామి దగ్గర జూనియర్ కళాశాల, కొత్తవలస దగ్గర డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తానని చెప్పాడు...చేయలేదు. 300 పడకల ఆసుపత్రి అన్నాడు... కనీసం 3 ఇటుకలు కూడా వేయలేదు. భీమసింగి షుగర్ ఫ్యాక్టరీని డబ్బులిచ్చి తెరిపిస్తానని చెప్పాడు..మనం ఇచ్చిన రూ.13కోట్లు లాగేసుకుని షుగర్ ఫ్యాక్టరీని చంపేశాడు. పుణ్యగిరి గుడి అభివృద్ధిపైనా మాట మార్చాడు. టీడీపీ-జనసేన అభ్యర్థిని గెలిపించండి..అభివృద్ధి చేసే బాధ్యత మేము తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు.

### అవినీతి ఎమ్మెల్యే

ఎస్.కోటను...అవినీతి కోటగా ఎమ్మెల్యే శ్రీనివాసరావు మార్చాడు. శ్రీనివాసరావు అవినీతి పరుడు. కొండ పక్కన పచ్చటి భూములు లాక్కున్నాడు. రైతులను భయపెట్టి భూములు కబ్జా చేశాడు. కొండకు గుండుకొట్టి ఇళ్లు కట్టుకున్నారు. జగన్ రుషికొండపై రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టుకుంటే ఈయన రూ.50 కోట్లతో కట్టుకున్నాడు. బాధితుడు సుంకర పైడన్న నన్ను కలిసి ఆధారాలు కూడా చూపించాడు..కోర్టు ఆదేశాలు ఇచ్చినా బాధుతుడిని గెంటేశాడు. ప్రజల సొమ్ముతో పెద్దబంగ్లా కట్టుకున్నాడు. ఎమ్మెల్యే కన్నుపడితే దొంగ పత్రాలు సృష్టించి భూములు లాక్కుంటున్నారు. ఆయన బంధువు రమేష్ నాయుడు ఇసుకను వదలకుండా దోచుకుంటున్నాడు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు రూ.1,000 ఉండే ఇసుక ఇప్పుడు రూ.5 వేలు అయింది. ఇందులో రూ.4 వేలు ఎమ్మెల్యే, బొత్స, సీఎంకు వాటాగా వెళ్తోంది. ఎస్ఐ పోస్టుల్లో కూడా అవినీతికి పాల్పడుతున్నారు. కరోనా సమయంలో పరిశ్రమల దగ్గరకు వెళ్లి డబ్బులు వసూలు చేశాడు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి తప్పులు జరిగాయా? పేదల భూములు కొట్టేశారా? ఎప్పుడూ ఇలాంటి ఘోరాలు లేవని లోకేష్ అన్నారు.

### విశాఖ జిల్లాలో కలుపుతాం

నీతి నిజాయితీకి మారు పేరు టీడీపీ. టీడీపీ-జనసేన అభ్యర్థిని ఎస్.కోటలో గెలిపించండి. ఇక్కడే గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. పెండింగులో ఉన్న తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. ఎస్.కోటను విశాఖపట్నం జిల్లాలో కలుపుతాం. ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తీసుకొస్తాం..స్థానికులకే ఉద్యోగాలు కల్పించే బాధ్యత నేను వ్యక్తిగతంగా తీసుకుంటా. గిరిజన ప్రాంతాలకు ఫీడర్ అంబులెన్సులు ఇచ్చాం. గిరిజనులకు ఈ ప్రభుత్వం రద్దు చేసిన 17 సంక్షేమ పథకాలు తిరిగి ప్రారంభిస్తాం. గిరిజనులు ఉన్నచోటే సొంతిళ్లు కట్టిస్తాం. పెందుర్తి-అరకు రోడ్డును 4 లైన్ల రోడ్డుగా మార్చుతాం. ఇప్పుడున్న రోడ్లపై ప్రయాణిస్తే ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తుంది. అందుకే సీఎం జగన్ రాష్ట్రంలోని రోడ్లపై ప్రయాణించకుండా గాల్లో తిరుగుతున్నాడు. పది కి.మీలకు కూడా హెలికాప్టర్ లో వెళ్తారు. రోడ్లను బాగు చేసే బాధ్యత చంద్రబాబు తీసుకుంటారని లోకేష్ చెప్పారు.

### ఇక మిగిలింది 52 రోజులే..

పార్టీ బలం కార్యకర్తలే. అహర్నిశలు పార్టీ కోసం పాటుపడుతున్నారు. పసుపు జెండా చూస్తేనే మనకు నూతన ఉత్సాహం వస్తుంది. చంద్రబాబు రా..కదలిరా అంటే పరుగెత్తుకెళ్లే ఉత్సాహం మనలో ఉంది. ఈ ప్రభుత్వం అనేక అక్రమ కేసులు పెట్టి వేధించింది. నాపైనా అనేక కేసులు పెట్టారు. బాంబులకే మేము భయపడలేదు..నీ కేసులకు భయపడతామా జగన్. చట్టాన్ని ఉల్లంఘించిన అధికారుల పేర్లు, చట్టాన్ని చుట్టంగా చేసుకుని ఇబ్బంది పెట్టిన వైసీపీ నేతల పేర్లు ఎర్రబుక్ లో ఉన్నాయి. నేను ఏనాడూ తప్పు చేయలేదు. మంత్రిగా ప్రజల కోసం ఆలోచించి పని చేశాను. 14 ఏళ్ల సీఎంగా, 15 ఏళ్లు ప్రతిపక్ష నేతగా చంద్రబాబు పని చేశారు. తిత్లీ తుఫాను, హుద్ హుద్ తుఫాను సమయంలో ఇక్కడే ఉన్నారు. మా ఇంట్లో శీమంతం జరుగుతున్నా పది నిమిషాలే ఇంట్లో ఉండి ఇక్కడికి వచ్చారు. అలాంటి వ్యక్తిని అక్రమంగా అరెస్టు చేశారు. చంద్రబాబును ఇబ్బంది పెట్టారు. ప్రజల కోసం పని చేసినందుకు ఆయన్ను 53 రోజులు జైల్లో పెట్టారు. నాకు అనాడు అండగా నిలబడింది పవన్ కళ్యాణ్. ధైర్యంగా ముందుకు నడవాలని చెప్పారు. టీడీపీ-జనసేన కలిసి సైకోను తరిమికొట్టాలని, కలిసి పోరాడదామని పవన్ చెప్పారు. ప్రజల్లో తిరిగి ప్రభుత్వ తప్పిదాలను తెలియజేయండి. టీడీపీ వస్తే ఏం చేస్తుందో వివరించండి. కార్యకర్తలను ఆదుకునే పార్టీ టీడీపీ. ప్రమాదాల్లో చనిపోయిన వారికి రూ.2 లక్షల బీమా ఇస్తున్నాం. నాకు అన్న, చెల్లి, అక్క, తమ్ముడు లేరు...కానీ ఎన్టీఆర్ 60 లక్షల కుటుంబ సభ్యులను ఇచ్చారు. టీడీపీ-జనసేన మధ్య చిచ్చుపెట్టేందుకు వైకాపా పేటీయం బ్యాచ్ చిచ్చు పెడతారు. వారికి రూ.5 ఇస్తే చాలు. అలాంటివారి పట్ల అప్రమత్తంగా ఉండాలి. వాటన్నింటిని తిప్పికొట్టాలి. జనసేన కార్యకర్తలు కూడా జాగ్రత్తగా ఉండాలి. మనకు ఉన్న సమయం ఇక 52 రోజులే..ఈ 52 రోజుల్లో సూపర్-6 పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. కార్యకర్తలందరూ ప్రతి గడపకు వెళ్లి సూపర్-6 కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలి. బూత్ లో బాగా పనిచేసే వారికి, టీడీపీ కార్యక్రమాలను ప్రజల్లోకి బాగా తీసుకెళ్లిన వారికి నామినేటెడ్ పదవులు ఇస్తాం. నా చుట్టూ కాకుండా ప్రజల్లో తిరిగితే.. నేనే మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తా. సూపర్-6 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నా. బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాలు బాగా చేసిన వారికి ఉత్తమ కార్యకర్త అవార్డులు ఇస్తున్నాము. వచ్చేది టీడీపీ-జనసేన ప్రభుత్వమేనని లోకేష్ స్పష్టం చేశారు.

# ప్రజల కష్టాలు, కన్నీళ్లల్లోంచి వచ్చిన సూపర్-6






- జగన్‌కు నిద్రలో కూడా బాబు భయమే
- పెందుర్తి శంఖారావం సభలో లోకేష్

**పెందుర్తి:** సూపర్ - 6 పథకాలతో జగన్‌లో భయం మొదలైందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. భయంతో దిక్కు తోచక అవి కిచిడీ పథకాలంటూ పనికిమాలిన విమర్శలు చేస్తున్నారన్నారు. పెందుర్తి నియోజకవర్గం వేపగుంటలో శనివారం జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లా డుతూ మా సూపర్ - 6 ప్రజల కష్టాల్లోంచి వచ్చింద న్నారు. ప్రజల కన్నీళ్ల నుండి వచ్చింది. సైకోను తరిమి కొట్టేందుకు ఈ సూపర్- 6 వచ్చింది. సూపర్ - 6 అంటే ఆంధ్రా భోజనం లాంటింది. సీమ రాగిసంగటి లాంటిది. అలాంటి పవిత్రమైన మేనిఫెస్టోను జగన్ విమర్శిస్తున్నాడని లోకేష్ దుయ్యబట్టారు.

## తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

వైసీపీ తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు. అబద్ధం ప్రపంచాన్ని చుట్టుకుని వచ్చేలోపు నిజం గడపదాటదు అని అంటుంటారు..వైసీపీ చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలు. జగన్ కు ఒక జబ్బుంది..నిజాలు చెప్తే తల వందముక్కలు అవుతుంది. ప్రజలు పడే కష్టాలు చూసే సూపర్ -6 ను చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రకటించారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం వచ్చాక 20 లక్షలు ఉద్యోగాలు ఇస్తాం. ఏటా జాబ్ కేలండర్ విడుదల చేస్తాం. ఉద్యోగాలు వచ్చేదాకా నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి అందిస్తాం. చదువుకునే ప్రతిబిడ్డకు ఏటా రూ.15 వేలు ఇస్తాం...కుటుంబంలో ఎంతమంది బిడ్డలున్నా ఇస్తాం. 18-59 ఏళ్ల మధ్య వయసున్న మహిళలకు నెలకు రూ.1500, ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కూడా మహిళలకు కల్పించబోతున్నాం. అన్నదాత పథకం కింద రైతులకు పెట్టుబడి సాయంగా ఏటా రూ.20 వేలు అందించబోతున్నాము. ఈ సూపర్ సిక్స్ జగన్ వేసే బంతిని సిక్స్ కొడుతుందని లోకేష్ అన్నారు.

## నిద్రలో కూడా బాబే

చంద్రబాబుని చూస్తే జగన్ కు భయం. నిద్రలో కూడా చంద్రబాబు గుర్తుకువస్తారు. అందుకే అర్ధరాత్రి పోలీసులను పంపి అక్రమంగా అరెస్ట్ చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ముందు రూ. 3వేల కోట్ల కుంభకోణం అన్నారు, తర్వాత 270 కోట్లన్నారు, ఇప్పుడు 27 కోట్లని అంటున్నారు. 14 ఏళ్లు సీఎంగా, 15 ఏళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేశారు. చేయని తప్పుకు 53 రోజులు జైల్లో బంధించారు. రేపు పొరపాటున వైసీపీ అధికారంలోకి వస్తే సామాన్య ప్రజలను కూడా జైల్లో పెడతారు. ఇప్పుడే ఒక ట్వీట్ పెట్టినా, పోస్ట్ పెట్టినా, వాట్సాప్ ఫార్వార్డ్ చేసినా జైలుకు పంపిస్తున్నారని లోకేష్ హెచ్చరించారు.

## పెందుర్తికి భారీగా నిధులు తెచ్చిన బండారు

పెందుర్తి నియోజకవర్గంలో బండారు సత్యనారాయణమూర్తి చాలా సీనియర్ నాయకులు. మంత్రిగా పనిచేశారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రాని నిధులు పెందుర్తికి వచ్చాయి. పులివెందులకు కూడా అన్ని నిధులు జగన్ ఇవ్వడం లేదు. పెందుర్తికి దాదాపు రూ.4,800 కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం బండారు సత్యనారాయణమూర్తి తీసుకువచ్చారు. పెట్రో యూనివర్సిటీ, స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ, లా యూనివర్సిటీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కేటాయించాయి. ఆనందపురం నుంచి అనకాపల్లి వరకు ఆరులేన్ల జాతీయ రహదారి నిర్మించాం. పేస్ మేకర్స్, సీటీ స్కాన్ తయారు చేసే పరిశ్రమలను, మెడ్ టెక్ జోన్ ను తీసుకువచ్చాం. రూ.450 కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించాం. ఏకంగా 6,200 టిడ్కో ఇళ్లు కట్టిన ఘనత టీడీపీది. షేర్ వాల్ టెక్నాలజీతో 6,200 ఇళ్లు కడితే కనీసం వాటిని పూర్తిచేసి, రంగులు వేసి ఇవ్వడానికి కూడా జగన్‌కు మనసు రావడం లేదు. మన ప్రభుత్వంలో మొదటి వంద రోజుల్లో టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు ఇస్తాం. గ్రామాలకు ఆనాడు 3450 ఇళ్లు కేటాయించాం, హుద్ హుద్ కింద 450 ఇళ్లు ఇచ్చాం. 6 వేల మందికి పట్టాలు ఇచ్చాం. సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, తాగునీటి ప్రాజెక్టులు కట్టించాం. ఇన్ని మంచిపనులు చేసినా పాలిచ్చే ఆవును కాదని తన్నే దున్నపోతును తెచ్చుకున్నారని లోకేష్ అన్నారు.

## బిల్డప్ బాబాయ్.. ఎమ్మెల్యే

ఇక్కడ బిల్డప్ బాబాయి ఉన్నాడు. మీ శాసనసభ్యుడు అదీప్ రాజు. ఆయన ఎక్కడ భూమి ఉన్నా వాలిపోతాడు. రాత్రికి చెరువు ఉంటుంది, తెల్లారేసరికి పట్టా అయిపోతుంది. సెంటు స్థలాల పేరుతో పెద్దఎత్తున అవినీతికి పాల్పడ్డారు. కొండలను కూడా వదిలిపెట్టడం లేదు. పేదవాడిలా బిల్డప్ ఇస్తాడు. బండారు పెద్దపెద్ద ప్రాజెక్టులు తీసుకువస్తే.. మీ ఎమ్మెల్యే ట్రాన్స్ ఫార్మర్ కు రిబ్బన్ కట్ చేస్తాడు. అందుకే టీడీపీ-జనసేన అభ్యర్థిని గెలిపిస్తే ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటాం. పంచగ్రామాల సమస్య పరిష్కరిస్తాం, తాడి గ్రామంలో నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తాం. మెరుగైన ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇచ్చి ఆదుకుంటాం. టిడ్కో ఇళ్లు పూర్తిచేస్తాం. సబ్బవరం నుంచి షీలా నగర్ వరకు 6లేన్ల రోడ్ వేస్తాం. పెట్రో యూనివర్సిటీ, స్కిల్ డెవలప్ మెంట్ యూనివర్సిటీలు ఏర్పాటుచేస్తాం. అవసరమైన మేరకు పట్టాలు కూడా ఇస్తాం. ఈ ప్రాంతంలో ఉడాకు సంబంధించిన భూములు ఉన్నాయి. కొంతమంది నివాసం ఉంటున్నారు. మంగళగిరిలో కూడా కొండపోరంబోకు, అటవీ భూములు, ఎండోమెంట్,ఇరిగేషన్ భూముల్లో దశాబ్దాల పాటు నివాసం ఉంటున్నారు. వీటన్నింటి విషయంలో విధివిధానాలు రూపొందించి, రెగ్యులరైజ్ చేసి, పట్టాలు అందించే బాధ్యత టీడీపీ తీసుకుంటుంది. గతంలో కూడా ఇది మేం చేశాం. సింహాచలం భూముల విషయంలో కూడా బట్టలు పెట్టి మరీ పట్టాలు అందజేశాం. ఆ విధానం మళ్లీ తీసుకువస్తాం. టీడీపీ-జనసేన కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి ప్రజాప్రభుత్వం ఏర్పాటుకు కృషిచేయాలని లోకేష్ పిలుపు ఇచ్చారు.









# జగన్ పాలనలో ఇది 'విషాద'పట్నం





- నాడు జాబ్ క్యాపిటల్.. నేడు గంజాయి క్యాపిటల్
- రుషికొండప్యాలెస్‌ను ప్రజలకు అంకితం చేస్తాం
- భీమిలి పరువు తీసిన అవంతి
- రాజధాని ముసుగులో దోపిడీ
- భీమిలి శంఖారావం సభలో లోకేష్

భీమిలి: టీడీపీ హయాంలో ఏపీకి ఆర్థిక రాజధానిగా ఉన్న విశాఖపట్నం, నేడు వైసీపీ మూకల అరాచక, విధ్వంసకర, దోపిడీ పాలనలో విషాదపట్నంగా మారిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. సిటీ ఆఫ్ డెస్టినీగా విశాఖను తీర్చిదిద్దింది తెలుగుదేశం పార్టీ. చంద్రబాబు హయాంలో విశాఖ పట్నం జాబ్ కేపిటల్ ఆఫ్ ఇండియా అయితే జగన్ గంజాయి కేపిటల్ గా విశాఖను మార్చారని లోకేష్ విమర్శించారు. భీమిలిలో శనివారం జరిగిన శంఖారావం సభలో లోకేష్ మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో మోస్ట్ హ్యాపెనింగ్ సిటీగా విశాఖ ఉంటే, జగన్ హయాంలో విషాద పట్టణంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాబు హయాంలో రోజుకో కంపెనీ, ఐటీ పరిశ్రమలు, అదానీ డేటా సెంటర్, కాండ్యుయంట్, మెడికల్ డివైసెస్ మానుఫ్యాక్చరింగ్ చేసే ఏఎం టీజెడ్ తీసుకువస్తే.. జగన్ రెడ్డి హయాంలో భూకబ్జాలు, కిడ్నాప్ లు, దోపిడీలు, చెరువుల ఆక్రమణలు జరుగుతున్నాయి. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించాలని జగన్ చూస్తున్నారు. భూములు కొట్టేయడానికి చూస్తున్నారు. టీడీపీ-జనసేన ప్రభుత్వంలో రాష్ట్రమే విశాఖ ఉక్కును కొనుగోలు చేస్తుందని లోకేష్ చెప్పారు

## రాజధాని పేరుతో భూముల కబ్జా

జగన్ పాదయాత్రలో జిల్లాకు 50 హామీలు ఇచ్చారు. విశాఖ రైల్వే జోన్ పూర్తిచేస్తామన్నారు, విశాఖ మెట్రో పూర్తిచేయలేదు. మూత పడిన షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తామని మోసం చేశారు. 8 లక్షల ఎకరాలకు నీరు అందిస్తామన్నారు.. చేయలేదు. ఐటీ పరిశ్రమలు తీసుకువచ్చి ఐటీ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మన కోడిగుడ్డు మంత్రి దెబ్బకు ఉన్న పరిశ్రమలే పారిపోతున్నాయి. రాజధాని తీసుకువస్తామని చెప్పి భూములు కబ్జా చేస్తున్నారు. దసపల్లా, హయగ్రీవ, లులూ భూములు, ఎక్స్ సర్వీస్‌మెన్ భూములు, ఫ్రీడమ్ ఫైటర్స్ భూములు కొట్టేస్తున్నారు. టీడీఆర్ బాండ్ల పేరుతో పెద్దఎత్తున కుంభకోణానికి పాల్పడుతున్నారు. రుషికొండకు గుండు కొట్టి రూ.500 కోట్లతో ప్యాలెస్ లు కట్టుకున్నారు. రుషికొండలో కట్టిన ప్యాలెస్ ను ప్రజలకు అంకితం చేస్తాం. ఒక్క వ్యక్తికి అంత పెద్ద ప్యాలెస్ ఎందుకు అని లోకేష్ ప్రశ్నించారు.

## మొత్తం దోచేస్తున్నారు

విశాఖలో ఏ-2 విజయసాయిరెడ్డి అంతా నాశనం చేశారు. వైవీ సుబ్బారెడ్డి, ఆయన కుమారుడు విక్రాంత్ రెడ్డి పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతున్నారు. విశాఖ మన్యంలో లాటరైట్ పేరుతో బాక్సైట్ పెద్దఎత్తున దోచేస్తున్నారు. జీవీఎంసీ నుంచి ప్రతి రూపాయి ఈ ప్రభుత్వం దోచేస్తోంది. విపరీతంగా పన్నులు పెంచారు. ఒక్క రోడ్డు కూడా వేయలేదు. ఆంధ్రా యూనివర్సిటీలో 1500 పీహెచ్‌డీ పోస్టులు కూడా అమ్ముకున్నారు. రూ.200 కోట్ల యూజీసీ గ్రాంట్లు కూడా కొట్టేశారని లోకేష్ విమర్శించారు.

## ఇంట్లో సీమంతం ఉన్నా..

అనాడు హుద్ హుద్ తుఫాన్ వచ్చినప్పుడు సొంత కుటుంబ సభ్యులను కాదని, విశాఖ ప్రజలే నా కుటుంబ సభ్యులని.. చంద్రబాబు ఇక్కడకు చేరారు. ఆనాడు మా ఇంట్లో సీమంతం జరుగుతున్నా పది నిమిషాలు ఉండి ఇక్కడకు వచ్చారు. ఏడు రోజులు ఇక్కడే ఉండి అన్నీ చూసుకున్నారు. పాలు కావాలంటే అందించారు, నీళ్లు కావాలంటే అందించారు. యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. కరెంట్ కూడా వెంటనే ఇచ్చారు. ఆనాడు ప్రధాని మోదీ కూడా వచ్చారు. ఎక్కడైనా తుఫాన్లు వచ్చినప్పుడు ప్రజలు బాధపడతారని.. అదే విశాఖలో చంద్రబాబును చూసి చేతులు ఊపుతున్నారేంటి అని మోదీ ఆశ్చర్యపోయారు. చంద్రబాబు పట్టుదలతో, ప్రేమతో మీకు సేవ చేశారు. 2019 ఎన్నికల్లో విశాఖ ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించారు. అది మేం గుర్తుపెట్టుకుంటామని లోకేష్ అన్నారు.

సొంత పార్టీ ఎంపీనే కిడ్నాప్ చేస్తే మన పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలి. 2014లో కడప రాజకీయాలు విశాఖలో రాకుండా వైసీపీని ఇక్కడ చిత్తుచిత్తుగా ఓడించారు. వారికి అవకాశం ఇస్తే ప్రజలు బతికే పరిస్థితి ఉండదు. అసలు ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం జగన్. మూడు రాజధానులు పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారు. 500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నారు తప్పితే ఒక్క పరిశ్రమ, ఉద్యోగం తీసుకురాలేదని లోకేష్ దుయ్యబట్టారు.

## హైదరాబాద్‌కు దీటుగా విశాఖ

హైదరాబాద్ కు దీటుగా విశాఖను అభివృద్ధి చేసే బాధ్యత వ్యక్తిగతంగా నేను తీసుకుంటా. గ్రేటర్ విశాఖ పట్టణంలో పాదయాత్ర చేస్తున్న సమయంలో ప్రజలు పడుతున్న కష్టాలు చూశా. ప్రత్యేకంగా ఫ్రైట్ కారిడార్ ఏర్పాటుచేస్తాం. మేజర్ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్లు వేస్తాం, అండర్ బ్రిడ్జిలు ఏర్పాటుచేసి ట్రాఫిక్ సమస్యను నివారిస్తాం. విశాఖను ఆర్థిక రాజధానిగా, ఐటీ హబ్ గా, మెడికల్ డివైజెస్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ గా చేస్తాం. నేను ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు పలు ఐటి కంపెనీలను తీసుకువచ్చా. లక్ష ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు నేను తీసుకువస్తే.. వైసిపి నేతలు డబ్బుల కోసం ఆ పరిశ్రమలను ముందుకు వెళ్లనీయ లేదు. మా ప్రభుత్వం మళ్లీ వచ్చాక పరిశ్రమలు తీసుకువచ్చి ఉత్తరాంధ్ర రూపురేఖలు మారుస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేసా

భీమిలితో నాకు అనుబంధం ఉంది. 2019లో నన్ను భీమిలి నుంచి పోటీచేయాలని చంద్రబాబు సూచించారు. ఎప్పుడూ గెలవని మంగళగిరి నుంచి పోటీచేస్తానని చెప్పా. స్వల్ప మెజార్టీతో ఓడిపోయాను. ఇక్కడ పోటీచేసి ఉంటే నేను ఎమ్మెల్యేగా, భరత్ ఎంపీ అయ్యేవాళ్లం. భీమిలిని నా గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేస్తా. టీడీపీ హయాంలో వెయ్యి కోట్లతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశాం. సీసీ రోడ్లు, ఎల్ఈడీ లైట్లు, ఇండోర్ స్టేడియం, బీటీ రోడ్లు, ఐటీ సంస్థల కోసం మిలీనియం టవర్స్, నిరుపేద కుటుంబాలకు టిడ్కో ఇళ్లు కట్టించాం. అయినా 2019లో పాలిచ్చే ఆవును కాదని.. తన్నే దున్నపోతును గెలిపించారని లోకేష్ అన్నారు.

## భీమిలి పరువు తీసిన అవంతి

అరగంట అవంతి మంత్రిగా పనిచేశారు. ఒక్క పరిశ్రమ తీసుకురాలేదు. మీ జీవితాల్లో ఏమైనా మార్పులు వచ్చాయా? ఆయన రాసలీలల ఫోన్ కాల్స్, ఏకంగా షర్ట్ తీసి వీడియోకాల్స్ మాత్రం చేశారు. భీమిలి పరువు తీశారు. అవమానించారు. ఎవరైనా మాది భీమిలి అంటే ఆ వీడియో మాకు కూడా వచ్చిందని చెప్పే పరిస్థితి. అవంతి శ్రీనివాస్ అభివృద్ధికి కేరాఫ్ గా ఉన్న భీమిలిని అవినీతికి కేరాఫ్ గా మార్చారు. వైకాపా నాయకులందరూ ఇక్కడకు వచ్చి అడ్డగోలుగా భూములు కాజేస్తున్నారు. అంగన్ వాడీ పోస్టులు, అవుట్ సోర్సింగ్ పోస్టులు, లైన్ మెన్ పోస్టులు కూడా అమ్ముకుంటున్నారు. చిట్టివలస జూట్ ఫ్యాక్టరీ నుంచి కూడా డబ్బులు తీసుకుని కార్మికులకు అన్యాయం చేశారు. మా అంచనా ప్రకారం భీమిలిలో 2500 కోట్ల రూపాయల విలువైన భూములు కాజేశారు. దీనివెనుక విజయసాయిరెడ్డి ఉన్నారు. రెండు నెలల్లో వారు కొట్టేసిన భూములు వెనక్కి తీసుకుని వాస్తవదారులకు అందజేస్తామని లోకేష్ స్పష్టం చేశారు.

## ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకుంటాం

అందుకే విశాఖప్రజలు టీడీపీ-జనసేన అభ్యర్థిని గెలిపించాలి. ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకుంటాం. తగరపువలసలో ఆర్టీసీ కాంప్లెక్స్, రైతు బజార్, తాగునీరు అందిస్తాం. భీమిలి మెయిన్ రోడ్డు ఎక్స్ టెన్షన్ చేస్తాం. ఇక్కడున్న రిజర్వాయర్ ను కూడా అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటాం. మత్స్యకారులకు అండగా నిలబడేందుకు రెండేళ్లలో జెట్టీ ఏర్పాటుచేస్తాం. మత్స్యకారులకు నిలిచిపోయిన సంక్షేమకార్యక్రమాలు అందిస్తాం. పంచగ్రామాల సమస్యను పరిష్కరిస్తాం. సింహాచలం భూములకు పట్టాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటాం. భీమిలి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతాం. లారీ యజమానులపై విపరీతంగా పన్నులు పెంచారు. మనం అధికారంలోకి వచ్చాక దేశంలోనే అతి తక్కువ పన్నులు ఉండేలా మేం చేస్తాం. ఆటోవాలాలకు ప్రత్యేక కార్పోరేషన్ తోపాటు ఆటో స్టాండ్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తాం. కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇచ్చి, ఇన్సూరెన్స్ భారం కూడా తగ్గించే బాధ్యత టీడీపీ-జనసేన ప్రభుత్వం తీసుకుంటుంది. రాబోయే ఎన్నికల్లో టీడీపీ-జనసేన ఆధ్వర్యంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యేలా ఇరుపార్టీల కేడర్ కలసికట్టుగా పనిచేయాలని లోకేష్ పిలుపు ఇచ్చారు.







# రుషికొండని మింగిన అనకొండ జగన్

విశాఖపట్నానికి తీర ప్రాంతం నుంచి రక్షణగోడలా నిలిచిన రుషికొండను, జగన్ అనే అవినీతి అనకొండ మింగేసింది. 9 నగరాల్లో 9 ప్యాలెస్లు ఉన్న పెత్తందారుడు జగన్ ప్రజాధనం రూ. 500 కోట్లతో రుషికొండకు గుండు కొట్టి కట్టిన మరో ప్యాలెస్ చూడండి. అవినీతి అనకొండా! నువ్వు మింగిన కొండలు, వేల కోట్లు కక్కిస్తాం.

*-నారా లోకేష్,*
*టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి*



## భీమిలి శంఖారావం దృశ్యాలు

















చైతన్యరథం



కోటి మట్టి శివలింగాలతో జరిగే కోటి పార్థివలింగ మహారుద్రాభిషేకం కార్యక్రమానికి హాజరు కావాలంటూ టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని పార్టీ సీనియర్ నేత జ్యోతుల నెహ్రూ ఆహ్వానించారు. జగ్గంపేట నియోజకవర్గం లోని ఇర్రిపాకలో ఈ నెల 26 తేదీ నుంచి మార్చి 7 వతేదీ వరకు 11 రోజుల పాటు ఈ కార్యక్రమం జరగనుంది. దీని కోసం మట్టితో కోటి శివలింగాలను సిద్ధం చేస్తున్నారు. ఉండవల్లి నివాసంలో చంద్రబాబునాయుడుని శనివారం కలిసిన జ్యోతుల నెహ్రూ కార్యక్రమాన్ని వివరించి ఆహ్వానం అందించారు.

### నేడు సింహాచలం అప్పన్నస్వామిని దర్శించుకోనున్న యువనేత లోకేష్

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదివారం సింహాచలం అప్పన్నస్వామిని దర్శించుకోనున్నారు. ఆదివారం ఉదయం 7గంటలకు విశాఖ గాదిరాజుప్యాలెస్ వద్ద క్యాంప్ సైట్ నుంచి లోకేష్ బయలు దేరి సింహాచలం వెళతారు. సింహాచలంలో శ్రీవరాహా లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని పూజల్లో పాల్గొంటారు. అప్పన్నస్వామి దర్శనం అనంతరం విశాఖ తూర్పు నియోజకవర్గం శంఖారావం సభలో పాల్గొంటారు. ఈనెల 20వతేదీ సాయంత్రం పాయకరావుపేటలో ఉత్తరాంధ్ర శంఖారావం కార్యక్రమం పూర్తవుతుంది.

### పర్చూరు రా.. కదలిరా.. సభ దృశ్యాలు









# ఒత్తిడిలో రాటుదేలుతున్న లోకేష్

**- విశాఖ పార్లమెంటు టీడీపీ ఇన్‌చార్జి భరత్**



భీమిలి: జగన్ ప్రభుత్వంలాంటి అరాచక ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదని విశాఖ పార్లమెంటు టీడీపీ ఇన్‌చార్జి ఎం భరత్ అన్నారు. భీమిలి నియోజకవర్గం తగరపువలసలో శనివారం జరిగిన శంఖారావం సభలో భరత్ మాట్లాడుతూ బతుకు, బతకనివ్వండి అన్నది చంద్రబాబు సిద్ధాంతం అన్నారు. నాటి లోకేష్ కు, నేటి లోకేష్ కు ఎంతో తేడా కన్పిస్తోంది. వైసీపీ ఎంత ఒత్తిడి చేస్తే లోకేష్ అంత బలమైన నాయకుడిగా తయారవుతున్నారు. భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచు కోట లాంటిది. నియోజకవర్గ పరిధిలో 9 వార్డులకు పోటీచేస్తే 5 గెలిచాం. ఈ నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు బలంగా ఉన్నారు. టీడీపీ సైన్యాన్ని ఎన్నికల యుద్ధానికి సిద్ధం చేసేందుకు యువనేత లోకేష్ శంఖారావం కార్యక్రమాన్ని ప్రారంభించారు. పనిచేసే కార్య కర్తలకు తెలుగు దేశం పార్టీలో ఎప్పు డూ గుర్తింపు ఉంటుంది. కార్యకర్తల్లో లోకేష్ ధైర్యాన్ని నింపారు. ఎదురుగాలిలో సైతం 2019లో విశాఖ పరిధిలో నాలుగు నియోజకవర్గాల్లో టీడీపీ గెలిచింది, ఈసారి ఏడు నియోజకవర్గాల్లో విజయం సాధించేందుకు కార్యకర్తలంతా కృషిచేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా 135 నియోజకవర్గాల్లో టీడీపీ గెలుస్తుందని సర్వేలు చెబుతున్నాయి. అయితే మనం దొంగలతో పోరాడు తున్నం దున కార్యకర్తలు, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు.

# శంఖారావం సభలతో సైకోల గుండెల్లో రైళ్లు

**- భీమిలి టీడీపీ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు**



భీమిలి: రాష్ట్రంలో అరాచక పాలనను అంత మొందించడానికి కుప్పంలో యువనేత లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభించి 3132 కి.మీ.లు నడిచి ప్రజల్లో చైతన్యం కలిగించారని భీమిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు అన్నారు. భీమిలి నియోజకవర్గం తగరపువలసలో శనివారం జరిగిన శంఖారావం సభలో రాజబాబు మాట్లాడుతూ యువనేత శంఖారావం సభలతో సైకోల గుండెల్లో రైళ్లు పరుగెత్తు తున్నాయన్నారు. జగన్ చేస్తున్న లిక్కర్, శ్యాండ్, మైనింగ్ స్కామ్‌లుఎండగడుతున్నారని టీడీపీ అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారు. అయితే చివరకు న్యాయం గెలిచి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వచ్చారు. రాబోయే రోజుల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే యువతకు ఉద్యోగాలతోపాటు అన్ని వర్గాలకు మెరుగైన సంక్షేమ పథకాలను అమలుచేస్తారు. బాబు సూపర్ సిక్స్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది. మూడు సంవత్సరాల మంత్రిగా ఉన్న అవంతి శ్రీనివాస్ అభివృద్ధి చేయలేదు కానీ, శిలాఫలకాలు వేయడంలో మాత్రం రికార్డు సృష్టించారు. జూట్ మిల్ యాజమాన్యంతో కుమ్మక్కయి దానిని మూసి వేయించి 600 మంది కార్మికులను రోడ్డునపడేలా చేశారు. నియోజకవర్గ పరిధిలో జూనియర్ కాలేజి పూర్తిచేయలేదు, స్కూలులో ఉన్న రెండు రూముల్లో కాలేజీని తాత్కాలికంగా నడుపు తున్నారు. భీమిలి పరిధిలో రైతులకు కోల్డ్ స్టోరేజి ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది. తీరప్రాంతంలో మత్స్యకారులు అధికంగా ఉన్నా ఇప్పటి వరకు జెట్టీ ఏర్పాటు చేయలేదు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జెట్టీ ఏర్పాటుచేసి ఆదుకోవాలి. పరిశ్రమలు రప్పించి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలి. స్థానికేతరుడైన వ్యాపారిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవడం వల్లే భీమిలి ప్రజలు కష్టాల పాలవుతున్నారన్నారు.

# వైసీపీ నేతలకు భూములపైనే ప్రేమ

**- భీమిలి జనసేన సమన్వయకర్త పంచకర్ల సందీప్**



భీమిలి: వైసీపీ నేతలకు భీమిలిలో ఉన్న భూములపై మాత్రమే ప్రేమ అని, టీడీపీ-జనసేన నాయకులకు మాత్రం ప్రజలపై ప్రేమ అని భీమిలి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త పంచకర్ల సందీప్ అన్నారు. భీమిలి నియోజకవర్గం తగరపువలసలో శనివారం జరిగిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చాక మహిళలపై అఘాయిత్యాలు 43 శాతం పెరిగాయన్నారు. మహిళలతో రాఖీ కట్టించుకున్నానని నాపై కేసు పెట్టారు. 2019కి ముందు నాపై ఒక్క కేసు కూడా లేదు, వైసిపి వచ్చాక హత్యాయత్నం కేసుతో సహా 18 కేసులు బనాయించారు. జగన్మోహన్ రెడ్డి చేసింది మోసపు యాత్ర. భీమిలిలో జెట్టీ కడతానని ఆనందపురం జంక్షన్‌లో ఇచ్చిన హామీని జగన్ విస్మరించారు. అల్లూరి సీతారామరాజు పుట్టిన ప్రాంతమిది. ఇక్కడ కనీసం బ్రిడ్జి కూడా కట్టలేదు. ఏమీ చేయకుండా 99శాతం హామీలు నెరవేర్చానని చెప్పిన వాడిని మోసగాడు అనక ఏమనాలి? ఇక్కడి ప్రజలు కనీస మౌలిక సదుపాయాలు కోరుతున్నారు, సింహాచలం ఎస్సీ కాలనీలో తాగేందుకు మంచినీళ్లు ఇవ్వాలని అడుగుతున్నారు. జగన్ పాలనలో యువకుల శ్రమను దోపిడీ చేస్తున్నారు. కనీస వేతనాలచట్టం కింద అన్‌స్కిల్డ్‌కు కూడా 14,800 జీతంగా ఇవ్వాల్సి ఉంది. వాలంటీర్లను సైనికులు అంటూ వారి శ్రమశక్తిని దోపిడీ చేస్తున్నారు. రాష్ట్రంలో వైసీపీ ఎమ్మెల్యేల రూపంలో 151 మంది భూబకాసురులు తయారయ్యారు. చంద్రబాబు, పవన్, లోకేష్ నాయకత్వంలో జనసేన-టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలి. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఇరుపార్టీల కేడర్ కలసికట్టుగా ముం దుకు సాగాలని సందీప్ పిలుపు ఇచ్చారు.

చైతన్యరథం

# గిరిజన తాండాలకు రోడ్డుసౌకర్యం కల్పిస్తాం!

- అత్యవసర సేవలకోసం ఫీడర్ అంబులెన్స్‌లు ఏర్పాటుచేస్తాం
- గిరిజన గ్రామాల ప్రజలకు యువనేత లోకేష్ భరోసా

ఎస్.కోట: తమ గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీ లేకపోవడంతో అనారోగ్యం సంభవించినపుడు ప్రజల ప్రాణాలు గాలిలో దీపంలా మారుతున్నాయని విజయనగరం జిల్లా ఎస్.కోట నియోజకవర్గం మూలబొడ్డవరం, చిట్టం పాదు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఎస్.కోట శంఖారావం సభకు ముందు యువనేతను ఆ గ్రామాల ప్రజలు కలుసుకొని తమ సమస్యలను విన్నవిం చారు. మా గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీ లేదు. కొండపైకి వాహనాలు వెళ్లలేవు. రోడ్డు మంజూరు చేస్తామని వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం పలుమార్లు ప్రకటించినా ఎటువంటి చొరవ చూపలేదన్నారు. ఇటీవల సంభవించిన ఘటనను వారు వివరి స్తూ... ఇటీవల మా గ్రామానికి చెందిన 23 ఏళ్ల గంగమ్మ కిడ్నీ వ్యాధితో బాధపడుండగా, ఆమె 6 సంవత్సరాల వయస్సు గల కొడుకు అనారోగ్యం పాలయ్యాడు. స్థానిక వైద్యులు విశాఖ కెజిహెచ్ కి రిఫర్ చేశారు. అతి కష్టమ్మీద బాలుడ్ని కెజిహెచ్ కి తీసుకెళ్లగా, ఆసుపత్రిలో అనారోగ్యంతో మరణించాడు. గంగమ్మ కూడా ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతదేహాలను తీసుకెళ్లేందుకు అంబులెన్స్ పంపకపోవ డంతో గంగమ్మ భర్త ఆటోను అద్దెకు తీసుకున్నాడు. ఆటో డ్రైవర్ ఎస్.కోట వరకు వచ్చి అక్కడి మృతదేహాలను దించి వెళ్లిపోయాడు. తర్వాత ఆమె భర్త స్నేహితుడి సహాయంతో మృతదేహాన్ని బైక్‌పై మోళబొద్దారం రైల్వేస్టేషన్ వరకు 7కిలోమీటర్లు మోసుకెళ్లారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం లేదు. అవకాశం లేకపోవడంతో గ్రామస్థుల సహకారంతో మృతదేహాలను డోలీపై గ్రామానికి తీసుకెళ్లాల్సి వచ్చిందని వాపోయారు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని మూలబొడ్డవరం, చిట్టంపాడు గ్రామస్తులు యువనేతను కోరారు. యువనేత లోకేష్ స్పందిస్తూ... రాష్ట్రంలో పేదలపై కనీసం మానవత్వంలేని ప్రభుత్వం అధికారంలోకి ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలో వచ్చాక ప్రతి గిరిజన తండాకు రోడ్డునిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం, అప్పటివరకు ఫీడర్ అంబులెన్స్ లను అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు.















# శృంగవరపుకోటలో యువనేతకు వినతుల వెల్లువ






ఎస్.కోట: శృంగవరపుకోట నియోజకవర్గంలో వివిధ వర్గాల ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. శంఖారావం సభకు ముందు వారు వినతిపత్రాలు సమర్పించారు. కల్లుగీత కార్మికులను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని, టీడీపీ-జనసేన అధికారంలోకి వస్తే ఆదరణ పథకం కింద సైకిల్ తో పాటు రూ.10వేలు ఆర్థిక సాయం అందించాలని ఏపీ కల్లుగీత కార్మిక సంఘం ప్రతినిధులు కోరారు. బ్యాంకు లింకేజీ లేకుండా 90శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేయాలని, తెలంగాణలో మాదిరిగా నీరాకేఫ్ లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కమ్యూనిటీ భవనాల నిర్మాణంతో పాటు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే కల్లుగీత కార్మికులకు వైన్ షాపుల్లో 25 శాతం వాటా కల్పిస్తామనే హామీ పట్ల యువనేతకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ బాల, బాలికల వసతి గృహాలు అధ్వానంగా ఉన్నాయని, నూతన వసతి గృహాలు నిర్మించాలని నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ నేతలు కోరారు. కొత్తవలసలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జామిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు బడిబస్సు సౌకర్యం కల్పించాలన్నారు. మహిళా పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వంలో గ్రామ రెవెన్యూ సహాయకులు అనేక కష్టాలు పడుతున్నారని, జీతాలు పెంచకపోగా డీఏలు కూడా ఇవ్వడం లేదని వీఆర్ఏ ప్రతినిధుల సంఘం లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఏలకు ప్రమోషన్లు రాక ఇబ్బంది పడుతున్నారని తమరు అధికారంలోకి వస్తే ప్రమోషన్ కోటాను 70శాతానికి పెంచాలని విజ్ఞప్తి చేశారు. జీవో 104 ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో మాదిరిగా వీఆర్ఏలకు విద్యార్హతల ఆధారంగా పే స్కేల్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని సమస్యలను విన్న యువనేత రాబోయే టీడీపీ-జనసేన ప్రభుత్వంలో అన్ని విధాల అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో "బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ" కార్యక్రమంలో ఉత్తమ పనితీరు కనబర్చిన 50 మందికి లోకేష్ చేతుల మీదుగా "ప్రతిభా పురస్కారాలు" అందజేశారు. టీడీపీ ప్రభుత్వం అమలుచేయనున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లిన టీడీపీ శ్రేణులను లోకేష్ అభినందించారు.







# 25 ఎకరాల భూమిని కబ్జా చేసిన ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి గ్యాంగ్

## న్యాయం చేయాలని వేడుకుంటే జగన్ స్టిక్కర్ అతికించి పంపేశారు

## యువనేత లోకేష్ ఎదుట బాధితుల గగ్గోలు



ఎస్.కోట: శంఖారావం సభకి వచ్చిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి వినతిపత్రం అందిస్తున్న ఈ వ్యక్తిపేరు శృంగవరపుకోట నియోజకవర్గానికి చెందిన సుంకర పైడన్న. ఆయన జేబులో సెల్ ఫోన్‌కి జగనే మా నమ్మకం స్టిక్కర్ అతికించి ఉంది చూడండి.. కానీ పైడన్నకి జగన్ గ్యాంగ్ నమ్మక ద్రోహం చేసింది. కోట్ల విలువైన 25 ఎకరాల భూమిని కబ్జా చేసి, సెల్ ఫోన్ కి జగనే మా నమ్మకం అంటూ స్టిక్కరేసి పంపేసింది ఎస్ కోట వైకాపా ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గ్యాంగ్. చివరికి బాధితుడైన సుంకర పైడన్న శనివారం యువనేత నారా లోకేష్ వద్దకు వచ్చి తమగోడు విన్పించుకున్నారు. ఎస్.కోట నియోజకవర్గం కొత్తవలస నియోజకవర్గంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సహకారంతో ఆయన బంధువులు యథేచ్ఛగా భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారని బాధితుడు పైడన్న వాపోయారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... కొత్తవలస పంచాయతీ పరిధిలోని అర్జన్నపాలెంలో సర్వే నంబర్లు 134, 135-2, 137-2, 138-2లో దంతులూరి సూర్యనారాయణ గజపతి రాజుకు చెందిన 25 ఎకరాల 91 సెంట్ల భూమిని బోదుల స్వామి నాయుడుకు కౌలుకు ఇచ్చారు. అయితే సూర్యనారాయణ చనిపోయిన తర్వాత ఆయన వారసులు ముద్దరాజు వెంకటరాజు, తాక్ష్య రవిరాజు.. సుంకర పైడన్నలకు భూమిని విక్రయించారు. ఈ అమ్మకం వ్యవహారం ఉండగానే, కౌలుదారు బోదుల స్వామి నాయుడు ఆ భూమిని తమ పేరు మీద అక్రమంగా రిజిష్టర్ చేయించుకుని తన కుమారులైన అప్పలనాయుడు, విశ్వనాథం, వెంకటరావు, సత్యనారాయణ, సోమినాయుడులకు బదిలీ చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస్‌కి తోటి అల్లుడైన బోదల విశ్వనాథం, ఐదుగురు అన్నదమ్ములు ఎమ్మెల్యే సహకారంతో అసలు పట్టా భూమి 25 ఎకరాల 91 సెంట్లు మాత్రమేకాగా, 50 ఎకరాల 67 సెంట్లకు నకిలీ పత్రాలు సృష్టించారు. ఆ భూమిని తమ పేరిట రెండుసార్లు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇందుకు గాను ఎమ్మెల్యేకు 25 సెంట్ల భూమిని బహుమతిగా అందజేశారు. పత్రాలన్నీ తమ ఆస్తిగా ఉన్నా, భూమి తమదేనని ఎమ్మెల్యే మనుషులు బుకాయిస్తున్నారని భూమి వాస్తవదారు దంతులూరి సూర్యనారాయణ కుమారులు, కొనుగోలుదారుడు సుంకర పైడన్న యువనేత లోకేష్ కు తెలిపారు. లోకేష్ స్పందిస్తూ రాష్ట్రంలో వైసిపి నేతలు భూకబ్జాదారులుగా మారిపోయారు, టిడిపి-జనసేన ప్రభుత్వం వచ్చాక వైసిపి నేతల భూఆక్రమణలపై సిట్ వేసి, ఆక్రమించిన భూములను సొంతదారులకు అప్పగిస్తామని తెలిపారు. ఆక్రమిత భూముల్లో ప్రభుత్వ భూములు ఉంటే ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగిస్తామని చెప్పారు.

చైతన్యరథం

# ఎన్టీఆర్ బాటలో లోకేష్



## - ఎస్.కోట టీడీపీ ఇన్‌చార్జి కోళ్ల లలితకుమారి

ఎస్.కోట: దివంగత ఎన్టీఆర్ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని భావించి తెలుగువారి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారు.. ఆ మహనీయుని బాటలో ఈ రోజు శంఖారావంతో యువనేత లోకేష్ ప్రజల ముందుకు వచ్చారని టీడీపీ ఎస్. కోట నియోజకవర్గ ఇన్‌చార్జి కోళ్ల లలితకుమారి అన్నారు. ఎస్. కోటలో శనివారం జరిగిన శంఖారావం సభలో ఆమె మాట్లాడుతూ తాతకు తగ్గ మనవడుగా, తండ్రికి తగ్గ కొడుకుగా యువనేత లోకేష్ ప్రజల్లోకి వెళ్లి 226 రోజులు ఎండనకా, వాననకా యువగళం పాదయాత్ర చేశారన్నారు. తెలుగుదేశం కార్యకర్తలకు భరోసా ఇస్తూ సంక్షేమనిధిని ఏర్పాటుచేసి, రూ. వంద కోట్లు వెచ్చించారు. యువత భవిష్యత్ కోసం, యువ తకు ఉద్యోగ, ఉపాధి కోసం యువగళం పాదయాత్ర చేశారు. ఈ రాష్ట్రంలో ఒక రాక్షసుడు పాలిస్తున్నాడు. ఒక్క అవకాశం పేరుతో అందరం మోసపోయాం. చంద్రబాబు నాయుడిని రాజకీయకక్షతో తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారు. ఈ అరాచక ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పి, చంద్రబాబును తిరిగి ముఖ్య మంత్రిని చేసుకుందాం. ఎన్టీఆర్ టీడీపీని ఏర్పాటు చేసినప్పుడు మా తాత కోళ్ల అప్పలనాయుడు ఈ నియోజకవర్గంలో వెన్నంటి ఉన్నారు, ఆయన స్ఫూర్తితో మేం తెలుగుదేశం పార్టీలో ఉంటూ ప్రజలకు సేవలందిస్తున్నాం. తెలుగుదేశం పార్టీకి కంచుకోట లాంటి శృంగవరపు కోటలో ఈసారి పసుపుజెండా ఎగరడం ఖాయం. అయిదేళ్లుగా రాష్ట్రంతో పాటు ఎస్.కోట నియోజకవర్గం లోనూ అభివృద్ధి కుంటుపడింది. ఇక్కడ ఎమ్మెల్యే ఇష్టారాజ్యంగా దోపిడీకి పాల్పడుతు న్నారు, రెండు చెరువులు కూడా కబ్జాచేశారు. గత ఎన్నికల్లో ఫ్యాన్ కు ఓటువేసి ప్రజలు పెద్ద తప్పుచేశారు, మరోమారు అరాచకులకు అవకాశమీయ వద్దు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్.కోటను విశాఖ జిల్లాలో చేర్చాలి. జనసేన-టీడీపీ కార్యకర్తలు ఐకమత్యంగా పనిచేసి రాష్ట్రంలో తిరిగి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేందుకు కృషిచేయాలని లలితకుమారి పిలుపు ఇచ్చారు.

## జగన్‌ను ఇంటికి పంపే సమయం వచ్చింది

### - ఎస్.కోట జనసేన సమన్వయకర్త సత్యనారాయణ



ఎస్.కోట: విధ్వంసక పాలనలో దెబ్బతిన్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు జనసేన-టీడీపీ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని ఎస్. కోట నియోజకవర్గ జనసేన సమన్వయకర్త సత్యనారాయణ అన్నారు. విజయనగరం జిల్లా ఎస్ కోటలో శనివారం జరిగిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ ఇందుకోసం ఇరుపార్టీల కార్యకర్తలు కలిసికట్టుగా కృషిచేయాలన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక కల్తీ మద్యం దెబ్బకు ప్రతిరోజూ వేలాదిమంది ఆసుపత్రుల పాలవుతున్నారు. జగన్ తన స్వార్థం కోసం ప్రజల ప్రాణాలను ఫణంగా పెడుతున్నారు. లక్షలకోట్ల ప్రజల ఆస్తులను కొల్లగొట్టి అన్నివర్గాలను ఇబ్బంది పెడుతున్న జగన్‌ను ఇంటికి పంపాల్సిన సమయం ఆసన్నమైంది. రాష్ట్రాభివృద్ధికోసం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజలంతా ఏకతాటిపైకి రావాలని పిలుపు ఇచ్చారు.























# సైకోను తరిమికొట్టాలి

## - పెందుర్తి టీడీపీ ఇన్‌ఛార్జి బండారు సత్యనారాయణమూర్తి

పెందుర్తి: రామరాజ్యాన్ని స్థాపించేందుకు 1982లో అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారు.. ఆ తర్వాత చంద్రబాబు తెలుగువారి ఖ్యాతిని ప్రపంచం నలుమూలల తీసుకెళ్తే, లోకేష్ చిన్నవయసులోనే ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకున్నారని పెందుర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. పెందుర్తి నియోజకవర్గం వేపగుంటలో శనివారం జరిగిన శంఖారావం సభలో ఆయన మాట్లాడుతూ 3132 కి.మీ.ల పాదయాత్ర చేసి అయిదేళ్ల రాక్షస పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న నవతరం నాయకుడు నారా లోకేష్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో పులివెందుల నుంచే టీడీపీ-జనసేన సత్తా చాటబోతున్నాం. 2019లో ఒక్కఛాన్స్ పేరుతో ప్రజలను మోసగించి, అధికారంలోకి వచ్చిన సైకో జగన్‌ను తరిమికొట్టా ల్సిన సమయం ఆసన్నమైంది. పెందుర్తి నియోజక వర్గంలో పంచగ్రామాల సమస్యను పరిష్కరించ కుండా 18వేల కుటుంబాలను ఇబ్బందుల పాల్జేస్తున్న దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి. ల్యాండ్ పూలింగ్ కు సంబంధించిన 150 ఎకరాల రైతులకు మన ప్రభుత్వం వచ్చాక న్యాయం చేయాలి. గత ప్రభుత్వంలో పెట్రోలియం వర్సిటీని మంజూరు చేయిస్తే, ఈ ప్రభుత్వం వచ్చాక పనులు కొంచెం కూడా ముందుకు కదల్లేదు. ఆనందపురం రోడ్డును రూ. 2,750 కోట్లతో మన హయాంలో అభివృద్ధి చేశాం. విశాఖపట్నం శ్రీరాంపురానికి మరో లైన్ వేయాలని ప్రతిపాదించాం, ఆ రోడ్డుకు ప్రస్తుత ప్రభుత్వంలో అతీగతిలేదు. నియోజక వర్గంలో గ్రావెల్ అక్రమ తవ్వకం, భూదోపిడీలు, చెరువుల ఆక్రమణ యథేచ్ఛగా కొనసాగుతోంది. మరోసారి వైసీపీ ప్రభుత్వం వస్తే రాష్ట్రంలో కొండలన్నీ మాయమైపోతాయి. ఇప్పటికే రుషి కొండలాంటి చారిత్రాత్మక కొండలకు బోడిగుండు కొట్టించారు. 2014-19 నడుమ పెందుర్తి నియోజకవర్గాన్ని రూ. 4,800 కోట్లతో అభివృద్ధి చేశాం. మళ్లీ చంద్రబాబు నేతృత్వంలో రామరాజ్యం స్థాపనకు టీడీపీ-జనసేన కార్యకర్తలు కృషిచేయాలని బండారు పిలుపు ఇచ్చారు.









# యోధుడిలా పాదయాత్ర చేసిన లోకేష్

## - పెందుర్తి జనసేన సమన్వయకర్త పంచకర్ల రమేష్



పెందుర్తి: గతంలో ఎందరో పాదయాత్ర చేశారు, యువనేత నారా లోకేష్ మాత్రం అడుగడుగునా అడ్డంకుల నడుమ యోధుడిలా పాదయాత్ర చేశారని పెందుర్తి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త పంచకర్ల రమేష్ అన్నారు. పెందుర్తి నియోజకవర్గం వేపగుంటలో శనివారం జరిగిన శంఖారావం సభలో పంచకర్ల మాట్లాడుతూ చిన్నవయసులో ఎంతో పరిణితి చెందిన నేతలా విజృంభిస్తున్న లోకేష్, చంద్రబాబు, పవన్ నేతృత్వంలో రాష్ట్రాన్ని కాపాడుకుంటామన్నారు. పంచగ్రామాల సమస్య, టిడ్కో ఇళ్లు, ఉపాధి సమస్యలను మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిష్కరించాల్సి ఉంది. దోచుకోవడం, దాచుకోవడం తప్ప ఈ రాష్ట్రానికి జగన్ చేసిందేమీ లేదు. ల్యాండ్, శ్యాండ్, మైన్స్, వైన్ తో అడ్డగోలుగా దోపిడీకి పాల్పడ్డారు. అన్నివర్గాల ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలంటే జనసేన-టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని పంచకర్ల అన్నారు.







చేనేతల మహర్దశకు బృహత్తర కార్యక్రమం చేపట్టిన నారా లోకేష్‌కి అండగా భార్య బ్రాహ్మణి

# లోకేష్ మాట.. బ్రాహ్మణి బాట

నారా లోకేష్‌లో సగమే కాదు, ఆయన ఆశయసాధనలోనూ సగమయ్యారు భార్య నారా బ్రాహ్మణి. చేనేతకి చేయూత అందించాలనే నారా లోకేష్ ప్రణాళికలకు కార్యరూపం ఇవ్వడంతో తొలి అడుగు వేశారు బ్రాహ్మణి. చేనేతని దత్తత తీసుకుంటానన్న భర్త మాటని తన బాటగా చేసుకుని టాటా వారి సహకారంతో వీవర్‌శాల ప్రారంభించారు.

తన మంగళగిరి నియోజకవర్గంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలనేది టీడీపీ యువనేత నారా లోకేష్ లక్ష్యం. దీని కోసం ఎన్నో ప్రణాళికలు రూపొందించారు. చేనేతల సమస్యలపై అధ్యయనం చేయించారు. యువగళం పాదయాత్రలో చేనేతల కష్టాలు, కన్నీళ్లు చూసి మరింతగా చలించిపోయారు. చేనేత రంగాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటించి కొన్ని హామీలు ఇచ్చారు.

- *మగ్గం ఉంటే 200, మరమగ్గాలుంటే 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్*
- *ముడిసరుకు కొనుగోలుకు రాయితీలతోపాటు రుణాలు మంజూరు*
- *చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు*
- *చేనేతలు ఎక్కువున్న ప్రాంతాల్లో కామన్ వర్కింగ్ షెడ్ల నిర్మాణం*
- *ఆత్మహత్య చేసుకున్న చేనేతల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం*

**చేనేతకు పసుపు పచ్చని కళ..**
**ఆ రంగాన్ని దత్తత తీసుకుంటానన్న లోకేష్**
**బృహత్తర ప్రణాళికకు రంగం సిద్ధం**
**మంగళగిరి ప్రాజెక్టుకు ముందుకొచ్చిన టాటా తనేరా**
**పైలట్ ప్రాజెక్టుగా వీవర్‌శాల ఆరంభించిన బ్రాహ్మణి**
**చేనేత వస్త్రాలకు నారా ఫ్యామిలీ విస్తృత ప్రచారం**
**చేనేత చీరలు ధరించి పర్యటించిన భువనేశ్వరి, బ్రాహ్మణి**

ఈ హామీల అమలులో భాగంగా చేనేతలకు చేయూతనందించే పైలట్ ప్రాజెక్టు తన మంగళగిరి నియోజకవర్గంలో చేపట్టారు. మంగళగిరిలో ఇప్పటికే రాట్నాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా చేనేత పరిరక్షణే ధ్యేయంగా సత్సంకల్పంతో లోకేష్ ఆరంభించిన బృహత్తర కార్యక్రమానికి తొలి ఆశీస్సులు అమ్మ భువనేశ్వరి నుంచి లభించాయి. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలో పర్యటించిన నారా భువనేశ్వరి మంగళగిరి చేనేత చీర కట్టుకుని వచ్చి తాము చేనేతలకు, చేనేత వస్త్రాలకు ఇచ్చే ప్రాధాన్యతని చాటిచెప్పారు.

చేనేతకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషిచేస్తున్న తన భర్త నారా లోకేష్ కల సాకారానికి భార్య బ్రాహ్మణి తోడయ్యారు. టాటా తనేరా, ఎన్ఆర్ఐలు, చేనేతల సహకారంతో వీవర్‌శాలను ప్రారంభించారు.

తనేరా సీఈవో అంబుజ నారాయణ, హెరిటేజ్‌ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హెూదాలో నారా బ్రాహ్మణి

వీవర్‌శాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణి మంగళగిరి చేనేతలు నేసిన చీర కట్టుకుని, మంగళగిరి చేనేత చీరలకు విస్తృత ప్రచారం కల్పించారు.

వీవర్‌శాలలో ఏర్పాటు చేసిన ఆధునాతన చేనేత మగ్గాలను, ఆత్మకూరులోని చేనేత డైయింగ్ షెడ్‌ని పరిశీలించిన నారా బ్రాహ్మణి కార్మికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రంగులు అద్దే ప్రక్రియలో కెమికల్స్ వలన అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని, కష్టానికి సరిపడా ఆదాయం లేదని చేనేత కార్మికులు వాపోయారు. పని పరిస్థితులు మెరుగుదల, వస్త్రాలకు ఆధునిక హంగులు అద్దడంలో శిక్షణ, యంత్రాల వినియోగం, ఆరోగ్య పరిరక్షణ కోసం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని బ్రాహ్మణి గుర్తించారు. నేసిన చీరలకు మార్కెటింగ్, దళారీలు లేకుండా చేయగలిగితే చేనేతలకు ఆదాయం అదనంగా వస్తుందని అభిప్రాయపడ్డారు.

మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు నారా లోకేష్ ప్రారంభించిన స్త్రీశక్తి శిక్షణా కేంద్రాన్ని కూడా నారా బ్రాహ్మణి సందర్శించారు. ఇప్పటికే 47 బ్యాచ్‌ల లో వేలాది మందికి శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్లు అందించామని నిర్వాహకులు వివరించారు. అద్భుతమైన కార్యక్రమం అని, స్త్రీశక్తిని చూస్తే ముచ్చటేస్తుందని బ్రాహ్మణి సంతోషం వ్యక్తం చేశారు.





# చేనేతకు చేయూత

**అంతర్జాతీయ విఫణికి చేయిపట్టి నడిపిస్తా**

**వీవర్‌శాలను ప్రారంభించిన నారా బ్రాహ్మణి**

**శిక్షణ, మార్కెటింగ్‌కు టాటా గ్రూప్ సిద్ధం**





**మన మంగళగిరిని అంతర్జాతీయ విఫణివైపు చేయిపట్టుకుని నడిపిస్తా. మంగళగిరి పేరు చెబితేనే చేనేత చీరలు గుర్తుకొస్తాయి. ఇక్కడికొస్తే సొంతూరికి వచ్చిన ఫీలింగ్. ఆ భావనతోనే చెప్తున్నా. ఇక్కడ మనం ఏర్పాటు చేసుకున్న వీవర్‌శాల నుంచి వచ్చే ఉత్పత్తులు అంతర్జాతీయ విఫణిలో మెరుపులు మెరిపించాలి. చేనేత కార్మికుల ఆదాయానికి ఓ ప్రామాణికత రావాలి. అధునాతన మగ్గాలు, కుట్టు శిక్షణ కేంద్రాలు పరిశీలించాను. మీరు పడుతున్న ఇబ్బందులనూ అర్థం చేసుకున్నాను. చేనేతల నైపుణ్యానికి దేశీయంగానే కాదు, అంతర్జాతీయంగానూ గుర్తింపు వచ్చే ప్రణాళికలు రూపొందించుకుందాం. అందుకు నావంతు కృషి ఉంటుంది. ఇది ఇప్పటికి వీవర్స్‌శాలే. భవిష్యత్‌లో ఇదే విశ్వ విఫణి నిభిడాశ్చర్యంతో చూసే నైపుణ్యశాల కావాలి.**

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి చేనేత కార్మికులకు అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, టీడీపీ యువనేత నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి హామీ ఇచ్చారు. మంగళగిరి పేరు చెబితే చేనేత చీరలు గుర్తొస్తాయని, ఇక్కడికి వస్తే సొంత ఊరు వచ్చిన భావన కలుగుతుందని బ్రాహ్మణి అన్నారు. చేనేత కార్మికుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా గుంటూరు జిల్లా మంగళగిరిలో ఏర్పాటు చేసిన వీవర్‌శాలను నారా బ్రాహ్మణి, టాటా తనేరా సీఈవో అంబూజ నారాయణ శనివారం ప్రారంభించారు. వీవర్‌శాలలో ఏర్పాటు చేసిన అధునాతన మగ్గాలను, కుట్టు శిక్షణా కేంద్రాలను పరిశీలించారు. తగిన ప్రోత్సాహకాలు లేక వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. చేనేత వృత్తికి దేశీయంగాను కాకుండా, అంతర్జాతీయంగానూ గుర్తింపు వచ్చేలా ప్రణాళికలు రూపొందించేందుకు తన వంతు కృషి చేస్తానని, నేత కార్మికులు రెట్టింపు ఆదాయం పొందేందుకు సహకరిస్తామని బ్రాహ్మణి తెలిపారు. టీడీపీ ఎన్ఆర్ఐ విభాగం, చేనేత ప్రముఖులు, రోటరీ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వీవర్‌శాలలో అధునాత మగ్గాలతో సరికొత్త డిజైన్లతో వస్త్రాలను తయారుచేస్తారు.

చేనేతలకు టెక్నాలజీ వినియోగంలో సహకరించేందుకు, వారు నేసిన చీరలను కొనుగోలు చేసేందుకు టాటా గ్రూపుకు చెందిన తనేరా ముందుకొచ్చింది. మంగళగిరి చేనేతకు అంతర్జాతీ గుర్తింపు పొందేలా సహకరిస్తామని తనేరా ప్రతినిధులు చెప్పారు. మనిషి పుట్టినప్పటి నుంచి మరణించేవరకు బట్టల ఆవశ్యకత గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మానవాళికి వస్త్రాన్ని అందించడమే కాకుండా అగ్గిపెట్టెలో పట్టే అరదుగుల చీరను నేసి ప్రపంచాన్ని అబ్బురపరచిన చరిత్ర మన చేనేత కళాకారులది. చేతి నైపుణ్యంతో అందమైన చీరలను సృష్టించడం నేతన్నకు మాత్రమే సాధ్యం. భారతీయ సాంస్కృతిక కళలలో ఒకటైన చేనేత కళ ప్రపంచానికే ఆదర్శం, మన దేశానికి గర్వకారణం అని తనేరా సభ్యులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టాటా గ్రూప్‌నకు చెందిన రమణా రమణారెడ్డి, శాలిని, పాల్, ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం అధ్యక్షుడు వేమూరి రవికుమార్, బుచ్చి రాంప్రసాద్, నందం అబద్ధయ్య సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ■










# ముంపు గ్రామాలకు ఇంకెప్పుడు పరిహారం ఇస్తారు

- వైసీపీ ప్రభుత్వంలో బాధితులను కూడా విభజించారు
- తెలుగుదేశం పార్టీ వచ్చాక ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాం
- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్
- ముదిగుబ్బ మండలంలో పలు పార్టీల నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు



ధర్మవరం (చైతన్యరథం): చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద ముంపు గ్రామాలకు ఇంకెప్పుడు పరిహారం ఇస్తారని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రశ్నించారు. ముదిగుబ్బ మండలంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని పి.సి.రేవు, హుస్సేన్ పురం గ్రామాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. గ్రామాలకు వచ్చిన శ్రీరామ్ కు స్థానికులు ఘన స్వాగతం పలికారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్తూ మినీ మేనిఫెస్టోలోని పథకాలను వివరించారు. ఏ ఇంట్లో ఎంతమందికి ఏ పథకం వస్తుంది.. ఆ పథకాల ద్వారా ఎంత లబ్ధి జరుగుతుందన్నది వివరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉన్న సమస్యలను శ్రీరామ్ వద్ద ఏకరవుపెట్టారు. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద గ్రామాలు, భూములు ముంపుకు గురైతే నేటికీ కొంతమందికి పరిహారం ఇవ్వలేదన్నారు. కేవలం కొంతమందికి మాత్రమే పరిహారం ఇచ్చి మిగిలిన వారికి అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ బాధితులను కూడా విభజించి పరిహారం అందించడం ఏంటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజు గుడ్ మార్నింగ్ కార్యక్రమం నిర్వహించే కేతిరెడ్డి ఎప్పుడైనా ఈ గ్రామాల సమస్యలు తెలుసుకున్నారా అని నిలదీశారు.

ఒక్కసారైనా వీరికి న్యాయం చేద్దామన్న ఆలోచన చేశారా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వీరందరికీ కచ్చితంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు ఇసుక అక్రమ రవాణా వలన మండల పరిధిలోని రోడ్లు ధ్వంసం అయ్యాయని, కనీసం ద్విచక్ర వాహనం వెళ్ళడానికి కూడా వీలులేకుండా తయారయ్యాయని, దీనివల్ల ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తున్నారని శ్రీరామ్ విమర్శించారు. ఈ అరాచక ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మరో మూడు నెలల్లో ప్రజలకు మేలు చేసే టిడిపి జనసేన కూటమితో ప్రభుత్వ ఏర్పడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మినీ మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి పథకాన్ని అమలు చేస్తామని శ్రీరామ్ అన్నారు.

**టీడీపీలోకి భారీగా చేరికలు**

ముదిగుబ్బ మండలంలో పరిటాల శ్రీరామ్ పర్యటన సందర్భంగా పి.సి రేవు గ్రామానికి చెందిన వైసీపీ ఇతర పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. శ్రీరామ్ వారందరికీ కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. కొత్తగా వచ్చామన్న ఆలోచన లేకుండా తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యం ఉంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు. వైసీపీ విధానాలతో విసిగిపోయే తాము తెలుగుదేశం పార్టీలోకి వచ్చామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు పరిటాల శ్రీరామ్ ను ఎమ్మెల్యే చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. టిడిపిలో చేరిన వారిలో జిట్టా గురప్ప, వెంకట శివ, మునయ్య, నాగభూషణ, మిద్దిలో నారాయణస్వామి, ప్రకాష్, రవీంద్ర, యోగానంద, సురేంద్ర, కుమ్మర రాముడు, బెస్త ఓబులరాయుడు, చింతలపల్లి పెద్దన్న, చింతలపల్లి నాగన్న తో పాటు మొత్తం 28 కుటుంబాల వారు పార్టీలో చేరారు...

# నమ్మకద్రోహి జగన్ దేనికి సిద్ధం..?

- కాలవ సూటి ప్రశ్న



రాయదుర్గం (చైతన్యరథం): గత ఐదేళ్లుగా సాగునీటి ప్రాజెక్టుల పనులను నిలిపివేసి రాయలసీమ గొంతు కోసిన జగన్మోహన్ రెడ్డి రాప్తాదులో ఏమోహం పెట్టుకుని సిద్ధం సభకు వస్తున్నారని మాజీ మంత్రి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు విమర్శించారు. శనివారం ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదివారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభకు ప్రభుత్వ యంత్రాంగం అరాచకం సృష్టిస్తోందన్నారు. ట్రాఫిక్ మళ్లింపు పేరుతో బెంగళూరు - హైదరాబాద్ నగరాల మధ్య రాకపోకలు సాగించే గూడ్సు వాహనాల వారు వంద కిలో మీటర్లు అదనంగా చుట్టేసుకు రావాల్సిన పరిస్థితిని వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆయన మండిపడ్డారు. బెంగళూరు - హైదరాబాద్ జాతీయ రహదారి ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్నా ముఖ్యమంత్రి సభ కోసం ఇలాంటి ట్రాఫిక్ మళ్లింపు మునుపెన్నడూ జరగలేదన్నారు. అత్యవసర, ప్యాసింజర్ వాహనాలు మాత్రమే అనుమతించి మిగతా వాహనాలను మామిళ్లపల్లి, కనగానపల్లి, కళ్యాణదుర్గం ,ఆత్మకూరు మీదుగా అనంతపురం చేరుకోవాలనడం వ్యయ, ప్రయాసలతో కూడిన వ్యవహారమన్నారు. ఒకరోజు ముందే రాయలసీమ నాలుగు జిల్లాల నుండి ఆర్టీసి, ప్రైవేట్ స్కూళ్ల బస్సులను సమీకరించడం వల్ల ప్రయాణీకులు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. ప్రయాణీకులను ముప్పు తిప్పలు పెడుతున్న వైసిపి ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి ఇది పరాకాష్టగా నిలుస్తోందన్నారు. ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగులకు సెలవు దొరికే ఆదివారం నాడు కూడా ఆర్టీసి బస్సులను సమీకరించి నానా ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం అధికారులు వారి హోదాలను దుర్వినియోగం చేయడాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఐదేళ్లుగా హంద్రీనీవా పనులను అటకెక్కించానని చెప్పడానికి రాయలసీమకు వస్తున్నవా అని జగన్ ను నిలదీశారు. జీడిపల్లి - బీటిపి, జీడిపల్లి - పేరూరు, తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులు, ఉంతకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఉరవకొండలో 50వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే సామూహిక బిందు సేద్యం పథకం వీటన్నింటినీ మూలాన పడేసి జిల్లా రైతుల భవిష్యత్తును నాశనం చేశానని చెబుతావా అని సీఎం.ను ప్రశ్నించారు. అడుగడుగునా రాయలసీమ రైతులను మోసం చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి ఉమ్మడి అనంతపురం జిల్లాలో అడుగుపెట్టే అర్హత లేదని కాలవ శ్రీనివాసులు హెచ్చరించారు.

# రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే!



- పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జి గౌరు చరితారెడ్డి

పాణ్యం (చైతన్యరథం): రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే, కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడేనని బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో గౌరు చరిత రెడ్డి అన్నారు. ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామం లో ఐదవ రోజు ఎస్సీ కాలని, సుంకులమ్మ గుడి నందు కాలనీలో పర్యటించి ప్రజలకు చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి పాణ్యం మాజీ ఎమ్మెల్యే , టీడీపీ ఇన్చార్జ్ గౌరు చరిత రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో కాల్వ గ్రామ వైసీపీ పార్టీ మైనారిటీ ముఖ్య నాయకులు, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ ఆధ్వర్యంలో, గౌరు చరిత రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరిని చరితమ్మ టీడీపీ పార్టీ కండువా కప్పి, సాదరంగా ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కే పార్వతమ్మ, పాణ్యం వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, మండల ముస్లిం మైనార్టీ నాయకుడు హుస్సేనాపురం మహబూబ్ బాషా,వైస్ సర్పంచ్ సమీనా,మండల తెలుగు యువత అధ్యక్షుడు సామన్న రామచంద్రుడు, మాజీ ఎంపీటీసీ నాగరాజు, లోకేష్, విక్రమ్,వార్డ్ మెంబర్ నాగరాజు, నాకోటి నారాయణ, శీవుడ్, మాజీ కాల్వబుగ్గ చైర్మన్ సుధాకర్, మదు, కురువ గోవింద్,మదు,జయ కృష్ణా,అన్వర్, సమిఉల్లా, వలి, యువకులు ప్రశాంత్ మైనా రిటీ నాయకులు కాల్వ రజాక్ బాషా, టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవితను మార్చే అస్త్రం ఓటు

-స్వర్ణాంధ్రను సాకారం చేసే నేతకే వేద్దాం -ప.గో జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి



నర్సాపురం (చైతన్యరథం): ప్రజాస్వామ్యంలో ప్రజల భవితను మార్చే ఒకే అస్త్రం ఓటు అని ఉమ్మడి ప.గో జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి అన్నారు. ఓటు హక్కును సరియైన దిశలో సద్వినియోగం చేసుకుని, స్వర్ణాంధ్రను సాకారం చేసే నాయకుడిని ఎన్నుకుందా మని పిలుపునిచ్చారు. నర్సాపురం వైయన్ కళాశాలలో కొత్తగా ఓటు హక్కు పొందిన విద్యార్థులను ఉద్దేశించి రాజ్యలక్ష్మి మట్లాడుతూ -18 ఏళ్ళ నిండిన ప్రతి ఒక్కరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ఓటుహక్కు కల్పించిందన్నారు. ఆ హక్కును సవ్యమైన దిశలో సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత యువత మీదుందని రాజ్యలక్ష్మి శిరిగినీడి ఉద్బోటించారు. 'ఓటు మన చేతిలోని వజ్రాయుధం. మన భవిష్యత్తును మార్చే అస్త్రం. దాన్ని ప్రయోగించి ప్రజాస్వామ్య పరిరక్షణ దిశగా అంధ్రను స్వర్ణాంధ్ర చేసే నాయకుడిని ఎన్నుకునే బాధ్యత అందిరిమీదా ఉందని రాజ్యలక్ష్మి సూచించారు. కార్యక్రమంలో వైయన్ కళాశాల అధ్యాపకులు రంగినీడి పార్ధసారథి, చినిమిల్లి శ్రీనివాస్, గంధం రామకృష్ణ, ప్రభాకర్, అందే లక్ష్మి, చల్లా పద్మావతి, తాయారు, బండి స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# 'మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్' పోస్టర్‌తో యువతకు అవగాహన

- సామకోటి ఆదినారాయణ

పుట్టపర్తి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో "మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్" కార్యక్రమం ద్వారా యువతకు శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ అవగాహన కల్పించారు. అనంతరం ఈ సందర్భంగా స్థానికంగా శనివారం నాడు పత్రిక ముఖంగా వారు మాట్లాడుతూ.. "మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎస్" పోస్టర్ రిలీజ్ చేశారు అనంతరం 18 సంవత్సరాలు నిండి ఉన్న యువతి యువ కులు మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్న యువతకు ఓటు పట్ల అవగాహన కార్యక్రమం చేపట్టారు. అనంతరం రాబోయే సార్వత్రిక ఎన్నికలు ఏపీ ప్రజలకు మీ మొదటి ఓటు ఎంతో ముఖ్యమైనది విలువైనదని బాధ్యతగా వినియోగించుకోవాలని సూచించారు.



# మరువకొమ్మ సమస్య పరిష్కరిస్తాం

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి
- మూడు నెలల్లో సమస్యలన్నీ తీరుస్తాం
- ఇంటింటికి తిరుగుతూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాల వివరణ

**అనంతపురం (చైతన్యరథం):** మరువకొమ్మ లక్ష్యానికి తూట్లు పొడవడం బాధాకరమని, మూడు నెలలు ఆగాలని నగరంలోని సమస్యలన్నీ పరిష్కరిస్తామని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంతం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. శనివారం నగరంలోని 20వ డివిజన్ ఐరన్ బ్రిడ్జి దగ్గర నుంచి రెండవ రోజు వైకుంతం ప్రభాకర్ చౌదరి ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు పలు సమస్యలను అయున దృష్టికి తీసుకువచ్చారు నీటి సమస్య తీవ్రంగా ఉందని, ఇంటి పట్టా కావాలని, ఇల్లు ఇవ్వాలని, మురుగు కాల్వ సమస్యను పరిష్కరించాలని, ఇలా పలు రకాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలలు ఆగాలని నగరంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తామని, గత ప్రభుత్వంలో ఎక్కడ నీటి సమస్య రాకుండా, పరిష్కరించామన్నారు. వైసిపి ప్రభుత్వ కాలంలో నగరాభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని, మద్యం దోపిడీ, ఇసుక దోపిడీ, నిత్యావసర వస్తువుల అధిక ధరలతో ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం తోనే పేద బడుగు బలహీన వర్గాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, 50 రోజులలో ఎన్నికలు రానున్నాయని, నారా చంద్రబాబు నాయుదును ముఖ్యమంత్రి చేసుకుంటే నగర సమస్యల పరిష్కారంతోపాటు రాష్ట్ర అభివృద్ధి కూడా సాధ్యమవుతుందన్నారు. మరువకొమ్మ మురికి కాలువ సమస్యను వైసిపి నాయకులు కమీషన్లకు కక్కుర్తి పడి, దాని లక్ష్యం నెరవేరకుండా నిర్మాణాలు సాగించారని, ఒక మంచి లక్ష సాధన కోసం నిధులు విడుదల చేయిస్తే ఆ లక్ష్యం నెరవేరకుండా పోయిందన్నారు.

**టిడిపి ప్రభుత్వం తోనే నగరాభివృద్ధి సాధ్యమైంది**

అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని, వచ్చే రెండు నెలల్లో తెలుగుదేశం ప్రభుత్వం రానుందని నగరంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు.నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో పాటు, డంపింగ్ యార్డ్ ను దూరంగా తరలిస్తామన్నారు. గత మా ప్రభుత్వంలోనే నగర అభివృద్ధి సాధ్యమైందని, వైసిపి నాలుగు సంవత్సరాల 11 నెలల కాలంలో చేసింది ఏమీ లేదన్నారు.రూ.91 కోట్ల రూపాయలతో పైపులైన్ల నిర్మాణంతోపాటు 11 రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టి రాబోయే రెండు దశాబ్దాల వరకు నగరానికి నీటి సమస్య లేకుండా చేశామని, చిన్నపాటి సమస్యతో మోటర్లు రిపేరుకొస్తే అవి రిపేరు చేసుకోలేని దద్దమ్మ ప్రభుత్వమని, గత 20 రోజులుగా ప్రజలు నీటి సమస్యతో సతమతమవుతున్నారని, వైసీపీ ప్రభుత్వ నాలుగు సంవత్సరాల 11 నెలలలో నగరాభివృద్ధికి చేసింది శూన్యమని, కార్పొరేషన్ నిధులతో నగరంలో ఏవో నాలుగు రోడ్లు వేశారని, నగరంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణంతోపాటు, ఎన్టీఆర్ మ్యూజియం, 100 ఎకరాల్లో శిల్పారామం, పిటిసి స్టేడియం, కల్లూరి సుబ్బారావు మ్యూజియం,



నగరమంతా ఓపెన్ జిమ్ములు, నగరంలో విద్యుత్ నగర్ సర్కిల్ నుండి జేఎన్టీయూ రోడ్డు వరకు స్మార్ట్ సిటీ పథకం ద్వారా రూ .10.82 కోట్ల గ్రాండ్ పనులు మంజూరు చేయించామని, నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ నిర్మాణం చేసి నగరంలో శాంతిభద్రతల సమస్యలు లేకుండా చేశామని, నగరంలో వేలాది చెట్లు, విద్యుత్ సబ్ స్టేషన్ లు, డ్వాక్రా మహిళలకు కమ్యూనిటీ భవనాలు, 13 వేల రేషన్ కార్డులు, మూడు కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజలకు అందించిన ఘనత గత మా ప్రభుత్వానితే అన్నారు.

## వైసీపీని నుంచి టీడీపీలోకి వలసలు



**కదిరి (చైతన్యరథం):** కందికుంట నివాసంలో కదిరి రూరల్ ముత్యాలు చెరువు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో వైసీపీ పార్టీని వీడి 50 కుటుంబాలు కదిరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో టీడీపీ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారు జయచంద్రరెడ్డి, ఎమ్.శ్రీనివాసులు, సి.నరసింహులు, బాబఫక్రోద్దీన్, శ్రీ రాములు, క్రిష్టప్ప,లక్ష్మీదేవి, నరసమ్మ, బి.సురేష్,బి.లక్ష్మీదేవి, కె.లక్ష్మీదేవి, ఎమ్.రాజశేకర్, సి.గంగన్న, హరి,రామ్మోహన్,సుధీర్, లోకేష్,ఉత్తప్ప తదితరులను టీడీపీ కండువాలు కప్పి కదిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల కన్వీనర్ చెన్నకేశ వులు, తెలుగుయువత హరి, రాజశేఖర్, క్రిష్టప్ప, ఊరతి అంజి,బాలాజీ నాయక్, కౌన్సర్ మహబూబ్ బాషా, కొమ్మినేని.గంగయ్య, గంగిశెట్టి, ఖదర్ బాషా,నరేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు టీడీపీ ప్రభుత్వం న్యాయం చేసింది : బొజ్జల సుధీర్‌రెడ్డి



**శ్రీకాళహస్తి (చైతన్యరథం):** ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షన ర్లకు న్యాయం చేసే విధంగా రాబోయే తెలుగుదేశం ప్రభు త్వం కృషి చేస్తుందని నియోజక వర్గ టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ఉద్యోగుల జెఏసీ ఆధ్వర్యంలో పీఆర్సి, సీపీఎస్ రద్దు తదితర అంశాలపై నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరై వారికి మద్దతు తెలిపిన శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు పడుతున్న కష్టాలు బాధలు తెలుసని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో ఉద్యోగులకు న్యాయం చేస్తామని, శ్రీకాళహస్తి ఉద్యోగులకు అండగా నేను ఉంటానని తెలిపారు. సకాలంలో జీతాలు ఇవ్వలేని ఈ ప్రభుత్వం ఇంటికి పోయేరోజు దగ్గరలోనే ఉందని తెలిపారు. ఉద్యోగ జెఏసీ నాయకులు బొజ్జల సుధీర్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు.

## రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు

- మంత్రాలయం తెదేపా బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి



**మంత్రాలయం (చైతన్యరథం):** రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ రెడ్డికి వెన్నులో వణుకు పుట్టిందని ఈ సినిమా చూసి ముఖ్యమంత్రి బయపడడం ఇదే తొలిసారి అని ఈ సినిమా రైతులు బతుకు చిత్రం అని దానిని అడ్డుకొనేందుకు ఈ వైసిపి ప్రభుత్వం నీచస్థితి కి దిగజారింది అని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు వారు మాట్లాడుతూ.. ఈ సినిమా ద్వారా ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని వైసిపి ప్రభుత్వం కోర్టుకు వెళ్లింది 34 వేల రైతులు త్యాగాలు వాస్తు రూపంగా నిలిచింది ఈ అమరావతి రైతులు ఉసురు పోసుకున్నాడు ఈ జగన్. రాష్ట్రం కోసం రాష్ట్ర ప్రజల కోసం తీసిన ఈ సినిమాను ప్రభుత్వం అడ్డుకోవడం దారుణమని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల కలలు కన్న రాజధానిని తుగ్లక్ సీఎం జగన్ మూడు రాజధానుల పేరుతో ప్రజలను మోసం చేశాడని ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు వేయించుకొని మరో సారి మోసం చేయాలని చూస్తు న్నాడని కానీ ప్రజలు అన్ని గమని స్తున్నారని తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి తాడేప ల్లి తలుపులు మూసుకు పోయాయని రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తుంది మళ్ళీ రాజధాని అమరావతి అని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. మూడు రాజధానులు అని ఎక్కడ కూడా అభివృద్ధి చేయలేదని వాళ్లు సంపాదించు కోవడం తప్ప వైసిపి మంత్రులు గాని, ఎమ్మెల్యేలే గాని రాజధాని కోసం ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఏ ప్రాంతం కూడా అభివృద్ధి చెందలేదని అన్ని మాటలు చెప్పడం తప్ప చేసింది ఏమీ లేదు అని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నల్లిశెట్టిపల్లె పంచాయితీలో భవిష్యత్తు గ్యారంటీ

- టీడీపీ అధికారంలోకి వస్తే ఏం చేస్తారని ప్రశ్నించిన వైసీపీ కార్యకర్త
- డాక్టర్ కలికిరి మురళీమోహన్ హామీకి వెంటనే టీడీపీ తీర్థం పుచ్చుకున్న మహిళ



**పూతలపట్టు (చైతన్యరథం):** తవణంపల్లె మండలం, నల్లిశెట్టిపల్లె పంచాయితీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని పూతలపట్టు టీడీపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్ నిర్వహించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీపై పర్యటించేందుకు నల్లిశెట్టిపల్లె గ్రామంకు చేరుకున్న డాక్టర్ కలికిరి మురళిమోహన్‌కు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాల్లో ప్రతి గడపకు వెళ్లి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీపై చేకూరే లబ్దిని ప్రతి అక్కకు, చెల్లికు, ప్రతి అన్నకు, తమ్ముడికి అర్థం అయ్యే విధంగా వివరించారు. వైసీపీని నమ్ముకుని నట్టేట మునిగిన నారసింహా నపల్లె గ్రామంకు చెందిన వజ్రం అనే మహిళ డాక్టర్ కలికిరి మురళీమోహన్‌తో ఆసక్తికర చర్చ జరిపారు. ఇన్నాళ్లు వైసీపీ పార్టీని నమ్ముకోవడం వల్ల తనకు ఒరిగింది ఏమీ లేదని, అర్హత ఉన్న అంగన్‌వాడీ ఉద్యోగంను సైతం అధికార పార్టీ నాయకులు తనకు దక్కకుండా చేశారని ఆ మహిళ ఆవేదన చేసింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నాకు ఏం చేస్తారని మురళీమోహన్‌ను ప్రశ్నించింది ఆ మహిళ. దీనిపై స్పందించిన మురళీమోహన్ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వజ్రంకు ఉద్యోగం ఇప్పిస్తామని హామీ ఇవ్వడమే కాకుండా.. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ పథకాలను సవివరంగా వివరించారు. మురళీమోహన్ వివరించిన విధానం, తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలపై సంతృప్తి చెందిన మహిళ వజ్రం మురళీమోహన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరింది. ఇకపై సైకిల్ కే ఓటు వేస్తానని, టీడీపీకే పని చేస్తానని మురళిమోహన్‌కు హామీ ఇచ్చింది.

## రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుకి పట్టం కట్టాలి : ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

**డోన్ (చైతన్యరథం):** రానున్న ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడుకి పట్టం కట్టి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని నియోజకవర్గ ఇంచార్జి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు. డోన్ పట్టణంలో శ్రీరామ థియేటర్ కొత్తపేటలో "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమం డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ హాజర య్యారు. మన్నే సుబ్బారెడ్డి నాయకులతో కలిసి ప్రజలకు టీడీపీ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి , వైసీపీ



ప్రభుత్వం వైఫల్యాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని, మన రాష్ట్ర అభివృద్ధి చెందాలన్నా, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకా శాలు రావాలన్నా, నిత్యావసర ధరలు తగ్గించాలన్నా చంద్రబాబు నాయుడుకి పట్టం కట్టాలని అన్నారు.

## భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ



**ఆళ్లగడ్డ (చైతన్యరథం):** పట్టణంలోని పాతూరి వీధిలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను వివరించి ఇంటింటికి తిరుగుతూ కరపత్రం పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ.. ఈ సైకో ప్రభుత్వాన్ని తరిమికొట్టాలంటే మనమంతా కలిసి కట్టుగా కృషి చేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాలన్నారు. అంతేకాక రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుదుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఆమె పిలుపునిచ్చారు.

# బీసీల పై జగన్ రెడ్డిది కపట ప్రేమ

## - గుంటుపల్లి నాగేశ్వరరావు

**పల్నాడు (చైతన్యరథం):** పల్నాడు జిల్లాకి వైసీపీ బీసీ పార్లమెంట్ అభ్యర్థిని పెట్టి బీసీ ల పై జగన్ రెడ్డి కపట ప్రేమ చూపిస్తూ, బీసీలను ఏదో ఉద్ధరిస్తున్నట్లు ప్రచారం చేస్తున్నారన్నారని జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు ఆరోపించారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గుంటుపల్లి నాగేశ్వరరావు శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ .. వైసీపీ పార్టీలో రాష్ట్రాన్ని ఐదు భాగాలుగా విభజించి, ఐదుగురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతల కనుసన్నల్లో రాష్ట్రాన్ని పాలిస్తూ, బీసీలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పుకోవటం సిగ్గుచేటన్నారు. జిల్లాలో వైసీపీ బీసీ పార్లమెంట్ అభ్యర్థి వచ్చిన రోజునే, మాచర్లలో అదే సామాజికవర్గానికి చెందిన అధికార పార్టీ నేతలు యాదవ సామాజికవర్గానికి చెందిన టీడీపీ కార్యకర్తల పై అతి కిరాతకంగా దాడి చేయటం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపాలో బీసీలకు సరైన గౌరవం, స్వేచ్ఛ, పవర్ లేదని, బీసీలను బడుగూ బలహీన వర్గాలను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్నందున, ఎంతో మంది బీసీ



నాయకులు వైకాపాకు దూరం అవుతున్నారన్నారు.

నా ఎస్టీ, నా ఎస్సీ, నా బీసీలు అని జగన్ రెడ్డి ప్రేమతో ఆయా సామాజిక వర్గాల వారిని వంచిస్తున్నాడని, బీసీలకు తాత్కాలికంగా కొన్ని పదవులు ఇచ్చి నోరు మూయిస్తున్నారని, కేవలం పదవులు ఇవ్వడమే సామాజిక న్యాయమా అని అన్నారు. నేతి బీరకాయలో నెయ్యెంత నిజమో జగన్ మోహన్ రెడ్డి వైసీపీలో సామాజిక న్యాయం కూడా అంతే నిజమన్నారు.

# ఆలమూరు, కొత్తపేట మండలాల క్లస్టర్,యూనిట్ ఇన్‌చార్జ్‌ల సమావేశం

## - పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌చార్జి సత్యానందరావు



**కొత్తపేట (చైతన్యరథం) :** రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆలమూరు, కొత్తపేట మండలాల క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జీలు, ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజ కవర్గ టీడీపీ ఇంఛార్జ్ బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ వివరాల గురించి, ఓటర్ లిస్ట్ వివరాల గురించి చర్చించడం జరిగింది. కొత్త ఓటర్లు, మరణాలు, డబుల్ ఎంట్రీలు, 80 సంవత్సరాలు పైబడిన ఓట్లు, నాన్ లోకల్ ఓటర్లు గురించి అలాగే ఎన్నికలు దగ్గర పడుతుండటంతో పోల్ మేనేజ్‌మెంట్ ఏవిధంగా చెయ్యాలని దానిపై సత్యానందరావు వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు మరియు ఆలమూరు, కొత్తపేట మండలాల క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామపార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బుచ్చి మున్సిపాలిటీ పరిధిలో అడుగడుగునా సమస్యలే

- టీడీపీ అధికారంలోకి రాగానే ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం
- నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి



**కోవూరు (చైతన్యరథం):** ప్రతీ అడుగు ప్రజలకోసం కార్యక్రమం బుచ్చిరెడ్డి పాలెం 11 వ వార్డ్ పరిధిలో కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి నిర్వహించారు. ఎక్కడ చూసినా కాలువలు, దోమలు, మంచినీటి, రోడ్ల,పారిశుధ్య సమస్యలు అందరూ చెప్తున్నారని మరి కౌన్సిల్ గానీ ఎమ్మెల్యే కానీ ఎం చేస్తున్నారని దినేష్ రెడ్డి ప్రశ్నించారు. బుచ్చిరెడ్డి పాలెం అభివృద్ధి కోసం గతంలో మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి చేసిన అభివృద్ధి కొనసాగిస్తానని బుచ్చి ఆదర్శంగా రూపు దిద్దుతామని తెలిపారు. శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. భగవద్గీత శ్లోకాలు చెపుతున్న శాసనసభ్యులు అందులో ఉన్న అర్థం తెలుసుకోవాలని కచ్చితంగా దేవుడు అన్నీ చూస్తున్నాడని శిక్ష తప్పదని తెలిపారు.

కేసులకు భయపడే ప్రశ్నే లేదని మీ చెక్కులు కూడా నాదగ్గర ఉన్నాయని అయితే నేను మీలా తప్పుడు కేసులు పెట్టే వాడిని కాదని.. అలా అని నన్ను ఇబ్బంది పెట్టాలని చూస్తే ఊరుకునే సమస్యే లేదని తెగేసి చెప్పారు. పార్టీ మారి వెళ్లిపోయిన వారు ఉన్న వారిని విమర్శించడం వారి అసమర్థతను తెలియచేస్తుందని ఆయన తెలిపారు.

# పమిడిముక్కలలో "మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్" కార్యక్రమం




- రాష్ట్ర భవిష్యత్తు కోసం యువత బాధ్యతాయుతంగా పోరాడాలి
- నియోజకవర్గ ఇన్‌చార్జి వర్ల కుమార్ రాజా

**పామర్రు (చైతన్యరథం):** పమిడిముక్కల మండలం మర్రివాడ గ్రామం నందు జిల్లా తెలుగు మహిళ మైనేని ఇందిర ఆధ్వర్యంలో "మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్" కార్యక్రమం ద్వారా యువతకు అవగాహన కల్పిస్తూ మీ అమూల్యమైన మొదటి ఓటును తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి ఓటు వేసి గెలిపించాలని నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా తెలియజేశారు. అనంతరం 18 సంవత్సరాలు నిండి ఉన్న యువతి యువకులు మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్న యువతకు ఓటు పట్ల అవగాహన కార్యక్రమం చేపట్టారు. అనంతరం రాబోయే సార్వత్రిక ఎన్నికలు ఏపీ ప్రజలకు మీ మొదటి ఓటు ఎంతో ముఖ్యమైనదీ విలువైనదని వారు తెలిపారు. రాష్ట్రంలో ఒక సైకోతో పోరాడుతున్నామని, రాష్ట్ర భవిష్యత్తు కోసం అందరూ బాధ్యతాయుతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజల ముందు మన అందరి భవిష్యత్తు బాగుండాలంటే బాబు మళ్ళీ సీఎం కావాలని మీరు వేసే ఓటే మీ భవిష్యత్తును నిర్ణయిస్తుందని నూతన ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత ప్రధాన కార్యదర్శి దేవినేని చందు, మండల తెలుగుదేశంపార్టీ నాయకులు, జనసేన నాయకులు, పార్లమెంటు నాయకులు, నియోజకవర్గ నాయకులు, పార్లమెంట్ తెలుగుమహిళలు, నియోజకవర్గ తెలుగుయువత నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వార్థపూరిత రాజకీయాలకు వందలాది కుటుంబాలు బలి

- రానున్న ఎన్నికల్లో పసుపు జెండా ఎగరవేయాలి
- టీడీపీలోకి స్వచ్ఛందంగా భారీ చేరికలు
- మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

**విజయవాడ సెంట్రల్ (చైతన్యరథం):** వైసీపీ స్వార్థపూరిత రాజకీయాలకు వందలాది కుటుంబాలు బలయ్యాయని వచ్చే ఎన్నికల్లో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పసుపుజెండా ఎగరేయడానికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు కోరారు. 62వ డివిజన్ మరియు 64,25 డివిజన్ లకు చెందిన వైసిపి వారు సెంట్రల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున 200మందితో తెలుగుదేశం పార్టీలోకి స్వచ్ఛందంగా చేరికలు జరిగినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరోసభ్యులు సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన సరడా శ్రీనివాస రెడ్డి(వైయస్ జగన్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు) వీరంకి నాగేశ్వరరావు, (62 వ డివిజన్ మాజీ అధ్యక్షులు) వసంత రావు, పాండు,ఈశ్వర రావు (నగర కార్యదర్శి),దుర్గారావు,రమణా రావు, ఎడ్ల ఉమామహేశ్వర రావు(62వ డివిజన్ వైసీపీ సెక్రెటరీ) తదితరులకు బొండా ఉమామహేశ్వరరావు గారు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ.. 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని,అన్నివర్గాలకు సమన్యాయం చేస్తామని హామీ ఇచ్చారు, పేద,బడుగు,బలహీన వర్గాల పక్షాన



తెలుగుదేశంపార్టీ ఎల్లప్పుడూ అండగా నిలబడు తుందని అన్నారు. నాయకులు,కార్యకర్తలకు తగిన ప్రాధాన్యతనిచ్చి అన్నివిధాలా అండగా నిలుస్తామని భరోసానిచ్చారు. తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఏ విధంగా ప్రజలు తెలుగుదేశం పార్టీకి చంద్రబాబు నాయుడుకి ప్రజలు బ్రహ్మరథం పడుతూ బాబు వెంటే ఉంటున్నారని దీనిని ఓర్వలేని జగన్ రెడ్డి పిచ్చి చేష్టలు చేస్తున్నాడని దమ్ముంటే ఎదుర్కోవాలని దొంగ దెబ్బ తీయడం సరికాదని అన్నారు.. ఈ కార్యక్రమంలో..టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఘంటా కృష్ణమోహన్,62వ డివిజన్ ఇంచార్గ్ పైడి శ్రీను,డివిజన్ అధ్యక్షులు తొట్టెంపూడి ఉదయ్ శంకర్,గద్దం రాజేశ్వరరావు,కేబుల్ రాజా,64 వ డివిజన్ అధ్యక్షులు పరస అశోక్ ,శ్రీకాంత్, మాచర్ల గోపి, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు .

# కొమరగిరిలో భవిష్యత్తు గ్యారంటీ

## - పాల్గొన్న నియోజవర్గ ఇన్‌చార్జి వర్మ



**పిఠాపురం (చైతన్యరథం):** కొత్తపల్లి మండలం కొమరగిరిలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ, మన ఇంటికి మన వర్మ కార్యక్రమాలు నిర్వహించారు. వర్మ మాట్లాడుతూ.. ఈ నియోజకవర్గంలో ఎలక్షన్ కోసమే పట్టాలిస్తున్నారని పట్టాల బౌండరీలు ఎక్కడో తెలియదు, స్థలం ఎక్కడో తెలియదు, చెరువులో ఉందో తెలియదు, ఎలక్షన్ ఓట్ల కోసం ముందుగా పట్టాలిస్తున్నారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడింది పట్టాలు ఇచ్చి ముందు రోడ్లు, డ్రైన్లు, కరెంటు సదుపాయం కల్పించి, లోన్ ఇచ్చి ఇల్లు కట్టడమే అని చెప్పిన ముఖ్యమంత్రి ఈరోజు ఈ విధంగా ఎందుకు ఇస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలని.. ఈ జిమ్మిక్కు అంతా కూడా ఎలక్షన్ లో ఓట్ల కోసం వైసీపీ వాళ్ళు చేసే తప్పుడు పనులని ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. కోమరగిరిలో అందరికీ ఇళ్ల పట్టాల సమస్య ఉంది, ఏం చేశారంటే ఊళ్లో భూమిని తీసుకెళ్లి కాకినాడ వాళ్ళకి ఇవ్వడం చాలా బాధాకరంగా ఉంది గ్రామాస్తులకు, ఈ పని చేసింది ఎంపీ గీతా 20 కోట్లు కాంట్రాక్ట్ గురించి అమ్మేసారు.

భూములు ఎకరానికి 10 లక్షలు కమిషన్ గురించి కాకినాడ ఎమ్మెల్యేకి ఈ 100 ఎకరాలు ఇచ్చారు. దీనికి ముందు ఇదే భూమిని సీజ్ నుంచి డినోటిఫై చేయమని చంద్రబాబునాయుడు పెట్టడం జరిగిందన్నారు. మేము దాని గురించి పెట్టామంటే మత్స్యకార గ్రామాలు, కొమరగిరి, కొత్తపల్లి, వాకతిప్ప, ఈ గ్రామాలన్నిటిని కలిపి 100 ఎకరాలు కావాలని చెప్పి ఆ రోజు ప్రతిపాదనలు పెట్టడం జరిగింది, మా ప్రభుత్వం ఓడిపోవడంతో ఈరోజు అదే భూమిని మన ప్రాంత వాసుల కోసం తెచ్చిన భూమిని కాకినాడ వారికి ఎంపీ, ఎమ్మెల్యే దారాదత్తం చేశారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం వచ్చిన వెంటనే ఇందులో ఎన్ని ఖాళీలు ఉన్నాయో అన్ని ఖాళీలు కూడా మన లోకల్ వాళ్లకే మన స్థానికులకే పట్టాలిస్తామని వర్మ తెలియజేశారు.

చైతన్యరథం

# కొనసాగించాలనే ఉంది..

## పుష్ప 3పై అల్లు అర్జున్



పుష్ప: ది రైజ్ సినిమాకి కొనసాగింపుగా అల్లు అర్జున్ హీరోగా, సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం పుష్ప: ది రూల్. ఆగస్టు 15న విడుదల కానుంది. గతంలో పుష్ప 2కు కూడా సీక్వెల్ రానుందనే వార్తలు వచ్చాయి. ఇటీవల విదేశాల్లో జరిగిన ఒక సినిమా వేడుకలో పాల్గొన్న అల్లు అర్జున్ సీక్వెల్ వార్తలపై స్పందించారు. విదేశాల్లోని ప్రేక్షకులు ఈ చిత్రాన్ని ఎలా ఆదరిస్తారో చూడాలనుకుంటున్నా. అక్కడి వారు ఎలాంటి సినిమాలు చూస్తారో, వారి ఆలోచనలు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవాలి. అన్నీ అనుకూలంగా ఉంటే పుష్ప పార్ట్ 3 తీసే అవకాశాలున్నాయి. ఈ కథను కొనసాగించాలనే అనుకుంటున్నాం. దీనిని తెరకెక్కించేందుకు అద్భుతమైన ఆలోచనలు ఉన్నాయి. మొదటి భాగంతో పోలిస్తే రెండో భాగం పుష్ప: ది రూల్ చిత్రంలో పాత్రలు, వాటి మధ్య సంఘర్షణ మరింత బలంగా ఉంటుంది. ముఖ్యంగా పుష్పరాజ్, భన్వర్ సింగ్ షెకావత్‌ల పాత్రలను మలిచిన విధానం, తెరపై ఆ పాత్రలు కనిపించే తీరు, వారికి ఎదురయ్యే పరిస్థితులు చాలా థ్రిల్లింగ్ ఉంటాయి. ఈ సినిమా తర్వాత చాలా ఆసక్తికర ప్రాజెక్టులు వరుసలో ఉన్నాయి. ప్రతి సినిమా భారీదనంతో ఉంటుందన్నారు.

మరోవైపు హీరోయిన్ రష్మిక కూడా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పుష్ప గురించి మాట్లాడారు. పుష్ప2 అందరినీ అలరిస్తుందని ఆశిస్తున్నా. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయని తెలుసు. మీ ఆలోచనలకు తగ్గట్టుగా చేయాలనే తపన మాలో ఉంది. పుష్ప ముగింపు లేని కథ, ఎలా అయినా దీనిని రూపొందించవచ్చు అని అన్నారు.

2021లో విడుదలై మంచి విజయం సాధించిన 'పుష్ప: ది రైజ్ కి సీక్వెల్‌గా తెరకెక్కుతున్నదే పుష్ప: ది రూల్. ఈ చిత్రంలో నటనకుగానూ అల్లు అర్జున్ జాతీయ ఉత్తమ నటుడి అవార్డు అందుకున్న విషయం తెలిసిందే. చిత్రంలో ఫహాద్ ఫాజిల్, సునీల్, అనసూయ కీలకపాత్రలు పోషిస్తున్నారు.

# భార్యకు ఐస్‌క్యాండీ కోసం..

## చిన్న దుకాణంలో యష్..





భార్యను సంతోష పెట్టడానికి వేలు, లక్షల ఖరీదైన బహుమతులే ఇవ్వనక్కర్లేదు. వాళ్లు కోరుకునే చిన్న ఆనందాలను నెం వేర్చినా చాలు ఇట్టే సంబరపడిపోతారు. అలాంటి పనే చేశారు నటుడు యశ్. తన భార్య ఐస్‌క్యాండీ అడిగిందని చిన్న కిరాణా దుకాణానికి తీసుకెళ్లి మరీ కొనిచ్చారు. ఈ ఫొటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవు తున్నాయి.

ఇటీవల కుటుంబంతో కలిసి యశ్ ఉత్తర కన్నడ జిల్లా భత్కల్‌లోని షేరాలీకి వెళ్లారు. అక్కడి చిత్రపుర మఠాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తన భార్య ఐస్‌క్యాండీ అడగడంతో దగ్గర్లో ఉన్న చిన్న దుకాణానికి వెళ్లారు. ఐస్‌క్యాండీతో పాటు, కొన్ని చాక్లెట్లు కూడా కొనుగోలు చేశారు. ఇందు కు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల వేదికగా అభి మానులు పంచు కోవడంతో అవి కాస్త వైరల్ అవుతున్నాయి. "ఫైవ్‌స్టార్ హెూటల్స్‌లో తిన గలిగే స్తోమత, ఖరీదైన బహు మతులు కొనగలిగే సామర్థ్యం, విలాస వంతమైన సౌకర్యాలు పొందే అవ కాశం ఉన్నా యశ్ సింపుల్‌గా ఉన్నారు' అంటూ అభిమానులు ప్రశంసలు కురి పిస్తున్నారు.

బుల్లితెర నటుడిగా జీవితాన్ని ప్రారం భించిన యశ్ కన్నడ చిత్ర పరిశ్రమలో ఒక్కో మెట్టు ఎక్కుతూ పాన్ ఇండియా హీరో అయ్యారు. ఆయన నటించిన 'కేజీఎఫ్' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద రూ. వందల కోట్ల వసూళ్లు సాధించాయి. ప్రస్తుతం యశ్ 'టాక్సిక్ సినిమా చేస్తున్నారు. మలయాళ దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు.

# 23న సైరన్



జయం రవి, అనుపమ పరమేశ్వర్వన్, కీర్తి సురేశ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన యాక్షన్ డ్రామా 'సైరెన్. ఆంటోని భాగ్యరాజ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం భావోద్వేగాల మేళవింపుతో భారీ బడ్జెట్‌తో తెరకెక్కనుంది. తెలుగులో గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మహేశ్వర్ రెడ్డి మూలి ఈ నెల 23 విడుదల చేయనున్నారు. దర్శకుడు మాట్లాడుతూ... ఈ చిత్రం ప్రయాణం మొత్తం నాకొక కలలా జరిగిపోయింది. జయం రవి దీన్ని ఓ బాధ్యతగా స్వీకరించారు. జీవీ ప్రకాశ్ కుమార్ అందించిన సంగీతం నాలో స్ఫూర్తి నింపిందన్నారు. జయం రవి మాట్లాడుతూ భావోద్వేగాలతో కూడిన పాత్రలకు జీవీ ప్రకాశ్ తన సంగీతంతో ప్రాణం పోశారు. పోలీసు ఆఫీసర్‌గా నటించిన కీర్తి మా నమ్మకాన్ని నిలబెట్టింది. ఈ చిత్రంలో నేను రెండు విభిన్నమైన పాత్రలు పోషించాను. ఈ సినిమా ఆద్యంతం ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు

# యశస్వి సూపర్ సెంచరీ

**మూడో టెస్ట్‌లో పట్టు బిగిస్తున్న టీమిండియా**

**రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్ల నష్టానికి 196 పరుగులు**

**మెత్తమ్మీద 322 పరుగుల ఆధిక్యంలో టీమిండియా**

**ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్: 319 ఆలౌట్**

**సిరాజ్‌కు 4 వికెట్లు**

**భారత్ తొలి ఇన్నింగ్స్ : 445**



రాజ్‌కోట్: ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మూడో టెస్ట్‌లో భారత్ పట్టు బిగిస్తోంది. ఐదు టెస్టుల సిరీస్‌లో చెరో మ్యాచ్ గెలిచి సిరీస్ సమంగా ఉన్న స్థితిలో మూడో మ్యాచ్‌లో భారత్ విజయావకాశాలు సృష్టించుకుంటోంది. రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో మూడో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి భారత్ 322 పరుగుల ఆధిక్యతతో ఉంది. 126 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్సును ప్రారంభించిన టీమిండియా.. మూడో రోజు ఆట ముగిసేసరికి రెండు వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో చేతిలో ఇంకా 8 వికెట్లు ఉండగా రోహిత్ సేన పటిష్టమైన స్థితిలో నిలిచింది.

వ్యక్తిగత కారణాలతో రవిచంద్రన్ అశ్విన్ మధ్యలోనే మ్యాచ్‌కు దూరం కావటంతో ఇండియా రెండో ఇన్నింగ్స్‌లో ఒక బ్యాటర్ లేకుండానే ఆడాల్సిన పరిస్థితి నెలకొంది. టీమ్ ఇండియా రెండో ఇన్నింగ్స్ 10 మందితోనే బ్యాటింగ్ చేయాల్సి ఉంది. అటువైపున ఇంగ్లాండ్ వంటి పటిష్టమైన జట్టు. యువ క్రికెటర్లు యశస్వి జైశ్వాల్, శుభ్‌మన్ గిల్ సెంచరీ, హాఫ్ సెంచరీ చేసి భారత్ పైచేయి సాధించడంలో కీలక పాత్ర పోషించారు.

మూడో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో భారత్ రెండు వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. క్రీజ్లో శుభ్‌మన్ గిల్ (65: 120 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సులు)తో పాటు నైట్‌వాచ్ మాన్ కుల్‌దీప్ యాదవ్ (3) ఉన్నాడు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (104: 131 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్సులు) దూకుడైన సెంచరీతో అలరించాడు. గిల్ తో కలిసి రెండో వికెటుకు 155 పరుగులు జోడించాడు. ఆట మరికాసేపట్లో ముగుస్తుందనగా.. వెన్ను నొప్పితో యశస్వి మైదానం వీడాడు. రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగాడు. అతడి స్థానంలో క్రీజ్లోకి వచ్చిన రజత్ పటీదార్ (0) మరోసారి విఫలమై సున్నాకే పెవిలియనుకు చేరాడు. అంతకుముందు భారత కెప్టెన్ రోహిత్ శర్మ (19) శుభారంభాన్ని సద్వినియోగం చేసుకోలేదు. ఇంగ్లాండ్ బౌలర్లలో జో రూట్, టామ్ హార్ట్ చెరో వికెట్ తీశారు. నాలుగో రోజు కనీసం మరో 150 పరుగులు చేస్తే టీమ్ ఇండియాకు విజయావకాశాలు స్పష్టమవుతాయి.

### యశస్వి అద్భుత శతకం..

ఇంగ్లాండ్ మిడిలార్డర్ తడబడిన చోట భారత ఓపెనర్ యశస్వి విశ్వరూపం చూపించాడు. ఆరంభంలో ఆచితూచి ఆడిన అతడు క్రీజ్లో కుదురుకున్నాక.. తనదైన ఆటతీరును బయటపెట్టాడు. ఇంగ్లాండుకు 'బజ్‌బాల్ క్రికెట్ నిర్వచనం ఏంటో చూపించాడు. రెహాన్, హార్ట్, రూట్‌ను టార్గెట్ చేస్తూ బౌండరీలు బాదేశాడు. పిచ్ టర్నింగుకు అనుకూలంగా మారే సమయంలో స్పిన్నర్లకు చుక్కలు చూపించడం గమనార్హం. ఈ క్రమంలో 122 బంతుల్లోనే సెంచరీ చేశాడు. కెరీర్లో అతడికిది మూడో శతకం. దీంతో సెహ్వాగ్ (66.63) తర్వాత అత్యధిక స్ట్రయిక్ రేట్‌తో సెంచరీ బాదిన రెండో భారత్ బ్యాటర్‌గా (65.87) అవతరించాడు. వేగంగా మూడు సెంచరీలు చేసిన ఏడో బ్యాటర్‌గా నిలిచాడు.

### ఇంగ్లాండ్ కుదేలు..

కీలకమైన రవిచంద్రన్ అశ్విన్ 'కుటుంబపరమైన ఎమర్జెన్సీ' కారణంగా చెన్నైకి వెళ్లిపోయాడు. దీంతో అప్పటికే 207/2 ఓవర్ నైట్ స్కోరుతో భారీ స్కోరు సాధించేట్లుగా ఉన్న ఇంగ్లాండుకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత మిగతా నలుగురు భారత బౌలర్ల పైనే పడింది. మరోవైపు బెన్ డకెట్ (153), రూట్ (18) క్రీజ్లో ఉన్నారు. తొలి సెషన్ ఆరంభంలోనే రూట్, బెయిర్ స్టోను ఔట్ చేసిన టీమ్ ఇండియా కాస్త పైచేయి సాధించింది. అయితే, డకెట్తోపాటు బెన్ స్టోక్స్ (41) క్రీజ్లో పాతుకుపోయాడు. వీరిద్దరూ 10 ఓవర్లపాటు వికెట్ ఇవ్వలేదు. కుల్‌దీప్ అద్భుతమైన బంతికి డకెట్‌ను ఔట్ చేశాడు. చాలాసేపు విసిగించిన స్టోక్స్‌ను జడేజా ఔట్ చేశాడు. ఇది అతడికి భారత్‌లో 200వ టెస్టు వికెట్. చివర్లో సిరాజ్ స్వల్ప వ్యవధిలో ఫోక్స్ (13), రెహాన్ అహ్మద్ (9), జేమ్స్ అండర్సన్ (1)ను ఔట్ చేసి ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ కు ముగింపు పలికాడు. ఓవర్ నైట్ స్కోరుకు మరో 112 పరుగులు మాత్రమే జోడించి రెండో సెషన్లోపే ఆఖరి 8 వికెట్లను ఇంగ్లాండ్ కోల్పోయింది. తొలి ఇన్నింగ్స్ లో 319 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్లలో సిరాజ్ 4, కుల్‌దీప్ 2, జడేజా 2.. అశ్విన్, బుమ్రా చెరో వికెట్ తీశారు.

# చరిత్ర సృష్టించిన భారత్ మహిళా బ్యాడ్మింటన్ జట్టు

## తొలిసారి ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు



టీమ్‌ఇండియా బ్యాడ్మింటన్ మహిళా జట్టు చరిత్ర సృష్టించింది. తొలిసారి ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. మలేసియాలోని షా ఆలంలో జరుగుతున్న పోటీల్లో సెమీస్‌లో జపాన్‌పై 3-2 తేడాతో విజయం సాధించింది. ఉత్కంఠభరితంగా సాగిన పోరులో తొలుత జపాన్ ఆధిపత్యం ప్రదర్శించింది. భారత స్టార్ షట్లర్ పీవీ సింధును 18-21, 20-22 తేడాతో అయా ఒహోరి ఓడించింది. దీంతో జపాన్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రెండో మ్యాచ్‌లో భారత యువ జోడీ త్రిసా-గాయత్రీ గోపిచంద్ అద్భుత పోరాటంతో నమీ మత్సుయమం-చిహారు షిడపై 21-17, 16-21, 22-20 తేడాతో విజయం సాధించింది. దీంతో ఇరు జట్లూ 1-1తో సమంగా నిలిచాయి. మరో మ్యాచ్‌లో నొజోమి ఒకుహర తన ఛాంపియన్ గేమ్‌తో జపాన్‌ను మళ్లీ ఆధిక్యంలోకి తీసుకెళ్లింది. అష్మితాపై 21-11, 21-14 తేడాతో ఒకుహర గెలిచింది. దీంతో జపాన్ 2-1 ఆధిక్యంలోకి వెళ్లింది.

మిగిలిన రెండు రౌండ్లలో గెలిస్తేనే భారత్ ఫైనల్‌కు చేరుకుంటుంది. అలాంటి సమయంలో అశ్విని పొన్నప్పతో కలిసి పీవీ సింధు ప్రపంచంలోనే నంబర్ 11స్థానంలో ఉన్న జోడీ మియురా - అయకో సుకురమోటోపై 21-14, 21-11తో విజయం సాధించింది. దీంతో భారత్-జపాన్ 2-2తో సమంగా నిలిచాయి. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో చివరిది

విజేతను నిర్ణయించేదిగా మారింది. చివరి మ్యాచ్‌లో భారత యువ షట్లర్ అనమోల్ 52 నిమిషాలపాటు పోరాడి వరల్డ్ 29వ ర్యాంకర్ నత్సుకి నిదైరాపై గెలిచింది. ఫైనల్ రౌండ్‌లో 21-14, 21-11తో నత్సుకిని అనమోల్ ఓడించింది. దీంతో 3-2 తేడాతో భారత్ ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకుని ఘనత సాధించింది.

# త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్

- మాంద్యంలోకి జారుకున్న బ్రిటన్, జపాన్
- ఆర్థిక సమస్యల్లో జర్మనీ
- ఉత్పత్తి కేంద్రంగా మారనున్న ఇండియా

**ఢిల్లీ:** అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రస్తుతం వృద్ధి రేటు సన్నగిల్లుతోంది. కోవిడ్ విపత్తు తర్వాత కోలుకోలేని దేశాలు ఒక్కొక్కటిగా మాంద్యంలోకి జారుకుంటున్నాయి. అతి పెద్ద ఆర్థిక శక్తులుగా ఉన్న జపాన్, బ్రిటన్‌లు ఆర్థిక మాంద్యంలోకి వెళ్లిపోయాయి. 2023 నాలుగో క్వార్టర్‌లో ఆర్థికాభివృద్ధిరేటు 0.3 శాతానికి తగ్గిపోయిందని తెలిపిన బ్రిటన్ ఆర్థిక మాంద్యంలోకి జారుకుందని వెల్లడించింది. ఈ ఏడాది చివర్లో ఎన్నికలు ఎదుర్కొనున్న ప్రధాని రిషి సునాక్ పార్టీకి ఇది అతి పెద్ద సవాల్ కానుంది. మరోవైపు అతిపెద్ద అర్థిక శక్తిగా ఉండి, ఒకానొక సమయంలో నెంబర్ వన్‌గా ఎదుగుతుందని అంచనా వేసిన జపాన్ కూడా ఆర్థిక మాంద్యంలోకి వెళ్లింది. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో మూడో స్థానం నుండి నాలుగో స్థానానికి దిగిపోయి జర్మనీ తర్వాతి స్థానాన్ని ఆక్రమించింది. కోవిడ్ విపత్తు జపాన్ కోలుకోనే లేదు. భవిష్యత్తు కూడా అంత సానుకూలంగా జపాన్‌కు కనడడం లేదు. మరోవైపు మూడో అతిపెద్ద అర్థిక వ్యవస్థగా ఉన్న జర్మనీ పరిస్థితి కూడా బాగాలేదు. ఎక్కువగా ఎగుమతులపైన ఆధారపడే ఈ దేశంలో అభివృద్ధి కుంటుపడింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మాంద్యం కారణంగా ఈ దేశం నుండి ఎగుమతులు తగ్గిపోయాయి. మరోవైపు యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ వడ్డీ రేట్లను పెంచడం, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా చమురు ధరలు విపరీతంగా పెరగడం, బడ్జెట్ కేటాయింపుల్లో అనిశ్చితి, నైపుణ్యం కల్గిన కార్మికుల కొరత కారణంగా ఈ దేశం కూడా వృద్ధి రేటు మందగమనంగా సాగుతోంది.

కాగా భారత్‌లో మాత్రం ఆశాజనక పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ రానున్న మూడేళ్లలో ఆరు శాతానికి పైగా అర్థికాభివృద్ది రేటను సాధించే అవకాశాలు ఉన్నాయని అంతర్జాతీయ ద్రవ్య సంస్థ(ఐఎంఎఫ్) అంచనా వేసింది. రానున్న మూడేళ్లలో ఉత్పత్తిలో భారతదేశం జపాన్, జర్మనీని అధిగమించి మూడో



స్థానంలోకి వెళుతుందని పేర్కొంది. రానున్న కాలంలో విదేశీ పెట్టుబడిదారులకు భారత దేశం స్వర్గధామంగా మారనుంది. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థికాభివృద్ధి తిరోగమనంలో ఉన్నప్పటికీ భారత దేశంలో మాత్రం 2024లో 6.2 శాతం ఆర్థికాభివృద్ధి రేటు ఉంటుందని పలు సంస్థలు పేర్కొన్నాయి. అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ తర్వాత ఐదో స్థానంలో భారత్ ఉంది. అమెరికా జీఎస్‌డీపీ 27.94 ట్రిలియన్ డాలర్లు కాగా చైనా జీఎస్‌డీపీ 17.5 ట్రిలియన్ డాలర్లగా ఉంది. భారత్ జీఎస్‌డీపీ ప్రస్తుతానికి 3.7 ట్రిలియన్ డాలర్లుగానే ఉన్నప్పటికీ రానున్న మూడేళ్లలో బాగా పెరుగుతుందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. సప్లయి చైన్‌ను ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో విస్తరించాలనుకుంటున్న బహుళజాతి సంస్థల ఆలోచనలో భాగంగా భారత్‌లోకి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయని, భారత్ దేశం అతిపెద్ద ఉత్పత్తి కేంద్రంగా మారనుందని ఆర్థిక వేత్తలు అంచనా వేస్తున్నారు. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య తేడా తగ్గిపోతుందని, ఈ అవకాశాన్ని భారత్ ఉపయోగించుకుంటే రానున్న కాలంలో అంతర్జాతీయ ఆర్థిక సమాజంలో భారత్ కీలక పాత్ర పోషిస్తుందని విశ్లేషకులు అంటున్నారు.

# మంత్రివర్గ కూర్పుపై కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో అసంతృప్తి



- అసెంబ్లీ సమావేశాలకు డుమ్మా కొట్టాలని నిర్ణయం
- జార్ఖండ్ అధికార కూటమిలో ముసలం

**రాంచీ:** జార్ఖండ్ అధికార కూటమిలో ముసలం పుట్టింది. కొత్తగా ఏర్పాటైన చంపై సోరెన్ ప్రభుత్వంలో మంత్రులుగా పదవులు దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీకి చెందిన నలుగురిపై ఆ పార్టీ ఎమ్మెల్యేలు తిరగబడ్డారు. అ నలుగుర్ని మార్చి కొత్తవారికి మంత్రి పదవులు ఇవ్వాలని 12 మంది ఎమ్మెల్యేలు కలిసి ఒక ప్రత్యేక గ్రూపుగా ఏర్పడి డిమాండ్ చేస్తున్నారు. జార్ఖండ్ అధికార కూటమిలో జెఎంఎంకు 27 మంది ఎమ్మెల్యేలు, కాంగ్రెస్‌కు 17, ఆర్జేడీకి ఒకరు ఉన్నారు. కాగా కాంగ్రెస్‌కు చెందిన 17 మంది ఎమ్మెల్యేల్లో నలుగురికి మంత్రి పదవులు దక్కాయి. అయితే ఈ నలుగర్నీ మార్చాల్సిందేనని 12 మంది ఎమ్మెల్యేలు పట్టుపడుతున్నారు. శుక్రవారం జరిగిన మంత్రుల ప్రమాణ స్వీకారానికే దుమ్మా కొట్టాలని వీరు నిర్ణయించుకున్నారు. అయితే రాష్ట్ర పీసీసీ చీఫ్ రాజేష్ ఠాకూర్, ఏఐసీసీ నాయకులు సర్ది చెప్పడంతో ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. అయితే ఇప్పటికీ తమ డిమాండ్‌పైనే ఉన్నామని, ఈ నలుగుర్ని తప్పించకపోతే రానున్న అసెంబ్లీ సమావేశాలకు దుమ్మా కొట్టి జైపూర్ చెక్కేస్తామని ఆ ఎమ్మెల్యేలు బెదిరిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ప్రస్తుతం వీరిని బుజ్జగించే పనిలో ఉంది.

# బారామతిలో భారీ పోటీ

- సుప్రియా సూలేకు ప్రత్యర్థిగా అజిత్‌పవార్ సతీమణి

**ముంబయి:** శరద్ పవార్ కుటుంబానికి గట్టి పట్టున్న బారామతి పార్లమెంటరీ స్థానంలో ఈసారి పోటీ రసవత్తరంగా మారనుంది. ప్రస్తుతం ఇక్కడ ఎంపీగా ఎన్‌సిపి శరద్ పవార్ పార్టీ నుండి ఆయన కుమార్తె సుప్రియా సూలె ఉన్నారు. ఈమె 2009 నుండి వరుసగా మూడు సార్లు ఇక్కడి నుండి ఎంపీగా గెలిచారు. అయితే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పరిస్థితులు భిన్నంగా ఉండబోతున్నాయి. ఎన్‌సిపి పార్టీని చీల్చి మహారాష్ట్ర ప్రభుత్వంలో భాగాస్వామిగా చేరిన అజిత్ పవార్ ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో తన సత్తా చాటాలనుకుంటున్నారు.

ఇటీవలే ఎన్నికల కమిషన్ ఆయన చీలిక గ్రూపునే అసలైన ఎన్‌సిపిగా గుర్తించి ఆ పార్టీ గుర్తు గడియారాన్ని కూడా కేటాయించింది. ఈ అనుకూలతల మధ్య శరద్ పవార్‌కు గట్టి పట్టున్న బారామతిలో ఈసారి తన ఉనికిని చాటాలని అజిత్ పవార్ భావిస్తున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బారామతిలో రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన వ్యక్తిని నిలబెడతామని అజిత్ పవార్ ప్రకటించారు. ఆయన ప్రకటన నేపథ్యంలో ఆ స్థానంలో ఆయన



సతీమణి సునేత్ర పోటీ చేస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది.

అదే జరిగితే చాలా దగ్గరి బంధువులైన సుప్రియా సూలె, సునేత్ర మధ్య పోరు ఆసక్తికరంగా సాగనుంది. దీనిపై సుప్రియా సూలె స్పందిస్తూ ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎక్కడినుంచైనా పోటీచేసే హక్కు ఉంటుందని అన్నారు.

# పీచు మిఠాయిని నిషేధించిన తమిళనాడు

**చెన్నై:** అందరూ ఇష్టంగా తినే పీచు మిఠాయి విక్రయాలను తమిళనాడు ప్రభుత్వం నిషేధించింది. ఈ మిఠాయికి కృత్రిమ రంగు తేవడం కోసం రోడ మైన్-బీ అనే కెమికల్ ఉపయోగిస్తున్నారని, ఇది కాన్సర్ కారకమని తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. ఈ కెమికల్‌ను



సహజంగా దుస్తులకు రంగులు అద్దడంలో ఉపయోగిస్తారు. దీన్ని పీచు మిఠాయి తయారీలోనూ ఉపయోగిస్తున్నారని తమిళనాడు అధికారులు వాటి తయారీ దారులపై జరిపిన దాడుల్లో వెల్లడైంది. ఇది తింటే కచ్చితంగా క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉండడంతో పీచు మిఠాయి విక్రయాలను నిషేధించాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది.

# పాఠశాలల్లో వాటర్ బ్రేక్

- కేరళ ప్రభుత్వ నిర్ణయం

**తిరువునంతపురం:** ఇప్పటికే వేసవి కాలం ప్రారంభమయింది. రోజు రోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగు తున్నాయి. ఈ తరుణంలో కేరళ ప్రభుత్వ విద్యా శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో ఇక నుండి వాటర్ బ్రేక్ ఇవ్వాలని నిర్ణయించింది. లంచ్ బ్రేక్ ఇచ్చినట్లుగానే ఇక నుండి వాటర్ బ్రేక్ ఇస్తారు. వేసవి కాలం వరకే దీన్ని అమలుచేస్తారు. విద్యార్థులకు డీహైడ్రేషన్, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందేకు ఈ నిర్ణయం ఎంతో ఉపయోగపడుతుందని కేరళ విద్యాశాఖ తెలిపింది. మొదటిసారిగా 2019లో కేరళలోని కొన్ని పాఠశాలల్లో ఈ నిర్ణయాన్ని అమలు చేసామని, ఆ తర్వాత కర్నాటక, తెలంగాణ లాంటి రాష్ట్రాలు కూడా అమలుచేశాయని తెలిపింది. దీనిని పరిగణనలోకి తీసుకోని ఈనెల 20వ తేదీ నుండి అన్ని పాఠశాలల్లో అమలుచేయాలని నిర్ణయించినట్లు తెలిపింది. ప్రతి పాఠశాలలో ఉదయం 10.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు రోజుకు రెండుసార్లు వాటర్ బెల్లు ఉంటుందని, పది నిమిషాలు పాటు సమయం ఉంటుందని తెలిపింది.



# బీజేపీకి మా పార్టీ నుంచే అతిపెద్ద ముప్పు

- 2029లో ఆప్ కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయం
- ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్

**ఢిల్లీ:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి రానున్న రోజుల్లో తమ పార్టీ అయిన ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) నుంచే అతి పెద్ద ముప్పు పొంచి ఉందని ఆ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. అందుకే తమ పార్టీని బిజెపి లక్ష్యంగా చేసుకోందని, ఢిల్లీలో తమ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బిజెపి ప్రయత్నించిందని ఆరోపించిన కేజ్రీవాల్ తమ ఎమ్మెల్యేల మద్దతును నిరూపించుకునేందుకు శనివారం విశ్వాస పరీక్షకు సిద్ధమయ్యారు. ఢిల్లీ శాసనసభలో మొత్తం 70 ఎమ్మెల్యేలకు గాను ఆప్‌కు 62 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. కాగా వీరిలో 54 మంది ఎమ్మెల్యేలు విశ్వాస పరీక్షకు హాజరై అనుకూలంగా ఓటు వేశారు. దీంతో సునాయసంగా కేజ్రీవాల్ ప్రభుత్వం నెగ్గింది. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ తమకు సభలో మెజార్టీ ఉందని, అయితే బీజేపీ తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని ప్రయత్నిస్తున్న తరుణంలో ఈ విశ్వాస పరీక్ష అవసరమని అన్నారు.



ఈసారి లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ గెలిచినా 2029 ఎన్నికల్లో దేశానికి బీజేపీ నుండి ఆప్ విముక్తి కల్గిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలో బీజేపీ వారు తనపై సిరా చల్లారని, చెప్పులు విసిరారని, ఇప్పుడు అరెస్ట్ చేస్తామని అంటున్నారని, కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేస్తే ఢిల్లీలో ప్రభుత్వాన్ని పడగొట్టగలరా? ట్రై చేసి చూడడంటూ సవాల్ విసిరారు. మీరు కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయగలరు కానీ, ఆయన సిద్ధాంతాలను కాదని, ఒక కేజ్రీవాల్‌ను మట్టుపడితే లక్షల్లో పుట్టుకొస్తారని అన్నారు. అంతకు ముందు లిక్కర్ కేసుకు సంబంధించి సీబీఐ ప్రత్యేక కోర్టు ముందు వర్చువల్ విధానంలో కేజ్రీవాల్ హాజరయ్యారు. వరుసగా ఐదు సార్లు ఈడీ సమన్లను కేజ్రీవాల్ ధిక్కరించడంతో ఈడీ కోర్టులో కేసు వేసింది. వర్చువల్ విధానంలో విచారణకు హాజరైన కేజ్రీవాల్ తనకు విశ్వాసపరీక్ష ఉన్నందున మరోసారి విచారణకు హాజరౌతానని, ఈలోపు కేసును వాయిదా వేయాల్సిందిగా కోరారు. దీనికి అంగీక రించిన కోర్టు మార్చి 16వ తేదీకి విచారణను వాయిదా వేసింది.

## ట్రంప్‌కు రూ. 3 వేల కోట్ల జరిమానా



**- న్యూయార్క్ కోర్టు తీర్పు**

**న్యూయార్క్:** అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు కోర్టుల్లో వరసుగా ఎదురు దెబ్బలు తగులు తున్నాయి. ఇప్పటికే పలు కేసుల్లో నేరాభి యోగాలు ఎదుర్కొం టున్న ఆయనకు తాజాగా న్యూయార్క్ కోర్టు మరో గట్టి షాకిచ్చింది. పలు బ్యాంకులను మోసం చేసిన కేసులో 364 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.3వేల కోట్లకు పైమాటే) పెనాల్టీ విధించింది. ట్రంప్ తన ఆస్తుల మొత్తాన్ని వాస్తవిక విలువ కంటే అధికంగా చూపి బ్యాంకులను, బీమా సంస్థలను మోసం చేశారని ఆరోపణలు వచ్చాయి.

కొన్నేళ్ల పాటు ఇలా మోసపూరితంగా వ్యాపార రుణాలు, బీమా పొందారన్న అభియోగాలపై కేసు నమోదైంది. న్యూయార్క్ అటార్నీ జనరల్, డెమోక్రాట్ నేత లెటిటియా జేమ్స్ ఈ దావా వేయగా... దీనిపై ఇటీవల రెండున్నర నెలల పాటు న్యాయస్థానం విచారణ జరిపింది. ఇందులో ట్రంప్‌పై అభియోగాలు రుజువవడంతో 364 మిలియన్ డాలర్ల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి శుక్రవారం తీర్పు వెలువరించారు. అంతేగాక, మూడేళ్ల పాటు న్యూయార్క్‌కు చెందిన ఏ సంస్థలోనూ ఆయన ఆఫీసర్ లేదా డైరెక్టర్‌గా ఉండకూడదంటూ నిషేధం విధించారు. ఇది సివిల్ కేసు కావడంతో జైలు శిక్ష వేయట్లేదని తెలిపారు. ఈ తీర్పుపై తాము అప్పీల్‌కు వెళ్తామని ట్రంప్ తరపు న్యాయవాదులు వెల్లడించారు. రెండోసారి వైట్‌హౌస్‌కు వెళ్లేందుకు అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న ట్రంప్‌నకు గత కొంత కాలంగా న్యాయపరమైన ఇబ్బందులు ఎదురవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలు కేసుల్లో ఆయనపై 'నేరాభియోగాలు నమోదయ్యాయి. ఇటీవల లైంగిక వేధింపులకు సంబంధించిన పరువునష్టం కేసులో అమెరికన్ మాజీ కాలమిస్ట్ జీన్ కరోల్ (80)కు 83.3 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ.692.4 కోట్లు) అదనంగా చెల్లించాలని మాన్‌హటన్ ఫెడరల్ కోర్టు ఆదేశించింది. ఇదే కేసులో అంతకుముందు ఆయనకు 5 మిలియన్ డాలర్ల జరిమానా పడింది. ఇక 2022లో పన్ను చెల్లింపులకు సంబంధించిన మోసం కేసులో ట్రంప్ ఆర్గనైజేషన్‌కు 1.8 మిలియన్ డాలర్ల పెనాల్టీ విధించారు.

## జర్మనీతో ఉక్రెయిన్ భద్రతా ఒప్పందం



**బెర్లిన్:** ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెనీస్కీ శుక్రవారం బెర్లిన్‌లో జర్మనీతో భద్రతా ఒప్పందంపై సంతకం చేశారు, రష్యాపై ఉధృతమైన పోరులో కీవ్‌కు మద్దతుగా చేసుకున్న ఈ ఒప్పందం "చారిత్రక దశ"గా జర్మన్ ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ ప్రశంసించారు. ఫ్రంట్‌లైన్ నగరమైన అవడివ్కాపై రష్యా దాడులను అరికట్టడానికి కష్టపడుతున్న తన దళాలకు సహాయాన్ని అందించడానికి జెలెన్స్కీ ఫ్రాన్స్‌తోనూ ఇదే విధమైన ఒప్పందాన్ని కుదుర్చుకుంటారు. ఉక్రెయిన్ యుద్ధం మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నందున, అమెరికా ఉపాధ్యక్షుడు కమలా హారిస్ వంటి నాయకులు సమావేశమైన మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో ఆర్థిక సహాయం మరియు ఆయుధాలతో నిరంతర సహాయం కోసం అధ్యక్షుడు జెలెనీస్కీ కొత్త అభ్యర్థనను చేయబోతున్నారు. మందుగుండు సామాగ్రి కొరత మరియు తాజా రష్యన్ దాడుల కారణంగా ఉక్రెయిన్ తూర్పు ముందు వరుసలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నందున సమయంలో జెలెనీస్కీ యూరప్‌లో పర్యటిస్తున్నారు. ఫిబ్రవరి 24 దండయాత్ర వార్షికోత్సవానికి ముందు రష్యా ప్రధాన లక్ష్యంగా మారిన తూర్పు ఫ్రంట్ లైన్‌లోని అవ్దివ్కా చుట్టూ భీకర పోరాటం జరుగుతోంది. బిలియన్ల డాలర్ల పాశ్చాత్య సహాయం యొక్క దీర్ఘకాల భవిష్యత్తు సందేహాస్పదంగా ఉంది, అతిపెద్ద సహకారి అయిన యునైటెడ్ స్టేట్స్, ఎన్నికల సంవత్సరం ముంగిట ఉంది. ఈ నేపథ్యంలో జెలెనీస్కీ యూరోప్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

# సైన్యానికి తలొగ్గిన నవాజ్ షరీఫ్

**లాహోర్:** పాకిస్థాన్ రాజకీయాలను సైన్యం శాసిస్తుందనేది బహిరంగ రహస్యం. తాజాగా ఇది మరోసారి రుజువైంది. దేశ ప్రధానమంత్రిగా నాలుగోసారి బాధ్యతలు చేపట్టాలని కలలు కన్న నవాజ్ షరీఫ్ చివరి నిమిషంలో వెనక్కి తగ్గిన విషయం తెలిసిందే. ప్రధాని పదవికి తన సోదరుడు షహబాజ్ షరీఫ్‌ను నామినేట్ చేశారు. అయితే, ఈ సంచలన నిర్ణయం వెనక పాక్ ఆర్మీ హస్తం ఉన్నట్లు తేలింది. తన కుమార్తె మరియం రాజకీయ భవిష్యత్తు కోసమే నవాజ్ సైన్యానికి తలొగ్గినట్లు పార్టీ విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

"పాకిస్థాన్ ముస్లిం లీగ్- నవాజ్ (పీఎంఎల్-ఎన్) ఆధ్వర్యంలోని సంకీర్ణ ప్రభుత్వానికి నవాజ్ షరీఫ్ నేతృత్వం వహించేవారే...! కానీ, ఇటీవల జరిగిన ఎన్నికల్లో పార్టీ పేలవ ప్రదర్శన చేయడంతో ఆయనకు సైన్యం కండీషన్స్ పెట్టింది. 'ప్రధాని పదవి కావాలా? కుమార్తె పంజాబ్ ముఖ్యమంత్రి పీఠం అధిరోహించాలా? ' రెండింటిలో ఏదో ఒకటి ఎంచుకోవాలని ఆదేశించింది. ఒకవేళ ప్రధాని పదవిని ఎంచుకుంటే పంజాబ్ సీఎం పగ్గాలు షహబాజ్‌కు ఇవ్వాలని తెలిపింది. తన రాజకీయ వారసురాలైన మరియం భవిష్యత్తు కోసం నవాజ్ ప్రధాని రేసు నుంచి వైదొలిగారు" అని పీఎంఎల్-ఎన్ పార్టీ నేత ఒకరు మీడియాకు వెల్లడించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ దక్కలేదు. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మద్దతున్న స్వతంత్రులు 92 స్థానాల్లో గెలుపొందగా... నవాజ్ పార్టీ 80, బిలావల్ భుట్టో నేతృత్వంలోని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ 54 సీట్లు దక్కించుకుంది. దీంతో పీపీపీ, చిన్న



పార్టీలతో కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు పీఎంఎల్-ఎన్ సిద్ధమైంది. తొలుత నవాజ్ ప్రధాని పదవి చేపడతారని వార్తలు వచ్చినా అనూహ్యంగా రేసు నుంచి వెనక్కి తగ్గిన ఆయన. తన సోదరుడిని నామినేట్ చేశారు. మార్చి తొలివారంలో షహబాజ్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కొలువుదీరనుంది. ఇక్క పంజాబ్ తొలి మహిళా ముఖ్యమంత్రిగా మరియం బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే, ప్రధానిగా షహబాజ్ ఉన్నా, రాజకీయ చక్రం తిప్పేది నవాజ్ షరీఫే అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# పాక్ ఎన్నికల్లో రిగ్గింగ్, ఫలితాల వెల్లడిలో తప్పులు నిజమే

**- ఒప్పుకున్న సీనియర్ ఎన్నికల అధికారి**
**- వెనువెంటనే రాజీనామా**

**ఇస్లామాబాద్:** పాకిస్థాన్ ఎన్నికల్లో తప్పులు చేసినట్లు ఒప్పుకున్న ఒక ఎన్నికల అధికారి రాజీనామా చేశారు. పోల్ రిగ్గింగ్, ఫలితాల మార్పులో ఆ దేశ ప్రధాన ఎన్నికల కమిషనర్, ప్రధాన న్యాయమూర్తికి ప్రమేయం ఉందని ఆరోపించారు. ఈ తప్పులన్నింటికీ బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేసినట్లు సీనియర్ అధికారి, రావల్పిండి ఎన్నికల కమిషనర్ లియాఖత్ అలీ చత్తా తెలిపారు. శనివారం స్థానిక క్రికెట్ స్టేడియంలో మీడియాతో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఓడిన అభ్యర్థులను గెలిపించారని, ఫలితాలను తారుమారు చేశారని ఆయన ఆరోపించారు. కాగా, దేశానికి వెన్నుపోటు పొడిచిన తనకు నిద్ర పట్టలేదని లియాఖత్ అలీ చత్తా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయానికి పాల్పడిన తనతోపాటు మరికొందరికి శిక్ష పడాలని అన్నారు. ఆత్మహత్య గురించి ఆలోచించేంత ఒత్తిడి తనపై ఉందని తెలిపారు. అయితే ప్రజలకు అసలు విషయం తెలియజేయాలని తాను నిర్ణయించుకున్నట్లు చెప్పారు. రాజకీయ నాయకుల కోసం ఎలాంటి తప్పులు చేయవద్దని మొత్తం అధికార వర్గానికి తన విన్నపమని అన్నారు. మరోవైపు ఫిబ్రవరి 8న జరిగిన ఎన్నికల్లో చీఫ్ ఎలక్షన్



కమిషనర్‌పై లియాఖత్ అలీ చత్తా చేసిన ఆరోపణలను పాకిస్థాన్ ఎన్నికల సంఘం (ఈసీపీ) ఖండించింది. ఎన్నికల ఫలితాలు మార్చాలని ఎన్నికల సంఘంలోని ఏ అధికారి కూడా రావల్పిండి కమిషనర్‌కు ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదని తెలిపింది. అయినప్పటికీ ఈ ఆరోపణలపై దర్యాప్తు చేస్తామని ఒక ప్రకటనలో పేర్కొంది. అయితే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పీటీఐ డిమాండ్ చేసింది. ఎన్నికల్లో రిగ్గింగ్, ఫలితాల తారుమారుపై పాకిస్థాన్ వ్యాప్తంగా ఆ పార్టీ నిరసనలు చేపట్టింది.

# నావల్నీ మరణానికి పుతినే కారణం



**- వివిధ దేశాధ్యక్షుల ఆగ్రహం**

**వాషింగ్టన్:** రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రత్యర్థి, ప్రతిపక్ష నేత అలెక్సీ నావల్నీ మృతిపై పలువురు దేశాధినేతలు స్పందించారు. ఆయన మృతికి పుతినే కారణమంటూ ధ్వజమెత్తారు. ఆయన మరణం తనను ఆశ్చర్యపర్చలేదు కానీ... ఆ వార్త విన్న తర్వాత తీవ్ర ఆగ్రహానికి గురయ్యానని అమెరికా అధ్యక్షుడు బైడెన్ అన్నారు. "పుతిన్ ప్రభుత్వ విధానాల్లోని లోపాలు, హింస, అవినీతికి వ్యతిరేకంగా నావల్నీ ధైర్యంగా గళం వినిపించారు. ఆయన మృతికి పుతినే బాధ్యుడు" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై మరింత సమాచారం కోసం ఎదురుచూస్తున్నామని వైట్‌హౌస్ ప్రతినిధులు తెలిపారు. ఆర్కిటిక్ సర్కిల్‌కు ఉత్తరాన ఉన్న రష్యన్ పీనల్ కాలనీలో నావల్నీ మృతి చెందారు. రెండు నెలల క్రితమే జైలు అధికారులు ఆయన్ను అక్కడకు తరలించడం గమనార్హం. ఇదిలా ఉంటే. నావల్నీ మరణం పుతిన్‌కు వినాశనకరమైన పరిణామాలను కలిగిస్తుందని కొన్నేళ్ల క్రితమే అమెరికా అధ్యక్షుడు హెచ్చరించారు. 2021లో జెనీవాలో జరిగిన బైడెన్-పుతిన్ భేటీ తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నావల్నీ మరణంపై అటు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో కూడా దీనిపై స్పందించారు. "ఇది తీవ్ర విషాదకర ఘటన. రష్యా ప్రజల 'స్వేచ్ఛ కోసం పోరాడే వారిని అణచివేసేందుకు ఆ దేశ అధ్యక్షుడు ఎంతకు తెగిస్తారో ఈ ఘటన తెలియజేస్తోంది. పుతిన్ అంటే ఏమిటో ప్రపంచానికి ఇది గుర్తుచేస్తుంది" అని అన్నారు. నావల్నీ మరణ వార్తలపై ఆయన భార్య యులియా నావల్నయా అనుమానం వ్యక్తం చేశారు. అవే గనుగ నిజమైతే... పుతిన్, ఆయన అనుచరులు శిక్ష నుంచి తప్పించుకోలేరన్నారు. "పుతిన్, ఆయన నేతృత్వంలోని ప్రభుత్వాన్ని నమ్మలేం. వారు ఎప్పుడూ అవాస్తవాలే చెప్తారు. కానీ వారు చెప్పింది నిజమైతే నా దేశానికి, నా కుటుంబానికి చేసిన అన్యాయానికి... పుతిన్, ఆయన పరివారం బాధ్యత వహించాలి. ఆ రోజు త్వరలోనే వస్తుంది" అని ఆమె గద్గద స్వరంతో మాట్లాడారు. ప్రస్తుతం రష్యాలో ఉన్న భయంకరమైన పాలనకు వ్యతిరేకంగా అంతర్జాతీయ సమాజం ఏకం కావాలని 'మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్' వేదికగా పిలుపునిచ్చారు.

## పాకిస్థాన్‌లో భూకంపం.. 4.7 తీవ్రతతో నమోదు

**ఇస్లామాబాద్ :** పొరుగు దేశం పాకిస్థాన్‌లో భూకంపం సంభవించింది. ఇస్లామాబాద్ సమీపంలో శనివారం తెల్లవారుజామున భూమి ఒక్కసారిగా కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.7గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వెల్లడించింది. భూమికి 190 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. స్వల్ప స్థాయిలోనే భూమి కంపించడం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని సమాచారం. కాగా, గత శనివారం రాత్రి కూడా పాకిస్థాన్‌లో భూమి కంపించిన విషయం తెలిసిందే. రాజధాని ఇస్లామాబాద్, పెషావర్, లాహోర్‌లో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. భూకంపం తీవ్రత ఆ దేశ వాతావరణ విభాగం ప్రకారం 4.9గా నమోదైంది. అప్పుడు కూడా ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదు.


#NijamGelavali
నిజం గెలవాలి
#NIJAMGELAVALI